RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

LGTV

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,218 | పేజీలు -12 | బుధవారం -02- సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ కీలక భేటీ

- ఇరాన్ అధ్యకక్షుడు పెజెష్కియాన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు.
- కిర్గిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై కో-ఆపరేషన్ సదస్సు సందర్భంగా వారిద్దరు భేటీ అయ్యారు.



బిష్కెక్: ఇరాన్ అధ్యకక్షుడు పెజెష్కియాన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. కిర్గిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై కో-ఆపరేషన్ సదస్సు సందర్భంగా వారిద్దరు భేటీ అయ్యారు. రెండేళ్ల తర్వాత ఇద్దరు నేతలు మిగతా 2లో

## అమెరికాలో పెను విధ్వంసం.. వరదల్లో 20 మంది గల్లంతు!

- అమెరికాలోని ప్రసిద్ధ గ్రాండ్ కేనియన్ నేషనల్ పార్క్‌లో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి.
- కేవలం అరగంటలో కురిసిన భారీ వర్షంతో ఉప్పొంగిన వరద ప్రవాహానికి భారీ బండరాళ్లు, ఇనుప నిర్మాణాలు, ఇతర శిథిలాలు కొట్టుకుపోయాయి.



అమెరికాలోని ప్రసిద్ధ గ్రాండ్ కేనియన్ నేషనల్ పార్క్‌లో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. కేవలం అరగంటలో కురిసిన భారీ వర్షంతో ఉప్పొంగిన వరద ప్రవాహానికి భారీ బండరాళ్లు, ఇనుప నిర్మాణాలు, ఇతర శిథిలాలు కొట్టుకుపోయాయి. మిగతా 2లో

## భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం అందరి బాధ్యత



- 33శాతం పచ్చదనం తప్పనిసరి
- ఏపీ ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.
- రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని స్పష్టం చేశారు.
- కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఏపీ ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త మిగతా 2లో

# ముసారాం బ్రిడ్జిని ప్రారంభించిన సీఎం రేవంత్

### మూసారం బాగ్ బ్రిడ్జిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

- ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలేరు వెంకటేష్, శ్రీ గణేష్, నవీన్ యాదవ్, బలాల తదితరులు పాల్గొన్నారు.
- మూసీవరదలతో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టారు.
- మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
- ఈ బ్రిడ్జిని రూ.52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవుతో నిర్మించగా.. సీఎం నేడు (సోమవారం) ప్రారంభోత్సవం చేశారు.
- మూసీ నదిలో లక్షా యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చినా ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పటిష్ఠంగా దీనిని నిర్మించారు.




మూసారం బాగ్ బ్రిడ్జిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం అంబర్‌పేటలో సీఎం రేవంత్ దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలేరు వెంకటేష్, శ్రీ గణేష్, నవీన్ యాదవ్, బలాల తదితరులు పాల్గొన్నారు. మూసీవరదలతో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టారు. లక్ష 50 వేల క్యూసెక్కుల వరద నీటిని తట్టుకునేలా బ్రిడ్జిని నిర్మించారు. మిగతా 2లో

## 'పుట్టింటి నుంచే బయటకు పంపారు'



- బీఆర్ఎస్ సస్పెన్షన్‌పై భావోద్వేగానికి గురైన కవిత
- సభలో కన్నీటి పర్యంతమైన కవిత
- "కవిత సీఎం" అంటూ కార్యకర్తల నినాదాలు
- కొత్త పార్టీ పెట్టడానికి కారణాలు వివరించిన కవిత
- తీహార్ జైలుకు పంపిన వారికి ఎన్నికల్లో సమాధానమిస్తామని ప్రతిన

బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేయడంపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ కోసం తనను జైలుకు పంపారని పెద్ద నాయకులే చెప్పారని గుర్తు చేశారు. ఆ తర్వాత అదే పార్టీ నుంచి తనను బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. "నాతో ఎందుకు ఇలా చేయాలి?" మిగతా 2లో

## శిలాఫలకమే మీది.. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్‌ది

### వెలిగొండలో చంద్రబాబు క్రెడిట్ చోరీపై వైఎస్ జగన్ ధ్వజం

- వెలిగొండకు ప్రాణం 37.587 కిలోమీటర్ల జంట సొరంగాలు
- కీలక జంట సొరంగాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిదే
- ఇప్పుడు జరుగుతున్నది.. మీ క్రెడిట్ చోరీనే బాబూ
- మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు
- ప్రచార ఆర్భాటాన్ని పక్కన పెట్టి.. నల్లమలసాగర్‌ను నింపి, రైతులకు సాగునీరు ఇవ్వాలి



వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ చరిత్రను మార్చేలా కొన్నాళ్లుగా సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రచారం, ఎల్లో మీడియా చేస్తున్న హడావుడి.. క్రెడిట్ చోరీ యత్నాలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## తెలంగాణకు తీరని ద్రోహం

### - మన ప్రాజెక్టులు ఎండిపోతున్నాయ్



- కృష్ణా నీటి దోపిడీపై సీఎం రేవంత్ మౌనం
- కేఆర్ఎంబీ ప్రేక్షకపాత్ర
- తక్షణమే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలి
- వెలిగొండకు కృష్ణా జలాల తరలింపుపై రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు
- తెలంగాణ ప్రాజెక్టులు ఎండిపోతున్నా ఏపీకి నీళ్లు ఇస్తున్నారని ఆరోపణ

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిగతా 2లో

## రెండు దశల్లో నిర్మాణం.. 2028 నాటికి తొలి దశ పూర్తి

### విశాఖకు ఏఐజీ.. రూ.2,000 కోట్లతో వెయ్యి పడకల హాస్పిటల్..

- విశాఖలో ఏఐజీ హాస్పిటల్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- వెలిగొండపై మాటల యుద్ధం.. జగన్ కు లోకేశ్ కౌంటర్
- వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం... టీడీపీ, వైసీపీ విమర్శల పర్వం
- నీళ్లు లేకుండానే జగన్ ప్రాజెక్టును ప్రారంభించారంటూ లోకేశ్ ఎద్దేవా
- తొలి దశ పూర్తి చేసి నల్లమల సాగర్‌లోకి నీటిని విడుదల చేసిన చంద్రబాబు



ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంతో పాటు నెల్లూరు, కడప జిల్లాల్లోని పలు వెనుకబడిన ప్రాంతాల దశాబ్దాల కలను సాకారం చేసే వెలిగొండ ప్రాజెక్టు, మిగతా 2లో

## తెలంగాణలో తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నాం




- తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకితభావంతో తాము పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.
- మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ పరిశీలించారు.

తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకితభావంతో తాము పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా మిగతా 2లో

## వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేశామని డ్రామా ఆడారు

### వాళ్లు కూడా అంతే సంతోషంగా ఉండాలి

- మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం
- నాడు పునాది వేసిన తానే నేడు ప్రారంభించడం అదృష్టమన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వం ఫేక్ ప్రారంభోత్సవంతో ప్రజలను మోసం చేసిందని తీవ్ర విమర్శ
- 2028 నాటికి రెండో దశ పూర్తి చేస్తామని, మార్కాపురం జిల్లా ఇస్తామని హామీ
- నదుల అనుసంధానంతోనే దేశంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారమన్న ముఖ్యమంత్రి
- జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్ట్‌కు గ్రహణం పట్టింది: సీఎం చంద్రబాబు
- ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, కరవు నేలపై కృష్ణమ్మ పరుగులకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను జాతికి అంకితం చేశారు.
- నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలను విడుదల చేసి, ఈ చారిత్రక ఘట్టానికి నాంది పలికారు.



ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, కరవు నేలపై కృష్ణమ్మ పరుగులకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను జాతికి అంకితం చేశారు. నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలను విడుదల చేసి, ఈ చారిత్రక ఘట్టానికి నాంది పలికారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## "కరోనా కాలంలోనూ వైఎస్ జగన్ వెలిగొండ పనులను ఆపలేదు"



- కరోనా కాలంలో కూడా వెలిగొండ ప్రాజెక్టు పనులను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆపలేదని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.
- వెలిగొండ ప్రాజెక్టు ఘనత వైఎస్సార్, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదేనని చెప్పారు.

నెల్లూరు: కరోనా కాలంలో కూడా వెలిగొండ ప్రాజెక్టు పనులను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆపలేదని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. మిగతా 2లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ కీలక భేటీ

సమావేశం కావడం ఇదే తొలిసారి. మోదీ-పెజెష్కియాన్ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు.సోమవారం సాయంత్రం రష్యా అధ్యకక్షుడు పుతిన్‌తో కూడా మోదీ సమావేశం కానున్నారు. కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు 6వ ప్రపంచ నోమాడ్ క్రీడల అధికారిక ప్రారంభ వేడుకలో పుతిన్ ఆయన పాల్గొంటారు.అర్మేనియా ప్రధాని నికోల్ పాషిన్యాన్‌తో కూడా మోదీ సమావేశమయ్యారు. "బిష్కెక్‌లో జరుగుతున్న ఎస్‌సీఓ సదస్సు సందర్భంగా అర్మేనియా ప్రధాని నికోల్ పాషిన్యాన్‌తో సమావేశం జరిగింది. రక్షణ, ఐటీ, అంతరిక్షం, విద్య, ఔషధాలు తదితర రంగాల్లో భారత్--అర్మేనియా సహకారం మరింత పెరగనుంది. రానున్న రోజుల్లో వాణిజ్యం, పెట్టుబడుల సంబంధాలను మరింత బలోపేతం చేస్తామని కూడా మేము విశ్వసిస్తున్నాం" అని మోదీ తెలిపారు.కాగా, కిర్గిజిస్థాన్ రక్షణ అధికారులు, కిర్గిజ్ రిపబ్లిక్ మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు సోమవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన విషయాన్ని మీడియాకు తెలిపారు. భారత్--కిర్గిజిస్థాన్ మధ్య పెరుగుతున్న రక్షణ సంబంధాలను అధికారులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. కిర్గిజిస్థాన్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన కెప్టెన్ తాలైబెక్ మాట్లాడుతూ.. "ప్రధాని మోదీని కలవడం మాకు జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం. ఆయన ఇక్కడ కిర్గిజిస్థాన్‌కు రావడం గొప్ప విషయం" అని అన్నారు.కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఫిబ్రవరిలో ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మోదీ, పెజెష్కియాన్ ముఖాముఖిగా సమావేశం కావడం ఇదే తొలిసారి.ఇరువురు నేతలు ఏ అంశాలపై చర్చించారనే విషయం పూర్తిగా వెల్లడికాలేదు. అయితే హర్మూజ్ జలసంధిపై ఇరాన్ విధించిన దిగ్బంధం చర్చల్లో ప్రస్తావనకు వచ్చి ఉండొచ్చని తెలుస్తోంది. కిర్గిజిస్థాన్ పర్యటన తొలి దశలో మోదీతో పెజెష్కియాన్ సమావేశమై చర్చలు జరిపినట్లు భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది.బిష్కెక్ బయలుదేరే ముందు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. అయితే తమపై జరిగే దాడులకు బలంగా, దృఢంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో అస్థిరత అన్ని దేశాలకు నష్టమేనని అన్నారు. ఆర్థిక, భద్రతా లక్ష్యాల కోసం దేశాల మధ్య సహకారం అవసరమని పేర్కొన్నారు.అర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తోనూ మోదీ భేటీ అయ్యారు. రక్షణ, ఆర్థికం, ఔషధాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సంస్కృతి, విద్య రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచే అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో పరిస్థితితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అర్మేనియాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు.తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ కానున్నారు. కిర్గిజిస్థాన్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ఆరో ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవంలోనూ మోదీ పాల్గొననున్నారు.

## అమెరికాలో పెను విధ్వంసం.. వరదల్లో 20 మంది గల్లంతు!

ఈ ఘటనలో 20 మందికి పైగా గల్లంతైనట్లు సమాచారం. అధికారులు గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు బ్రైట్ ఏంజెల్ క్రీక్‌లో ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగింది. ఆ నీరు కొలరాడో నదిలోకి దూసుకెళ్లడంతో మార్గంలోని ఫుట్‌బ్రిడ్జ్‌లు ధ్వంసమయ్యాయి. వరద ప్రవాహం కారణంగా అక్కడి భౌగోళిక స్వరూపమే మారిపోయినట్లు అధికారులు తెలిపారు. కొన్ని వీడియోల్లో కొత్తగా నదీ ప్రవాహం ఏర్పడినట్లు కనిపిస్తోంది. నేషనల్ వెదర్ సర్వీస్ ప్రకారం.. కేవలం 30 నిమిషాల్లో భారీ వర్షపాతం నమోదైంది. గ్రాండ్ కేనియన్ ప్రాంతంలో భూభాగం చాలా నిటారుగా ఉండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేకుండా ఒక్కసారిగా దిగువకు ప్రవహించింది. దీంతో వరద వేగం అనూహ్యంగా పెరిగింది.వరదల అనంతరం ఫాంటమ్ రాంచ్ నుంచి ఇప్పటివరకు 62 మందిని హెలికాప్టర్ల ద్వారా తరలించినట్లు నేషనల్ పార్క్ సర్వీస్ వెల్లడించింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి మరణాలు లేదా గాయాలు నమోదైనట్లు అధికారులు చెప్పలేదు. అయితే 20 మందికి పైగా వ్యక్తుల ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళన కొనసాగుతోంది.

## భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం అందరి బాధ్యత

దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు.పరిశ్రమల పరిసరాల్లో మొక్కలు నాటడం వల్ల వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం అందరి బాధ్యతన్నారు. అభివృద్ధి, ప్రకృతి పరిరక్షణలను సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమాజానికి, ప్రకృతికి, రాబోయే తరాలకు విలువైన భవిష్యత్తును అందించగలమని పేర్కొన్నారు. ఏపీవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పవన్ ఆదేశించారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## 'పుట్టింటి నుంచే బయటకు పంపారు'

అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.నిజామాబాద్‌లో నిర్వహించిన తన పార్టీ పాంచజన్య సభలో కవిత మాట్లాడారు. సొంతంగా పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి నిజామాబాద్ గడ్డపై అడుగుపెట్టిన ఆమె.. బీఆర్ఎస్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. కన్నీళ్లు పెట్టుకున్నంత మాత్రాన తాను పిరికిదాన్ని కాదన్నారు. అవి బాధ, ఆవేశంతో వచ్చిన కన్నీళ్లని చెప్పారు.కవిత బోరున విలపించడంతో సభలో ఉన్న మహిళలు సైతం కంటతడి పెట్టుకున్నారు. కార్యకర్తలు "కవిత సీఎం.. సీఎం" అంటూ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు.తెలంగాణలో ఇంకా ఎన్నో మంచి పనులు చేయాల్సి ఉందని కవిత చెప్పారు. అందుకే కొత్త పార్టీ పెట్టానన్నారు. తనను పుట్టింటి నుంచి బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆర్నెల్లు జైలులో ఉండి వచ్చినప్పుడు పుట్టినిల్లు ఆదరించలేదన్నారు. అదే సమయంలో తన అత్తమామలు ఒక్క మాట కూడా అనకుండా కడుపులో పెట్టుకుని కన్నబిడ్డలా చూసుకున్నారని చెప్పారు.ఏ తప్పూ చేయని తనను తీహార్ జైలుకు పంపిన వారికి ఎన్నికల్లో గెలుపుతో సమాధానం చెబుతానన్నారు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కొత్త రాజకీయ శక్తి అవసరమని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నిజామాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికైనా నీళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన వారిని నిలదీసేందుకు బీఆర్ఎస్ ఎందుకు వెనక్కి తగ్గుతోందని ప్రశ్నించారు. తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు.

## తెలంగాణలో తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నాం

పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. మహబూబ్‌నగర్‌ను రైల్వేహబ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. 5 వందేభారత్ రైళ్లు కేంద్రం తెలంగాణకు ఇచ్చిందని ప్రస్తావించారు .పదేళ్లలో 100 కొత్త రైళ్లు తెలంగాణలో అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు.తెలంగాణలో 42 రైల్వేస్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొచ్చారు. 2014కు ముందు రైల్వేస్టేషన్లు అధ్వానంగా ఉండేవని.. కాని నేడు మోదీ హయాంలో పరిస్థితి మారిందని తెలిపారు. ప్రయాణికులు భాగస్వామ్యులయితే స్వచ్ఛస్టేషన్లు సాధ్యమవుతాయని వివరించారు. రైల్వేస్టేషన్లు ఏయిర్‌పోర్టు స్థాయిలో ఉండాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యమని ఉద్ఘాటించారు.2014కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో రూ.886 కోట్ల రైల్వేబడ్జెట్ ఉంటే 2026-27 బడ్జెట్‌లో తెలంగాణకే రూ.5454 కోట్లు కేటాయించిందని కిషన్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలంగాణలో రైల్వే రంగం నిర్లక్ష్యానికి గురయ్యిందని అన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్ ప్రవేశపెడితే.. తెలంగాణకు మూడు ఇచ్చామని.. ఇది రైల్వేరంగంలో సువర్ణాధ్యాయమని నొక్కిచెప్పారు రూ.5 లక్షల కోట్లతో బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా దేశంలోనే తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## "కరోనా కాలంలోనూ వైఎస్ జగన్ వెలిగొండ పనులను ఆపలేదు"

వెలిగొండ ప్రాజెక్టు ఘనత వైఎస్సార్, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదేనని చెప్పారు. వైఎస్సార్, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 30.5 కిలోమీటర్ల టన్నెల్స్ పూర్తి చేశారని అనన్నారు. వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెల్స్ పొడవు 37 కిలోమీటర్లని వివరించారు. "వెలుగొండ ప్రాజెక్ట్ నేనే ప్రారంభించా, నేనే పూర్తి చేశా అని చంద్రబాబు క్రెడిట్ చోరికి పాల్పడ్డాడు. 1996 లో శంకుస్థాపన చేసి ఎనిమిది ఏళ్లు సీఎంగా వున్న చంద్రబాబు ఒక తట్ట మట్టి ఎత్తిన దాఖలాలు లేవు. మొత్తం ప్రాజెక్ట్ వర్క్ లో 37.6 కి.లో సొరంగాలు తవ్వకాలు జరిపి పూర్తి చేసిన ఘనత వైఎస్ఆర్, జగన్ ది. 53.8 టీఎంసీ గల డ్యామ్ 87% శాతం నిర్మాణం వైఎస్ఆర్, జగన్ లే పూర్తి చేశారు. చంద్రబాబు పాలనలో రోజుకి 2.4 మీటర్ల పని మాత్రమే జరిగిదే. జగన్ హయాంలో కరోనా పరిస్థితిలో కూడా రోజుకు 4.5 మీటర్లు పనులు జరిగివే. 2024 జనవరిలో రెండు టనల్స్, హెడ్ రెగులేటర్స్ పూర్తి చేసి జగన్ ప్రారంభించారు. అదానీ డేటా సెంటర్ పేరు మార్చి నా క్రెడిట్ అనడం, విమానాశ్రయాల క్రెడిట్ ను దోచుకోవడం ఇంకా ఎన్ని దారుణాలకు పాల్పడుతాడు. రాష్ట్రంలో నేడు మా హయాంలో జరిగి దాదాపు పూర్తి కావచ్చని అన్ని పనుల తాలూకా క్రెడిట్ చోరికి పాల్పడుతున్నారు. మార్కాపురంలో మెడికల్ కాలేజ్, ఆసుపత్రి ప్రారంభాన్ని అడ్డుకుని నేడు మార్కాపురాన్ని నేనే అభివృద్ధి చేశా అనడం హస్యాస్పదం. మాగుంట శ్రీనివాసుల రెడ్డి తన స్థాయి దిగజారి జగన్ మోహన్ రోడ్డుపై విమర్శలు చేయడం దారుణం.బీదా రవిచంద్ర మీకు చిత్త శుద్ధి వుంటే నెల్లూరు రైతాంగం గురించి ఆలోచన చేస్తే బాగుంటుంది. ఎన్టీఆర్ కాలం నాటి రాజకీయాలు మాట్లాడటం మానీ వెన్నుపోటు చంద్రబాబు రాజకీయంపై స్పందించండి. మీ నాయకుడు చంద్రబాబు బీసిలకు ఎందుకు రాజ్యాంగబద్ధ పదవులు ఇవ్వలేక పోయారు మొదట సమాధానం చెప్పాలి. సోమశిల ఆప్రాన్ పనులు నేను మంత్రిగా వున్న సమయంలో టెండర్లు పిలిచి 20% పైగా పనులు చేశాం.

# ముసారాం బ్రిడ్జిని ప్రారంభించిన సీఎం రేవంత్

దీని ప్రారంభంతో ఇక వర్షాకాలంలో వాహనదారులకు ఇక్కట్లు తప్పనున్నాయి.మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ బ్రిడ్జిని రూ.52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవుతో నిర్మించగా.. సీఎం నేడు (సోమవారం) ప్రారంభోత్సవం చేశారు. మూసీ నదిలో లక్షా యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చినా ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పటిష్ఠంగా దీనిని నిర్మించారు. ఈ బ్రిడ్జితో అంబర్‌పేట, మూసారాంబాగ్ ప్రాంతాలకు ప్రయాణాలు సులభం కానున్నాయి.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, శ్రీ గణేశ్, నవీన్ యాదవ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.హైదరాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా మూసీ నదిపై నూతనంగా నిర్మించిన ముసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. రూ.52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవున జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజల నిరీక్షణకు తెరపడింది. వర్షాకాలంలో మూసీ నది ఉప్పొంగినప్పుడలా పాత వంతెన నీటమునిగి తీవ్ర ట్రాఫిక్ స్తంభన ఎదురయ్యేది. భవిష్యత్తులో ఎంతటి భారీ వరదలు వచ్చినా రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ హైలెవెల్ బ్రిడ్జిని ప్రత్యేక ఇంజినీరింగ్ ప్రమాణాలతో రూపొందించారు. ఈ బ్రిడ్జి ప్రారంభంతో ముసారాంబాగ్, అంబర్పేట్, మలక్పేట్, చదర్ ఘాట్ పరిసర ప్రాంతాల ప్రజలకు గంటల తరబడి ఎదురయ్యే ట్రాఫిక్ కష్టాల నుంచి శాశ్వత ఉపశమనం లభించనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో పాటు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తదితర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు .హైదరాబాద్ నగర వాసులకు నీటి కొరత తీర్చేలా రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి ఘన్‌పూర్ వరకు నీటిని తరలించేందుకు రెండు భారీ పైప్‌లైన్ల నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రెండు పైప్‌లైన్లలో ఒక్కో పైప్‌లైన్ దాదాపు 10 టీఎంసీల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటుందని పేర్కొంది. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవనంలో ప్రాజెక్టులో భాగంగా మూసీ పునరుజ్జీవనంతోపాటు హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి సమస్యను పరిష్కరించడానికి మల్లన్నసాగర్ నుంచి 20టీఎంసీల నీటిని గోదావరి తాగునీటి ప్రాజెక్టు 2,3 దశల ద్వారా తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ పనులకు సంబంధించిన టెండర్లను ఆహ్వానిస్తూ జలమండలి గతంలోనే నోటిఫికేషన్ జారీచేసింది. హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో రూ.5383.67కోట్లతో రెండు ప్యాకేజీలుగా పనులు చేపట్టాలని నోటిఫికేషన్?లో జలమండలి పేర్కొన్నది. 2,3 దశలకు సంబంధించిన పైపులైన్ లను రెండు వరుసలుగా వేయనున్నారు. మొదటి ప్యాకేజీలో మల్లన్నసాగర్ నుంచి ఘన్ పూర్ వరకు, రెండో ప్యాకేజీలో ఘన్ పూర్ నుంచి ఉస్మాన్ సాగర్ వరకు పనులు చేపట్టనున్నారు. ఈ రెండు ప్యాకేజీల్లో పైపులైన్, పంపింగ్, నిర్మాణంతోపాటు టెస్టింగ్, కమిషనింగ్ వంటి కార్యక్రమాలను అన్నింటిని కలిపి ప్రాజెక్టు విలువ అంచనా వేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం మంగళవారంతో (సెప్టెంబర్ 1నాటికి) వెయ్యి రోజుల మైలురాయిని పూర్తిచేసుకుంటోంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను అందించడం, సంక్షేమానికి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేయడం.. రైతు, యువజన, మహిళా శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇస్తూ.. రాష్ట్ర సంపదను పెంచడమే లక్ష్యంగా ప్రజాపాలన దూసుకుపోతోందని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకుని రావడంలో, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు నిర్మించడంలో ఈ వెయ్యి రోజుల పాలన కొత్త అధ్యాయాన్ని నమోదు చేసిందని ఆదివారం ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సంక్షేమ పథకాల అమలుతో పాటు వ్యవసాయం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, ఉద్యోగ కల్పన, సామాజిక న్యాయం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలపై ఈ కాలంలో ప్రధానంగా దృష్టి సారించినట్టు ప్రకటించింది.

# వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేశామని డ్రామా ఆడారు

ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తన రాజకీయ జీవితంలో ఇదొక మరపురాని రోజని, మాట ఇచ్చి నిలబెట్టుకు న్నానన్న సంతృప్తితో గుండె ఆనందంతో నిండిపోయిందని భావోద్వేగంగా అన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా ఇదే ప్రాజెక్టుకు తాను పునాదిరాయి వేసిన క్షణాలను గుర్తుచేసుకున్న చంద్రబాబు, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత మళ్లీ ముఖ్యమంత్రిగా 2026 ఆగస్టు 31న దీనిని ప్రారంభించడం భగవంతుడు తనకు ఇచ్చిన అరుదైన అవకాశంగా అభివర్ణించారు. "పునాది వేశాను, ప్రాజెక్టు పూర్తి చేశాను, కృష్ణమ్మను తెచ్చాను, కరవును తరిమి కొడుతున్నాను. మాట ఇచ్చాను, నిలబెట్టుకున్నాను. ఈ ప్రాంత ప్రజల కళ్లలో ఆనందం చూస్తుంటే మాటలు పెగలడం లేదు. ఇది నా అదృష్టం" అని చంద్రబాబు అన్నారు.ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, ఊళ్లు త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసిత ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని, వారి త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతుందని కొనియాడారు. వెలిగొండ అంటే కరవుపై గెలుపు, రైతు భవిష్యత్తుకు నమ్మకం, ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు అని ఆయన అభివర్ణించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందని, 2024 ఎన్నికలతో ఆ గ్రహణం వీడిందని చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత ప్రభుత్వం కేవలం 2.77 శాతం పనులు చేసి, విలువైన కాలాన్ని గాలికొదిలేసింది. ఎన్నికలకు నెల ముందు రూ.4,500 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టి, ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని డ్రామా ఆడింది. ఇది సిగ్గులేనితనం కాదా? కరవు ప్రాంత రైతులతో ఆడుకోవడానికి మానవత్వం ఉందా?" అని ఆయన ప్రశ్నించారు. సొరంగంలో ఇరుక్కుపోయిన టన్నెల్ బోరింగ్ మిషన్‌ను తాను స్వయంగా రంగంలోకి దిగి తొలగించానని చంద్రబాబు వెల్లడించారు. ఆ తర్వాత, ఇంకా పనులు మిగిలి ఉండగానే సొరంగాలు మొత్తం తిరిగివచ్చానని, ప్రాజెక్టు సిద్ధంగా ఉందని చెప్పిన ఆనాటి ఫేక్ ముఖ్యమంత్రిని ఏమనాలో మార్కాపురం ప్రజలే ఆలోచించాలని అన్నారు. తన హయాంలోనే ప్రాజెక్టుకు 50 శాతానికి పైగా నిధులు ఖర్చు చేశామని, వాస్తవాలు చరిత్రలో నిలిచిపోతాయని, ఫేక్ మాటలతో ప్రజలను ఎవరూ మోసం చేయలేరని చంద్రబాబు స్పష్టం చేశారు.ప్రాజెక్టుతో లబ్ధి పొందే రైతులు ఎంత సంతోషంగా ఉంటారో, త్యాగాలు చేసిన నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి అన్నారు. నిర్వాసితులకు ఇప్పటికే రూ.768 కోట్లు అందించామని, త్వరలోనే మిగిలిన రూ.165 కోట్లు, రూ.169 కోట్లు కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కటాఫ్ డేట్ సమస్యతో నష్టపోయిన వారికి అదనంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఏ ఒక్క నిర్వాసితుడు ఇబ్బంది పడకుండా ఆదుకోవడం తమ ప్రభుత్వ సిద్ధాంతమని ఆయన పునరుద్ఘాటించారు.ఎల్ నినో ప్రభావంతో ఎగువన జలాశయాల్లో నీళ్లు లేకపోయినా, కనీసం తాగునీటి అవసరాల కోసం 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు తీసుకొస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ నీటితో మొదటి విడతలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. ప్రాజెక్టు పూర్తిగా పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుతో పశ్చిమ ప్రకాశం తలరాత మారుతుందని, ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుందని భరోసా ఇచ్చారు.దేశంలో నీటి సమస్యకు నదుల అనుసంధానమే ఏకైక పరిష్కారమని, అది ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యమని చంద్రబాబు అన్నారు. 2027 మార్చి నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, వచ్చే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలోనూ వైభవంగా జరుపుకోబోతున్నామని ప్రకటించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో దక్షిణ భారతదేశంలోని నీటి యుద్ధాలకు ముగింపు పలకవచ్చని, ఆ దిశగా కేంద్రంతో చర్చలు సాగుతున్నాయని తెలిపారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, ఆ మాట నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. మార్కాపురాన్ని రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌లో భాగం చేశామని, 2028 నాటికి వెలిగొండ రెండో దశను కూడా పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019లో అధికారంలోకి రావడంతో వెలిగొండ ప్రాజెక్ట్‌కు గ్రహణం పట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (ఙూ జవీ జఝ్రుఅంతీఘుఝుఎబ చీఋఅఎబ) విమర్శించారు. 2024లో కూటమి రాకతో గ్రహణం వీడిందని తెలిపారు. ఈరోజు (సోమవారం) మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్ట్ ఫేజ్-1 ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. కృష్ణా నీటికి జలహారతి, పైలాన్‌ను ఆవిష్కరించారు. నల్లమలసాగర్‌కు నీటిని విడుదల చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. గొడ్డలి పార్టీ హయాంలో విలువైన ఈ ప్రాజెక్ట్ నిర్మాణ కాలాన్ని గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొర చెల్లింపులతో మోసం చేశారని ఆగ్రహించారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల కంటే ఒక్క నెల ముందు ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తున్నట్లుగా జగన్ డ్రామాలు ఆడారని మండిపడ్డారు.రూ.4 వేల కోట్ల పనులను పెండింగ్‌లో ఉంచుకుని ఈ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేసిన సిగ్గులేని గొడ్డలి పార్టీని ఏమనాలని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

# శిలాఫలకమే మీది.. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్‌ది

వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర చాలా స్పష్టం.. శిలాఫలకం మాత్రమే మీది.. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్ గారిది.. కీలక జంట సొరంగాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. ఇప్పుడు జరుగుతున్నది మీ క్రెడిట్ చోరీ' అంటూ సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు. మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు.. మీ మీడియాలో మీకు భజన చేయించుకున్నంత మాత్రాన నిజాలను దాచలేరంటూ సీఎం చంద్రబాబుకు చురకలంటించారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రచార ఆర్భాటాన్ని పక్కన పెట్టి.. నల్లమలసాగర్‌ను నింపి.. రైతులకు సాగునీరు, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించాలని హితవు పలికారు. పెద్దదోర్నాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ ఆదివారం పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే..నాన్నగారి స్వప్నమైన వెలిగొండ ప్రాజెక్టు సాకారం కావడం ఎంతో సంతోషంగా ఉంది. ఆ మహాయజ్ఞంలో భాగస్వామిని కావడం.. మా ప్రభుత్వ హయాంలో అత్యంత క్లిష్టమైన జంట సొరంగాలను పూర్తిచేసి జాతికి అంకితం చేయడం.. ఇవాళ వాటి ద్వారా కృష్ణా జలాలు ప్రవహించడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. రక్షిత మంచినీరు లేక ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న లక్షలాది కుటుంబాలకు, సాగునీటి కోసం ఎదురు చూస్తున్న రైతులకు వెలిగొండ ఒక సంజీవని. కానీ వెలిగొండపై చంద్రబాబు, ఆయన ఎల్లో మీడియా చేస్తున్న హడావుడి చూస్తే ఆశ్చర్యమేస్తోంది. కొన్ని రోజులుగా చేస్తున్నవన్నీ వెలిగొండ నిర్మాణ చరిత్రను మార్చే పబ్లిసిటీ ఫీట్లు, క్రెడిట్ చోరీ ప్రయత్నాలే. చంద్రబాబు గారూ వెలిగొండ చరిత్ర చాలా స్పష్టం. శిలాఫలకం మాత్రమే మీది. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్ గారిది.. కీలక జంట సొరంగాల పూర్తి ఘనత మా ప్రభుత్వానిది.. ఇప్పుడు జరుగుతున్నది మీ క్రెడిట్ చోరీ.చంద్రబాబు గారూ మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు. మీ మీడియాలో మీకు భజన చేయించుకున్నంత మాత్రాన నిజాలను దాచలేరు. 1996లో హడావుడిగా, అప్పట్లో ఎన్నికల ముందు శంకుస్థాపన రాయి వేసి చేతులు దులుపుకొన్నారు. ఆ తర్వాత 2004 వరకూ ఎనిమిదేళ్లు అధికారంలో ఉన్నా ప్రాజెక్టును ఒక్క అడుగూ ముందుకు తీసుకెళ్లలేదు. ఆ ఎనిమిదేళ్లలో మీరు ఖర్చు చేసింది కేవలం రూ.10 లక్షలు. అదీ శంకుస్థాపన, సభ ఏర్పాట్లకే. వెలిగొండపై మీ చిత్తశుద్ధి ఏమిటో ఈ ఒక్క వాస్తవమే చెబుతోంది.వైఎస్సార్ గారు ముఖ్యమంత్రి అయ్యాక జలయజ్ఞంలో భాగంగా వెలిగొండకు సమగ్ర రూపమిచ్చారు. జంట సొరంగాలు, నల్లమలసాగర్, మూడు డ్యామ్‌లు, ఫీడర్ ఛానల్, ప్రధాన కాలువల నిర్మాణాన్ని చేపట్టి ప్రాజెక్టును సాకారం చేశారు. వెలిగొండకు ప్రాణం 37.587 కిలోమీటర్ల జంట సొరంగాలు. అవి లేకపోతే కృష్ణా జలాలు రావు. వైఎస్సార్ గారు ప్రారంభించిన నిర్మాణ దశలో 20.333 కిలోమీటర్లు పూర్తయ్యాయి. 2014--19 మధ్య మీ హయాంలో జరిగింది కేవలం 6.686 కిలోమీటర్లు. ఒక్క సొరంగానికి కూడా బ్రేక్‌త్రూ సాధించలేకపోయారు. మా ప్రభుత్వ హయాంలో కరోనా, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే మిగిలిన అత్యంత క్లిష్టమైన 10.568 కిలోమీటర్ల తవ్వకాన్ని పూర్తి చేశాం. టన్నెల్--1ను 2021 జనవరిలో, టన్నెల్--2ను 2024 జనవరిలో పూర్తిచేశాం.

# రెండు దశల్లో నిర్మాణం.. 2028 నాటికి తొలి దశ పూర్తి

ఇప్పుడు తెలుగుదేశం, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ వివాదానికి కేంద్రంగా మారింది. మంత్రి నారా లోకేశ్.. వైసీపీ అధినేత జగన్ ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేశారు. ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడం తెలిసిందే.నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో, "ఆ విజువల్స్‌ను దగ్గరగా చూడండి" అంటూ కొన్ని ఫోటోలను పోస్ట్ చేశారు. "2024లో వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. నీళ్లు లేని ఒక నీటిపారుదల ప్రాజెక్టును ప్రారంభించారు. ఇలాంటి ఫేక్ ప్రారంభోత్సవం వైసీపీకే సాధ్యం!" అని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం 2024 మార్చిలో సొరంగాలు పూర్తి చేసిన సందర్భంగా నీటి ప్రవాహం లేకుండానే ప్రారంభోత్సవం జరిపిందని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం నిజంగా నీటిని విడుదల చేసిందని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.కాగా, జగన్ నిన్న ఒక సుదీర్ఘ పోస్ట్‌లో వెలిగొండ ప్రాజెక్టు ఘనత తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డిది, తన ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కీలకమైన సొరంగాల పనులను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని, టీడీపీ హయాంలో పనులు నెమ్మదిగా సాగాయని విమర్శించారు. ఈ పోస్టుకు కౌంటర్‌గానే లోకేశ్ తాజా విమర్శలు చేశారు.సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి, నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. తొలి విడతగా 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయడంతో, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు చెందిన సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది.ఆంధ్రప్రదేశ్ వైద్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఏఐజీ (ఏఐజీ) హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నంలో కొలువుదీరనుంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ మెగా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విశాఖ ఆనందపురం మండలం ఎండాడ వద్ద ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.విశాఖలో నెలకొల్పనున్న ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం ఏఐజీ యాజమాన్యం ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. నిర్మాణం పూర్తయితే వెయ్యి పడకల సామర్థ్యంతో ఇది ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద వైద్య కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడగలదని అంచనా వేస్తున్నారు.హాస్పిటల్ నిర్మాణాన్ని రెండు దశల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశలో 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి సేవలు ప్రారంభించాలని భావిస్తున్నారు. మిగిలిన 350 పడకలతో రెండో దశను ఆ తర్వాత రెండేళ్లలో పూర్తి చేస్తారు. మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో హాస్పిటల్ క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, 50కి పైగా వైద్య విభాగాలతో ప్రపంచ స్థాయి సేవలు అందించనున్నారు. కేవలం వైద్య సేవలే కాకుండా ఒకేచోట శిక్షణ, పరిశోధన, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సదుపాయాలతో ఒక సంపూర్ణ హెల్త్ కేర్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

# తెలంగాణకు తీరని ద్రోహం - మన ప్రాజెక్టులు ఎండిపోతున్నాయ్

అక్రమంగా తరలిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఏపీ అడ్డగోలుగా నీటి దోపిడీకి పాల్పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపకపోవడం తెలంగాణ రైతాంగానికి ద్రోహం చేయడమేనని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎ క్స్' వేదికగా ప్రకటన విడుదల చేశారు. ఆ పోస్టులో రాష్ట్ర ప్రభుత్వం, కేఆర్ఎంబీ తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. నీటి కేటాయింపులు లేకున్నా వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి చోద్యం చూస్తూ తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోందని ఆరోపించారు. కృష్ణా బేసిన్‌లో భాగమైన బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టులు ఎండిపోతుంటే మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా నీటిని తరలిస్తోందన్నారు. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జునసాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ.. ఇలా తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తున్నదన్నారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారని నిలదీశారు. ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషిస్తే రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో సాగునీటి ఎద్దడి ఏర్పడి భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు ఎండిపోతుంటే, ఏపీ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలించుకుపోవడం తెలంగాణ రైతాంగ హక్కులపై దాడి చేయడమేనని మండిపడ్డారు.ఇప్పటికే మల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు ద్వారా తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలించుకుపోయిందని, ఇప్పుడు వెలిగొండ వంతు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రాంత ఆయకట్టుకు నీరందించడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఏపీ చర్యలపై ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

# ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకే జాగో......

**ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం నుండి జోగులాంబ పాదయాత్ర ప్రారంభం**



**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ సెప్టెంబర్ 1(లోకల్ గైడ్):** తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని.. ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు వీర తెలంగాణ సమితి ఆధ్వర్యంలో మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టామని వీర తెలంగాణ సమితి అధ్యక్షుడు వి.విక్రం రెడ్డి అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ఇంద్రవెల్లి గిరిజన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇంద్రవెల్లి నుండి జోగులాంబ వరకు ఆత్మగౌరవం, ఐక్యత, అభ్యుదయ అనే నినాదంతో పదిహేను వేల కిలోమీటర్ల యాత్రను ప్రారంభించారు. ఇంద్రవెల్లి నుండి ముత్నూర్ వరకు పాదయాత్ర నిర్వహించి ముత్నూర్ లోని కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముత్నూర్ నుండి కేస్లాపూర్ నాగోబా ఆలయానికి పాదయాత్రగా వెళ్లారు. ఆదివాసుల ఆరాధ్య దేవుడు నాగోబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి గ్రామంలో గ్రామ పటేల్ మెస్రం వెంకట్రావుతో మాట్లాడి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విక్రం రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సాధించుకొని 13 ఏళ్లు దాటిన నేటికీ అభివృద్ధి పథంలో వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలను వ్యతిరేకిద్దామని పిలుపునిచ్చారు. యువత,మహిళలు, రైతులు, మధ్యతరగతి ప్రజలను రాజకీయాల్లోకి ఆహ్వానించి వారిని జాగో తెలంగాణ యాత్రలో చైతన్యవంతులు చేసే విధంగా తమయాత్ర 15 వేల కిలోమీటర్లు కొనసాగుతుందని గుర్తు చేశారు. పాదయాత్రలో ప్రతి గ్రామానికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంతోపాటు క్షేత్రస్థాయిలో స్వయంగా చూసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకు వస్తామన్నారు. ఆయనతోపాటు వివేక్, అమూల్య, సంధ్యన తదితరులు పాల్గొన్నారు.

# 'చేయూత'కు దరఖాస్తుల వెల్లువ

**జిల్లాలో 12,940 మంది అప్లై**

**ఉట్నూర్ మండలంలో అత్యధికం**

**ఈనెల 15 వరకు గడువు పెంపు**

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** చేయూత పథకం కింద అందించే సామాజిక పింఛన్ కోసం జిల్లాలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. సుదీర్ఘ కాలం తర్వాత ప్రభుత్వం అవకాశం కల్పించడంతో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారిలో హర్షం వ్యక్తమైంది. గత నెల 8 నుంచి స్వీకరణ ప్రక్రియ ప్రారంభించగా 31 వరకు జిల్లావ్యాప్తంగా 12,940 మంది వివిధ కేటగిరీల కింద దరఖాస్తు చేసుకున్నారు. తొలుత ప్రభుత్వం ప్రకటించిన దరఖాస్తు గడువు సోమవారంతో ముగియగా తాజాగా మరో 15 రోజులు పొడిగించింది. ఈ మేరకు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

జిల్లాలో ఇలా..

దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, డయాలసిస్, బోధకాల వ్యాధిగ్రస్తులకు కొత్తగా పింఛన్లు అందించాలని నిర్ణయించిన ప్రభుత్వం దాదాపు ఆరేళ్ల తర్వాత దరఖా స్తుకు అవకాశం కల్పించింది. ఆగస్టు 8నుంచి ప్రక్రి య ప్రారంభించింది. పట్టణ పరిధిలో మున్సిపాలి టీలో, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీ కరించారు. ఈవివరాలను అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా 20 గ్రామీణ మండలాల పరిధిలో అత్యధికంగా ఉట్నూర్లో 1092మంది దరఖాస్తు చేసుకోగా అత్యల్పంగా మావల మండలంలో 125 మంది దరఖాస్తులు అందజేశారు. ఆదిలాబాద్ మున్సిపల్ పరి ధిలో 2,528 దరఖాస్తులు అందాయి. ఇందులో వి తంతువులు 421 మంది, ఒంటరి మహిళలు 61, దివ్యాంగులు 149, గీతకార్మికులు ముగ్గురున్నారు.

మరో 15 రోజుల గడువు పెంపు

ప్రభుత్వం తొలుత ప్రకటించిన దరఖాస్తు గడువు సోమవారంతో ముగిసింది. అర్హులై ఉండి ఇంకా దరఖాస్తు చేసుకోని వారి కోసం తాజాగా మరో 15 రోజుల పాటు పొడిగించింది. ఈమేరకు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇంకా ఎవరైనా అర్హులుంటే సెప్టెంబర్ 15వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పింఛన్ విభాగం డీపీఎం జాదవ్ శేషావు తెలిపారు. కేటగిరీల వారీగా అందిన దరఖాస్తుల వివరాలు వితంతువులు 8,694 ఒంటరి మహిళలు 1,241 దివ్యాంగులు 2,967 చేనేత కార్మికులు 3

# ఆరోగ్యశ్రీ సిబ్బంది తొలగింపు

15 మందిని తొలగిస్తూ ఉత్తర్వులు

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1:** ఆరోగ్యశ్రీ పథకం కింద డాటా ఎంట్రీఆపరేటర్, అటెండర్లుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. రిమ్స్ 15 ఏళ్లకు పైగా 13 మంది డాటాఎంట్రీ ఆపరేటర్లు, ఇద్దరు అటెండర్లు పనిచేస్తున్నారు. గత 17 నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారు ఇటీవల డీఎంఈని కలిసి తమ సమస్యను విన్నవించారు. సర్దుబాటు చేసి వేతనాలు అందించాలని ఆదేశించినట్లు సమాచారం. అయితే గత రెండు, మూడేళ్ల నుంచి శ్రీ మహాలక్ష్మి మ్యాన్పవర్ ప్లేస్మెంట్ సర్వీస్ ఔట్సోర్సింగ్ కింద పనిచేస్తున్న వీరిని టర్మినెట్ చేస్తున్నట్లు ఏజెన్సీ నిర్వాహకులు సోమవారం ఉత్తర్వులు జారీ చేసి కాపీలు అందజేశారు. తమను అర్ధాంతరంగా తొలగించడం ఏమిటని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి తమ గోడు విన్నవిస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహారదీక్ష చేపడతామని స్పష్టం చేశారు. ఈ విషయమై రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ను వివరణ కోరగా, ప్రభుత్వ ఆదేశాలతోనే టర్మినెట్ చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా బడ్జెట్ విడుదల కావడం లేదని, ఉద్యోగుల పెండింగ్ వేతనాలు అందజేసి టర్మినెట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ముగిసిన మాజీ మావోయిస్టు రాధక్క ప్రస్థానం

**రిమ్స్ లో చికిత్సపొందుతూ మృతి**

**ఆదిలాబా లోకల్ గైడ్ సెప్టెంబర్ 1:** మావో యిస్టు ఉద్యమంలో దా దాపు మూడు దశాబ్దాలపాటు పనిచేసిన కా మ్రేడ్ కుర్సంగె మోతిబా యి అలియాస్ రాధక్క ప్రస్థానం ముగిసింది. అనారోగ్యంతో ఆదిలా బాద్ రిమ్స్ లో చేరిన ఆమె చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతిచెందారు. గత కొంతకాలంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతికి ఉద్యమ సహచరులు సంతాపం తెలిపారు.

దండకారణ్యంలో కీలక బాధ్యతలు

2003లో రాధక్క దండకారణ్యానికి బదిలీపై వెళ్లారు. అక్కడ క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘానికి నాయకత్వం వహించారు. ఈక్రమంలో ఆమెకు గుండె సంబంధిత సమస్య తీవ్రమైంది. చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆమె అరెస్టయ్యారు. 2013--16 వరకు తెలంగాణలోని వివిధ జైళ్లలో శిక్ష అనుభవించారు. ఆ తర్వాత విడుదలయ్యారు. అనంతరం తన సహచరుడితో కలిసి పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలో నివసించారు. అంత్యక్రియలు రాధక్క అంత్యక్రియలు మంగళవారం ఉద యం 11 గంటలకు ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి రోడ్లోని వాన్వాట్-మామిడిగూడ మధ్యలో గల లింగూగూడలో నిర్వహించనున్నట్లు ఆమె సహచరులు తెలిపారు. ఈ సందర్భంగా రాధక్కకు ఉద్యమ సహచరులు జోహార్లు అర్పించారు. 1984లో ఉద్యమంలోకి.. కామ్రేడ్ రాధాక్క 1984లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్లో చేరారు. తొలుత సిర్పూర్ దళంలో సభ్యురాలిగా పనిచేశారు. 1986లో పార్టీ సభ్యత్వం పొందారు. 1989లో ఏరియా కమిటీ సభ్యురాలిగా, 2000లో ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యురాలిగా ఎదిగారు.

# ప్రజల పక్షాన ప్రశ్నించిన రాహుల్‌పై కేసా..?

# బీజేపీ తీరుపై హర్ష నాయక్ ఆగ్రహం

**రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి:**

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్**



**కారేపల్లి : లోకల్ గైడ్ న్యూస్, సెప్టెంబర్ 1:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని సింగరేణి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, దళితుల ఆత్మగౌరవం వంటి అంశాలపై ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సభ అనంతరం జరిగిన 'శుద్ధీకరణ' ఘటనపై ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సరైన నిర్ణయం కాదని హర్ష నాయక్ పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేసులు, ఎఫ్ఐఆర్‌లతో రాహుల్ గాంధీని భయపెట్టాలని బీజేపీ ప్రభుత్వం భావిస్తే అది భ్రమేనని హర్ష నాయక్ స్పష్టం చేశారు. ప్రజల తరపున ప్రశ్నించే గొంతును కేసులతో అణిచివేయలేరని అన్నారు. "రాహుల్ గాంధీ ఒక్కరిపై కేసు కాదు.. ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించే ప్రతి గొంతుపై దాడి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కక్షసాధింపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని, బెదరదని, వెనక్కి తగ్గదని హర్ష నాయక్ స్పష్టం చేశారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అసమానతలు, దళితులపై జరుగుతున్న అన్యాయాలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని గుగులోత్ హర్ష నాయక్ తెలిపారు.

# బయో కంపెనీల మాయాజాలం

**పురుగు మందుల షాపులు ఏరియాకి ఒక్కటే ఉండాలి**

**వ్యవసాయశాఖ అధికారుల నియంత్రణ కొరవడుతోంది..**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్01 :** రైతుల దిగుబడి ఆశలను, అమా యకత్వాన్ని ఆసరాగా చేసుకుని బయో కంపెనీలు ఊహించని రీతిలో మాయా జాలం ప్రదర్శిస్తున్నాయి. ఆయా కంపెనీలు గుప్పిస్తున్న రంగురంగుల ప్రచారాలు, ఆకర్షణీయమైన పోస్టర్లు, కరపత్రాలు, సామాజిక మాధ్యమాల ప్రకటనలను నమ్మి నిర్మల్ జిల్లా పరిధిలోని రైతులు తీవ్రంగా మోసపోతున్నారు. మార్కెట్లో రోజురోజుకూ నాణ్యత లేని, నిషేధిత, నకిలీ పురుగు మందుల విక్రయాలు యథేచ్ఛగా విస్తరిస్తున్నాయి. పంటలకు తెగుళ్ళు వస్తే ఎంతో కష్టపడి సాగు చేసిన పంట ఎక్కడ చేతికందకుండా పోతుందోననే భయంతో ఉన్న రైతులను ఈ కంపెనీలు సులభంగా తమ బురిడీ వ్యాపారంలోకి దింపుతున్నాయి. అధిక దిగుబడి ఇస్తామనే నెపంతో మరియు పంటలను అన్ని రకాల తెగుళ్ళ నుండి కాపాడతామని నమ్మబలుకుతూ కొన్ని రకాల క్రిమిసంహారక, శీఘ్ర ఉత్పాదక మందులను కంపెనీలు మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి. నిర్మల్ జిల్లాలోని రైతులు కూడా వివిధ పేర్లతో తమ ముందుకు వస్తున్న ఆకర్షణీ యమైన పురుగు మందులను తెచ్చి తను పొలాల్లో పిచికారీ చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే, ఈ ఉత్పత్తుల ప్రచారా నికి కంపెనీలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ మందులు పంటలపై ఎటువంటి ప్రభావం చూపడం లేదన్న చేదు నిజాలను కప్పిపుచ్చుతున్నాయి. ప్రధానంగా ఫేస్ బుక్, వాట్సాప్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలే వీరి దొంగ ప్రచారానికి అడ్డాగా మారుతున్నాయి. యూట్యూబ్ వీడియోల్లో శాస్త్రీయ ఆధారం లేని ప్రకటనలను చూసి అమాయక రైతులు ఏమాత్రం ఆలోచించకుండా తమ కష్టార్జితాన్ని ఆ మందుల కొనుగోలు కోసం విచ్చలవిడిగా ఖర్చు చేసుకుంటూ ఆర్థికంగా తీవ్ర అప్పులపాలవుతున్నారు. మరోవైపు, షాపుల్లో దొరుకుతున్న పురుగు మందుల నాణ్యతను తనిఖీ చేయడంలో మరియు నియంత్రించడంలో వ్యవసాయ అధికారు శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభు త్వ నిబంధనల ప్రకారం ఒకే ఏరియాలో లేదా ఒకే ప్రాంతంలో లైసెన్స్ కలిగిన ఒకే షాపునకు ప్రాథమిక అనుమతి ఉండాలి. కానీ ఆ నిబంధనలను బొంద పెట్టి పట్టించుకోకపోవడంతో వీధికో దుకాణం వెలుస్తోంది. నిర్మల్ జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వ్యాపారులు పక్క జిల్లాల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి నాణ్యత లేని, తక్కువ ధరకు లభించే నకిలీ పురుగు మందులను తెచ్చి ఇక్కడ అధిక ధరలకు రైతులకు విక్రయిస్తున్నారు. వ్యవసాయ రసాయనాల పై, సాంకేతిక అంశాలపై రైతులకు సరైన శాస్త్రీయ పరిజ్ఞానం

లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని, పక్క జిల్లాల నుంచి ఏజెంట్లు,దళారులు నేరుగా గ్రామాల్లోకి వచ్చి విచ్చలవిడిగా దందా సాగిస్తున్నారు.

అనుమతి లేని పురుగు మందుల షాపుల విజృంభణ

నిర్మల్ జిల్లాలోని పలు ప్రాంతాలలో పురుగు మందుల షాపులను ఎటువంటి చట్టబద్ధ నిబంధనలు పాటించకుండానే నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. పెస్టిసైడ్స్ చట్టాలు, నిబంధనల ప్రకారం ప్రైవేటు పురుగు మందులు లేదా బయో ఉత్పత్తుల షాపులు నడపాలంటే విద్యా అర్హతలు, లైసెన్సులు, గోదాముల నాణ్యత తదితర అనుమతులు తప్పనిసరి. కానీ క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. అర్హత లేని వ్యక్తులకు కూడా ఇష్టారాజ్యంగా అనుమతులు ఇచ్చేస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో షాపు యజమాని పేరిట లేదా ఒకే పత్రం మీద లెక్కలేనన్ని సబ్-షాపులు, ఏజెన్సీలు ఆధారపడి నడుస్తున్నాయి. నాణ్యత లేని పురుగు మందుల వ్యాపారం చేసేవారు కేవలం స్వార్థ లాభాల కోసమే, కంపెనీలు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి మార్కెట్లో అసలు అనుమతి లేని, దొరకని రకం నిషేధిత పురుగు మందుల షాపులను వెలియజేశారు. పురుగు మందుల షాపులు పెట్టడానికి కావలసిన సాంకేతిక అర్హతలు, నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమైనవని తేలిపోతో అది. ఈ రకమైన అక్రమ అమ్మకాల వెనుక రైతాంగం ఆర్థికంగా, పంట దిగుబడి పరంగా ఎంతో నష్టపోతోందని వ్యవసాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో అనుమతులు లేని షాపుల్లో ఎక్కడ పడితే అక్కడ ఇష్టారాజ్యంగా వ్యాపారం జరుగు తోంది. ఈ మందుల్లో నాణ్యతా ప్రమాణాల ఉల్లంఘనలు బహిరంగంగానే కనిపిస్తున్న ప్పటికీ తనిఖీలు చేసే నాథుడే కదువ య్యాడు. అధికారుల పర్యవేక్షణ కొర వడటంతో పక్క జిల్లాల వ్యాపారులు మరి యు హోల్ సేల్ డీలర్లు ఇక్కడి గ్రామీణ ప్రాంతాలకు వచ్చి యథేచ్ఛగా ఆక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతా లు ఈ నకిలీ వ్యాపారానికి ప్రధాన కేంద్రా లుగా మారుతున్నాయి. కావున, బయో కంపెనీలు ప్రదర్శిస్తున్న ఈ వ్యాపార మాయాజాలాన్ని, గ్రామీణ ప్రాంతా ల్లో సాగుతున్న అనధికార అమ్మకా లను తక్షణమే అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. సంబంధిత నిర్మల్ జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ప్రత్యేక టాస్కోఫర్స్ బృందాలతో దాడులు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలు పాటించని దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలి. అలాగే ఇతర ప్రాంతాల నుంచి జరుగుతున్న అక్రమ రవాణాను కఠినంగా నియంత్రించి రైతులకు న్యాయం చేయాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# కసిరెడ్డికి క్యాబినెట్‌లో చోటు కల్పించాలి

**విద్యావేత్తకు విద్యాశాఖ అప్పగించాలి..**

**పాలమూరు ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలి**

**అనుభవం, అర్హత ఉన్న నేతకు అవకాశం ఇవ్వాలని**

**కేఎన్ఆర్ సేవాదళం డిమాండ్**




**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 1:** మట్టి పరిమళం తెలిసిన రైతు బిడ్డగా, విద్యారంగంలో సేవలందించిన విద్యావేత్తగా, బడుగు బలహీనవర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజానేతగా గుర్తింపు పొందిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కేఎన్ఆర్ సేవాదళం డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి రాజకీయ అనుభవం, ప్రజాసేవ, విద్యారంగంలో చేసిన కృషిని పరిగణనలోకి తీసుకుని క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించాలని సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా కోరారు. ఓటమితో ఆగని ప్రజా ప్రస్థానం కసిరెడ్డి నారాయణరెడ్డి రాజకీయ ప్రస్థానం ఎన్నో ఎత్తుపల్లాలను ఎదుర్కొంటూ సాగిందని సేవాదళం పేర్కొంది. 2014లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనప్పటికీ, ప్రజలతో తన అనుబంధాన్ని మాత్రం కొనసాగించారని తెలిపింది. ఆ తర్వాత రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా ఎన్నికై శాసనమండలిలో ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించారని పేర్కొంది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ప్రజా సమస్యల పట్ల చురుకైన పాత్ర పోషిస్తూ, విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధి అంశాలపై పనిచేశారని వివరించింది. 2023లో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆయనను ఎమ్మెల్యేగా ఎన్నుకుని శాసనసభకు పంపారని, అప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని సేవాదళం తెలిపింది. విద్యారంగంపై అవగాహన ఉన్న నేత కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యారంగంపై ప్రత్యేక అవగాహన కలిగిన నాయకుడని సేవాదళం పేర్కొంది. ఆయన విద్యాసంస్థల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందించేందుకు చేసిన సేవలను గుర్తు చేసింది. విద్యతోనే సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమనే ఆలోచనతో విద్యార్థుల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపింది. ఇలాంటి విద్యావేత్తకు రాష్ట్ర విద్యాశాఖ బాధ్యతలు అప్పగిస్తే తెలంగాణ విద్యారంగంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని కేఎన్ఆర్ సేవాదళం అభిప్రాయపడింది. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా ఆయన అనుభవం ఉపయోగపడుతుందని పేర్కొంది. పాలమూరు ఆత్మగౌరవానికి సముచిత ప్రాతినిధ్యం ఉమ్మడి పాలమూరు ప్రాంతానికి రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని సేవాదళం నాయకులు అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయ ప్రాతినిధ్యం కీలకమని, కసిరెడ్డి నారాయణరెడ్డికి క్యాబినెట్‌లో అవకాశం కల్పిస్తే కల్వకుర్తితో పాటు ఉమ్మడి పాలమూరు ప్రాంతంలోని సాగునీరు, రహదారులు, వైద్యం, విద్య, ఉపాధి తదితర అంశాలకు మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. "అనుభవం ఉంది.. అర్హత ఉంది.. అవకాశం ఇవ్వాలి" ప్రజా జీవితంలో సుదీర్ఘ అనుభవం, విద్యారంగంపై అవగాహన, ప్రజా సమస్యలపై పట్టుదల ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డికి మంత్రివర్గంలో అవకాశం కల్పించడం ద్వారా ప్రభుత్వం ఆయన సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కేఎన్ఆర్ సేవాదళం కోరింది. "అర్హత ఉన్న నాయకుడికి అవకాశం కల్పించి, పాలమూరు ప్రాంత ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలి. విద్యారంగంపై అవగాహన ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డికి విద్యాశాఖ బాధ్యతలు అప్పగించాలి" అని మెకానిక్ బాబా కోరారు. కసిరెడ్డి నారాయణరెడ్డికి క్యాబినెట్‌లో స్థానం కల్పించాలన్నది కేవలం ఒక నాయకుడి పదవి కోసం చేస్తున్న డిమాండ్ కాదని, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ఉమ్మడి పాలమూరు ప్రాంతానికి సముచిత ప్రాతినిధ్యం, తెలంగాణ విద్యారంగ అభివృద్ధి కోసం చేస్తున్న విజ్ఞప్తి అని కేఎన్ఆర్ సేవాదళం స్పష్టం చేసింది.

# ఆమనగల్లు లో ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు

**భక్తిశ్రద్ధల తో అమ్మవారికి బోనాల సమర్పణ**

**పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,**

**ప్రజాప్రతినిధులు, నాయకులు**







**ఆమనగల్లు, సెప్టెంబర్ 1 (లోకల్ గైడ్ ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోచమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ బోనాల ఉత్సవాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్‌పర్సన్ తల్లోజు గీత ఆచారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ఉత్సవాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎనమల్ల రమేష్, మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, ఆంజనేయులు యాదవ్, నాగిళ్ల జగన్, అనూష శ్రీశైలం, సర్పంచ్ మండ్లి రాములు, మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల మానయ్య, పూసల సత్యం, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మెకానిక్, బాబా తదితరులు పాల్గొన్నారు. అలాగే కుల సంఘాల నాయకులు కాలే మల్లయ్య, గోరటి నర్సింహా, దేవేందర్, చంద్రయ్య, మల్లేష్, సతీష్, మల్లయ్య, నర్సింహా, వడ్డేమోని శివకుమార్, భరత్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. పోచమ్మ బోనాల సందర్భంగా పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# లక్ష్య సాధనకు స్మార్ట్ వర్క్ ముఖ్యం: కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే కఠోర శ్రమతో పాటు ప్రణాళికాబద్ధమైన 'స్మార్ట్ వర్క్' ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మెరిట్ అభ్యర్థులకు ఫౌండేషన్ కోర్సు శిక్షణ తరగతులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా బిసి స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ పొంది ఉద్యోగం సాధించిన పలువురు అభ్యర్థులు వారి అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సిలబస్‌పై పూర్తి పట్టు సాధించి, పరిమితమైన ప్రామాణిక పుస్తకాలను మాత్రమే ఎంచుకోవాలని సూచించారు. స్టాటిక్ అంశాలను సమకాలీన పరిణామాలతో (కరెంట్ అఫైర్స్) అనుసంధానిస్తూ నోట్స్ తయారు చేసుకోవాలని, ఇది మెయిన్స్ ఆన్సర్ రైటింగ్‌కు ఎంతో దోహదపడుతుందన్నారు. ఆబ్జెక్టివ్ పరీక్షల్లో ప్రశ్నలకు సమాధానాలు గుర్తించడంలో 'ఎలిమినేషన్ మెథడ్' కీలకమని, దీనికోసం అధిక సంఖ్యలో మోడల్ పేపర్లు, మాక్ టెస్టులు ప్రాక్టీస్ చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు ప్రిపరేషన్ సమయంలో స్మార్ట్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల వంటి ఆటంకాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదవాలని సూచించారు. త్వరలో ప్రభుత్వం నుంచి పలు ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడనున్న నేపథ్యంలో, బీసీ స్టడీ సర్కిల్ అందించే శిక్షణను, అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని అభ్యర్థులు నూటికి నూరు శాతం సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీతకుమారి, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, అధ్యాపకులు, ఉద్యోగ విజేతలు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రోగుల సేవల్లో రాజీ ప్రసక్తే లేదు..!

**కారేపల్లి పీహెచ్‌సీలో డీఎంహెచ్ఓ రామారావు ఆకస్మిక తనిఖీ**





**కారేపల్లి : లోకల్ గైడ్ న్యూస్ , సెప్టెంబర్ 1 :** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) రామారావు సూచించారు. మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులతో డీఎంహెచ్ఓ రామారావు స్వయంగా మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యుల అందుబాటు, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఎంహెచ్ఓ సందర్శించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు నిత్యం పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన భోజనం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## చర్యకు ప్రతి చర్య తప్పదు! భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నరఫరాజు రాంచంధర్ రావు, మరియు బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం.

-- బీజేపీ నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

-- బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ధ్వజం.




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** నిర్మల్: కాంగ్రెస్ మూకలు నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసి విధ్వంసం సృష్టిస్తే స్పందించని పోలీసులు వారిని పరామర్శించడానికి వెళుతుంటే శ్రీ. ఎన్. రాంచందర్ రావు గారిని, అలాగే బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ే ప ం ొ ్ న ా ్ ు ం ్ ు . బీజేపీ నేతల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి గారి ఇంటిపై, వారి తల్లిపై మరియు మేనమామపై కాంగ్రెస్ గుండాలు నిన్న దాడి చేసి దౌర్జన్యం చేసినప్పటికీ, పోలీస్ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ తీవ్రంగా ధ్వజ మేత్తరు. . వృద్ధులపై దౌర్జన్యం కాంగ్రెస్ నీచ రాజకీయాలకు నిదర్శనం: పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం, వాటిని ఖండించిన నాయకుల ఇళ్లపై పడి విలువలు లేకుండా వృద్ధులపై కూడా దౌర్జన్యానికి దిగడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని రితేష్ రాథోడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు అధికారంలో ఉన్నా శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తూ, దౌర్జన్యం చేసిన వారిని వదిలేసి, బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. వెంటనే అరెస్ట్ చేయాలి: కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు పోలీస్ వ్యవస్థకు ఏమాత్రం ఇంగితమున్నా, నిన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై అలాగే నల్గొండ జిల్లా అధ్యక్షుడు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి గారి ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ అల్లరి మూకలను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో చర్యకు ప్రతి చర్య తప్పదని రితేష్ రాథోడ్ మండిపడ్డారు.

## కాంగ్రెస్ అరాచకాలకు బీజేపీ భయపడదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం...



**నిర్మల్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** -బీజేపీ సీనియర్ నాయకులు రావుల రామనాథ్ హైదరాబాద్: దేశంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏ 326 సీట్లతో ఘన విజయం సాధించి, నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధానమంత్రి అవుతారని ఇండియా టుడే--సీ ఓటర్ సర్వే వెల్లడించిందని బీజేపీ సీనియర్ నాయకులు రావుల రామనాథ్ తెలిపారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో బీజేపీకి ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందన్నారు.తెలంగాణలోనూ ప్రస్తుతం ఎన్నికలు నిర్వహిస్తే 9 పార్లమెంట్ స్థానాలు, 48 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ విజయం సాధించే అవకాశం ఉందని సర్వేలో వెల్లడవ్వడం తో తెలంగాణలో బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని, అందుకే బీజేపీ ఎదుగుదలను చూసి కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా తట్టుకోలేక బీజేపీ కార్యాలయాలు, నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. నల్గొండలో బీజేపీ కార్యాలయం, నాయకుల ఇళ్లపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు.అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్లే.. తెలంగాణలో బీజేపీ ఎదుగుదలను ఎన్ని కుట్రలు చేసినా అడ్డుకోలేరని స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలను దాడులు, బెదిరింపులతో భయపెట్టడం సాధ్యం కాదన్నారు. బీజేపీ కార్యకర్తలు రోడ్డెక్కితే కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.అదేవిధంగా 22-నూ భూముల అక్రమాలు, భూ కబ్జాలు, అటవీ భూముల అన్యాక్రాంతంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ నెల 5, 6 తేదీల్లో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, జమాల్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తిక్, కౌన్సిలర్ గంజి రాజు, శ్రీరామోజి నరేష్, జింక సురేందర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

కరీంనగర్, ఆగస్టు 31, : ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 172 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన సమస్య పరిష్కారం అయ్యేలా ప్రతి శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

## జిల్లా నలుమూలల నుండి మహాధర్నాకు తరలిన పి ఆర్ టి యు ఉపాధ్యా యులు



**నా రా య ణ పే ట సెప్టెంబర్ 1:** తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైద రాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నా కు నారాయణపేట జిల్లా నలుమూలల నుండి పి ఆర్ టి యు ఆధ్వర్యం లో దాదాపు 600కు పైబడి ఉపాధ్యా యులు తరలి వెళ్లారు నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా అధ్య క్షులు వై జనార్దన్ రెడ్డి జెండా ఊపి వాహనాలను రాష్ట్ర రాజధానికి తరలిం చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకట రెడ్డి జిల్లాలోని మండలాల బాధ్యులు ఆయా మండలా లలో కార్యక్రమాన్ని ప్రారం భిస్తూ ప్రభుత్వము ఇచ్చిన హామీలైన పి ఆర్. సి,అమలు,సిపిఎస్ రద్దు 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్,317 జీవో కు పరిష్కారముచూపాలనీ,2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయడం,హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయడము వెంటనే చేయాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని హెచ్చరించారు.నారాయణపేట జిల్లా నుండి ప్రాతిని ధ్యం వహిస్తున్న ముఖ్య మంత్రి 2034 వరకు వారు ముఖ్యమంత్రిగా ఉంటాను అని పదేపదే అంటున్నారు వారు ముఖ్యమంత్రిగా ఉండాలి అంటే 51 శాతం ఫిట్మెంట్తో పి ఆర్ సి నీ ప్రకటించాలని,సి పి ఎస్ రద్దు మిగిలిన అన్ని సమ స్యలను ప్రత్యేకించి వెంటనే చేస్తే రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యో గ ఉపాధ్యాయులు ముఖ్య మంత్రి వెంబడి నిలబడి బాసటగా ఉంటారని అన్నా రు. ప్రభుత్వము బేషజాల కు పోకుండా పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ హైద రాబాదు వైపుకు భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పి.నర్సిం హా రెడ్డి జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుఎం.రఘువీర్,ఎం.జనార్దన్,సత్యనారాయణ రెడ్డి,రమేష్,గోవర్ధన్, నరసింహారెడ్డి,భాస్కర్,సూర్యప్రకాష్, శేఖర్,అజయ్, బలరాం,తిమ్మన్న,గోపాల్ రెడ్డి,బాబు, వెంకటేష్, హరీష్, కిష్టయ్య, లక్ష్మణ్, నవీన్ కుమార్, ముస్తఫా, ప్రకాష్ గౌడ్,అనంతయ్య, వెంకటేష్,బీమేష్,రాజేంద్ర బాబు శ్రీకాంత్,వాణిశ్రీ,, జహీరుద్దీన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు మహిళలు సంధ్య హిందు రాణి సభా సుల్తానా మాధవి శశిరేఖ శ్వేతా, అనిత,హేమలత,తిరుమల,కవిత కళ్యాణి అధిక మొత్తంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు .

ఫోటో రైట్ అప్:1.మహా ధర్నా కు తరలిన పి ఆర్ టి యు ఉపాధ్యాయులు

# ఖైదీల హక్కులపై జిల్లా జైల్లో అవగాహన.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. :** ఖైదీల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలు, న్యాయపరమైన హక్కులపై అవగాహన కల్పించేందుకు నల్గొండ జిల్లా జైలులో "ఖైదీల హక్కులపై న్యాయ అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఐ సి ఎఫ్ ఏ ఐ, లా స్కూల్, ఐ ఎఫ్ హెచ్ ఈ హైదరాబాద్‌కు చెందిన లీగల్ ఎయిడ్ సొసైటీ మరియు నల్గొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నూతన సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రటరీ హిమబిందు గొల్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతనంగా జిల్లా డి ఎల్ ఎస్ ఏ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా జైలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె ఖైదీలతో నేరుగా మాట్లాడి, వారి న్యాయపరమైన హక్కులు మరియు వారికి అందుబాటులో ఉన్న న్యాయ సహాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హిమబిందు గొల్ల మాట్లాడుతూ, ఖైదీగా ఉన్నప్పటికీ ప్రతి వ్యక్తికి చట్టపరమైన హక్కులు ఉంటాయని, న్యాయం పొందేందుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదని పేర్కొన్నారు. న్యాయ సహాయం అవసరమైన ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు డి ఎల్ ఎస్ ఏ ద్వారా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.





ఖైదీలు తమ కేసుల పరిస్థితి, న్యాయ సహాయం అవసరం వంటి అంశాలపై సంబంధిత న్యాయ సేవల ద్వారా సహాయం పొందాలని సూచించారు. ఖైదీల హక్కుల పరిరక్షణతో పాటు వారిలో చట్టంపై అవగాహన పెంపొందించడం సమాజంలో న్యాయబద్ధతను బలోపేతం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. భీమార్జున్ రెడ్డి పాల్గొన్నారు. నల్గొండ జిల్లా జైలు సూపరింటెండెంట్ ఆనంద రావు కూన మాట్లాడుతూ, ఖైదీలలో న్యాయ అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. జైలులో ఖైదీల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇక్ఫాయ్ లా స్కూల్ డీన్ ప్రొఫెసర్ వై. ప్రతాప్ రెడ్డి స్వాగత ప్రసంగం అందించగా, లీగల్ ఎయిడ్ సొసైటీ కోఆర్డినేటర్ డా. ఎస్. కన్నన్ కృతజ్ఞతలు తెలిపారు. జైలర్లు బాలకృష్ణ , అచ్చయ్య సిబ్బంది వెంకటేశ్వర్లు, జనార్దన్,గడ్డికొప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఖైదీలకు న్యాయ హక్కులపై అవగాహన కల్పించడం, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.

## ఘనంగా ఎల్ ఐ సి 70 వసంతాల పండగ



**నారాయణపేట సెప్టెంబర్ 1:**నారాయణపేట బ్రాంచ్ ఆఫీస్ లో ఈ నెల నాటికి ఎల్ ఐ సి 70 వసంతాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా మంగళవారం ఉత్సవాలుఉదయం 10.00 గంటలకు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం మొదటి కస్టమర్ కు సన్మా న కార్యక్రమం నిర్వహించి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమశీ లో నారాయణ పేట బ్రాంచ్ మేనేజర్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ భారత భీమా రంగం అంటే ముందుగా గుర్తుకు వచ్చే పేరు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అన్నారు. కోట్లాదిమంది భారతీయుల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ దేశం లోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థగాపేరుగాంచిందన్నారు. ఎల్ఐసి ఏర్పటై నేటితో 70 ఏళ్ళు గడుస్తున్న నేపథ్యంలో ఎల్ ఐ సి దాదాపు ఏడు దశాబ్దాలుగా భారతీయులకు ఆర్థిక భద్రత ప్రతికగా నిలుస్తున్న ఎల్ఐసి బీమా సేవలతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ జీవిత బీమా తీసుకోవాలని ఆయన కోరారు ఈకార్యక్రమంలో సీనియర్ ఏజెంట్స్ మండికి ఆనంద్.రఘునాథ్ రావు. వెంకటయ్య, రాంచందర్, నర్సప్ప ,బీమషాప్ప,డి ఓ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:2. ఉత్సవాలు జరుపుకు న్న ఎల్ ఐ సి సిబ్బంది.

## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముందు ఏ బి వి పి ధర్నా



నారాయణపేట సెప్టెంబర్ 1:ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పడ్డ 12వేల కోట్ల ఫీజురియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి క్యాంపు కార్యాలయం ముందు ఏ బి వి పి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ బి వి పి జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అందు బాటులో లేక పోవడం బాధాకరమని అన్నారు. విద్యారంగం సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజ సం కాదని అన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి కి వినతి పత్రం సమర్పించా రు.

ఫోటో రైట్ అప్:3.వినతి పత్రం ఇస్తున్న ఏ బి వి పి నాయకులు

## గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.





రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): పేద, మధ్య తరగతి విద్యార్థుల ఆకలితీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం మైలార్దేవ్ పల్లి డివిజన్ గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహార పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించి, వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన కూడా అల్పాహారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద విద్యార్థులు ఉదయాన్నే ఆకలితో పాఠశాలకు రాకూడదని, వారంతా ఆరోగ్యకరమైన పోషకాహారం తీసుకొని ఉత్సాహంగా చదువుకోవాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అందుకోసం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, మాజీ కార్పొరేటర్ టి ప్రేమ్ దాస్ గౌడ్ డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ టి ప్రేమ్ గౌడ్ సానం నర్సింగ్ సరికొండ వెంకటేష్ భాషా శ్రీనివాస్ వివేక్ గట్టయ్య అర్థం లక్ష్మయ్య సానం రాజు సన్నావుల భాయ్ బొల్లా వెంకటేష్ కాశి గారి యాదగిరి ఎల్లప్ప ఎన్ నరసింహా పున్న కృష్ణ ఏసు గోవింద్ సుందర్ జగదీష్ ఆంజనేయులు శేఖర్ పవన్ రాము ప్రశాంత్ విజయ్ రాజు పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

**కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు**



నారాయణపేట సెప్టెంబర్ 1: గ్రామ పంచాయతీలో పనిచేసే కంప్యూటర్ ఆప రేటర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నదని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించా రు.పంచాయితీ కంప్యూ టర్ ఆపరేటర్ల కు గత 5 నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడం సరికాదన్నారు.క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే కంప్యూట ర్ ఆపరేటర్ల పట్ల ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించా రు.వేతనాలకు నిధులు ఉన్నా కంప్యూటర్ ఆపరేటర్ల కు అందకపో వడంతో వారు వేతనాలు లేక ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు.నిధులు ఉన్నా వారికి వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.జి ఓ1216 ప్రకారం ఒక్కొక్కరికి 19వేల,5వందల వేతనం ఇవ్వాలని మొత్తంగా 17కోట్ల 28 లక్షల బకాయి పడిందని తెలిపారు.ఇది వాటిని వేధించడమేనని అన్నారు.కంప్యూటర్ ఆప రేటర్ల కు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఫోటో రైట్ అప్:4.నందు నామాజీ

## సీఎంపర్యటనఏర్పాట్లను పరిశీలించినప్రధాన కార్యదర్శి



**నారాయణపేట సెప్టెంబర్ 1:**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 4న నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రం లో పలు అభివృద్ధి పనులను పరిశీలించేందు కు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మంగళవా రం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి మద్దూరు పరిసర ప్రాంతాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు.ముందుగా మద్దూరు సమీపంలో నిర్మా ణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చింతల్‌దిన్నె మార్గంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల/కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిని సంబం ధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.గురుకుల పాఠశాల/కళాశాల నిర్మాణ ప్రాంగణంలో భవన నిర్మా ణానికి సంబంధించిన మ్యాప్, పనుల టైమ్‌లైన్ తో కూడిన సూచిక బోర్డుల ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించా రు. నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోపు పనులు పూర్త య్యేలా చర్యలు చేపట్టాల ని ఆయన స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. మద్దూరు సమీపంలోని డిగ్రీ కళాశాల భవనం వద్ద ఒక స్థలంతో పాటు చింతల్ దిన్నె సమీపంలోని మరో స్థలాన్ని పరిశీలించి, హెలి ప్యాడ్ ఏర్పాటుకు అవస రమైన భద్రతా, సాంకేతిక ప్రమాణాలనుపరిగణనలోకి తీసుకోవాలనిఅధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి పర్యటననువిజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని, అవసర మైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయా లని సీఎం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అధికారులను ఆదేశించారు.

ఫోటో రైట్ అప్:5.సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ప్రధాన కార్యదర్శి,కలెక్టర్,ఎస్పీ

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి

**బీజేవైఎం ఖండన**

**మండల అధ్యక్షుడు భరత్ కుమార్**



**నారాయణపేట సెప్టెంబర్ 1:** తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బి జె వై ఎం మాగనూరు మండల అధ్యక్షుడు భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా, ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలు, నాయకు లపై దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధ నన్నారు. ప్రతిపక్షాలకు స్వేచ్ఛ లేకుండా, రాజకీయ కక్ష సాధింపులతో పాలన కొనసాగించడం సిగ్గుచేటనీ విమర్శించారురాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడా ల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, ప్రతిపక్ష పార్టీ కార్యాల యంపై దాడి జరిగినా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపో వడం బాధాకరనన్నారు. అధికారంలోకి రాకముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి న తర్వాత వాటిని విస్మరిం చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ని ప్రజలు గమనిస్తున్నా రన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందనీ స్పష్టం చేశారు.రాజకీయ దాడులను, కక్ష సాధింపు చర్యలను తక్షణమే నిలిపి వేయాలనీ లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల మధ్యకు వెల్లి కాంగ్రె స్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతా రనీ హెచ్చరించారు.

ఫోటో రైట్ అప్:6.భరత్ కుమార్

## విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాల పెంపునకు 'స్పోకెన్ ఇంగ్లీష్' పోటీలు

**విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**






**ఆ ది లా బా ద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** విద్యార్థుల్లో ఆంగ్ల భాషా సంభాషణ నై పు ణ్యా ల ను పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు 'స్పోకెన్ ఇంగ్లీష్ రివ్యూ మీటింగ్ కమ్ కాంపిటీషన్స్' నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు 2026 నెలకు సంబంధించిన స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాల సమీక్షలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషపై పట్టు ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఇంగ్లీష్‌లో ధారాళంగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో స్పోకెన్ ఇంగ్లీష్ బోధనను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఉన్న భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఆంగ్ల భాషా సామర్థ్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందించి, మరింతగా రాణించేలా ప్రోత్సహించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు, బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** నిర్మల్ =జూ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిరసన నిర్మల్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు గారు, బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారిని హైదరాబాద్ లో అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నిర్మల్ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్‌లోని =జూ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తమ నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారిని, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారిని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మెడిశెమ్మ రాజు, సాదం అరవింద్, డీజీవీ జిల్లా అధ్యక్షులు బొడ్డికింది నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు గంజి రాజు, కూన శేఖర్, సాత్విక్, ఈశ్వర్, మరియు వెంకటేష్, ఉదయ్, సాయి రెడ్డి, విజయ్, ఒడ్నాల రాజు భరత్, హరీష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాయిజాన్ని తెలంగాణ ప్రజలే అడ్డుకుంటారు



**నిర్మల్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాయిజం భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంపై భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి చేయడం కాంగ్రెస్ యొక్క సిగ్గుమాలిన చర్య పిరికిపంద చర్య గత నెల రోజులుగా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పై స్కాలర్షిప్లపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే విద్యాశాఖ మంత్రి అయినటువంటి రేవంత్ రెడ్డి గారు ఎక్కడ తానాం రాజీనామా చేయవలసి వస్తుందని మరియు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి గారు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై అసెంబ్లీలో పోరాటం చేస్తుంటే చూసి భయపడినటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ తన మంత్రులు రాజీనామా చేయవలసి వస్తుందని ఈ విషయాలన్నింటిని పక్కదారి పట్టించేందుకే భారతీయ జనతా పార్టీ కార్యాలయాలపై నాయకుల ఇళ్లపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రయత్నం చేస్తుంది మీ దాడులకు భయపడే నాయకులు కాదు భారతీయ జనతా పార్టీ నాయకులు ధర్మం కోసం అవినీతిపై పోరాడే పార్టీ ఇప్పటికే ఎన్నో పోరాటాలు చేసాం నీ తాటాకు చప్పుల్లకు ఎవరు భయపడేది లేదని వెంటనే ఇటువంటి చర్యలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించడం జరుగుతుందని నిరసనగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.

## శిరీష హత్యపై కారేపల్లి మండల సర్పంచుల ఆగ్రహం.. నిందితుడికి ఉరిశిక్షే సరైన శిక్ష

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి.. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**



**కారేపల్లి (సింగరేణి): లోకల్ గైడ్ న్యూస్, సెప్టెంబర్ 1:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన నర్సింగ్ విద్యార్థిని ఊకే శిరీషపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై సింగరేణి మండల సర్పంచుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితుడిని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి, ఉరిశిక్ష విధించాలని సర్పంచుల సంఘం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ ప్రాంతంలోని ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న శిరీష తన గదిలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. నిందితుడిపై ఎలాంటి జాప్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. అలాగే శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సర్పంచుల సంఘం డిమాండ్ చేసింది. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి అందించి వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళలు, ముఖ్యంగా ఉద్యోగాలు, విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే యువతుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదేపాడు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడు, రేగులగూడెం సర్పంచ్ ఈసం మూతి వీరస్వామి, పొలంపల్లి సర్పంచ్, దిశ కమిటీ సభ్యురాలు ధారావత్ హేమలత బాలాజీ, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్, గుట్టకింద గుంపు సర్పంచ్ ఉండం రాఘవులు, మోట్లగూడ సర్పంచ్ పొడుగు పెంటయ్య, గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, గిద్దవారిగూడెం సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు, సింగరేణి మండల నాయకులు నవీన్, కళ్యాణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హర్ష నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ ఉద్యోగుల పాలిట 'విద్రోహ దినం'

**నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన**

**సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి: టీఎన్‌జీఓఎస్ నాయకుల డిమాండ్**




**లోకల్ గైడ్ :** ఆమనగల్లు, సెప్టెంబర్ 1: టీజీఈ జేఏసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదీని సీపీఎస్ ఉద్యోగుల పాలిట 'విద్రోహ దినం'గా ప్రకటిస్తూ ఆమనగల్లు పట్టణంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆమనగల్లు ఎంపీడీఓ కార్యాలయం, బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉద్యోగులు ప్లకార్డులు చేతబట్టి, నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేస్తామని, పెండింగ్ డీఏలను విడుదల చేస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల భవిష్యత్తు భద్రతకు సంబంధించిన సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ఇకనైనా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ సంఘాల నేతల ఆధ్వర్యంలో.. నిరసన కార్యక్రమంలో టీఎన్‌జీఓఎస్ ఆమనగల్లు తాలూకా యూనిట్ అధ్యక్షుడు కొండాపురం శేఖర్, కార్యదర్శి జంతుక బాలరాజు, ఉపాధ్యక్షుడు కావలి కుమార్, కోశాధికారి జి.వేణు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.ఆంజనేయులు, ఈసీ సభ్యుడు సి.మధు తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే ఆర్.సుమలత, జి.రాధాకృష్ణ, ఎస్.రాబర్ట్, రమేష్, ఝాన్సీ, కిషన్, అహ్మద్, శైలజతో పాటు ఉపాధ్యాయులు జైపాల్, పర్వతాలు, వెంకటయ్య, కృష్ణయ్య, నాగమణి, అలివేలు, విజయ, లక్ష్మణ్, విష్ణు, రవిచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులు సైతం నిరసన కార్యక్రమానికి హాజరై ఉద్యోగుల డిమాండ్లకు మద్దతు తెలిపారు.

## వెయ్యి రోజులు.. వెయ్యి అబద్ధాలు: కాంగ్రెస్ పాలనపై ఏలేటి ఫైర్

**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** నిర్మల్: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అస్తవ్యస్తం చేసిందని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఇరేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రెడ్ అలర్ట్లో ఉందని ఆరోపించారు. హైదరాబాద్లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై రూపొందించిన చార్జిషీట్ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో 'వెయ్యి అబద్ధాలు.. వెయ్యి మోసాలు' తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు, అవినీతి, శాంతిభద్రతల వైఫల్యమే కనిపిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మండిపడ్డారు.

ఆరు గ్యారెంటీలపై నిలదీత

(రాఅఇ +ఋఖీఋత్వవం) చట్టబద్ధత కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ మాటను విస్మరించిందని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు చేయూత పింఛన్లు, వికలాంగులకు రూ.6,016 పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు గృహజ్యోతి, కౌలు రైతులకు భరోసా, ధాన్యానికి బోనస్, యువతకు యూత్ డిక్లరేషన్లో ఇచ్చిన హామీలు, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అంశాలలో

విద్యారంగం అస్తవ్యస్తం

రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని మహేశ్వర్రెడ్డి నిర్మల్ ఎమ్మెల్యే విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కనీసం సరైన బాత్రూంలు కూడా లేని పరిస్థితి నెలకొందని అన్నారు. జీవో 97 తీసుకొచ్చి పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీలో వేలాది మంది విద్యార్థులు చదువుతుండగా కేవలం 19 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. ఇంత తక్కువ సిబ్బందితో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందిస్తారని ప్రశ్నించారు. సుమారు 9 వేల మంది విద్యార్థులు ఉన్న విశ్వవిద్యాలయానికి రూ.40 కోట్లు మాత్రమే కేటాయిస్తే అది ఎలా కొనసాగుతుందని నిలదీశారు. ఉస్మానియా, కాకతీయ, జేఎన్టీయూ, తెలంగాణ యూనివర్సిటీల్లో 60 శాతం ఫ్యాకల్టీ కూడా లేదని ఆరోపించారు. విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించకుండా ముఖ్యమంత్రి పర్యటనలకు వెళ్లడం సరికాదన్నారు.

రూ.4 లక్షల కోట్ల అప్పులు చేశారంటూ ఆరోపణ

రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని మహేశ్వర్రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు తాము కూడా తక్కువ కాదన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో సుమారు 5.4 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలు నిలిపివేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

22-ఏ అంశంపై బీజేపీ దీక్ష

ఆర్టీసీని కాపాడాలని, ట్రాన్స్కో బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మహేశ్వర్రెడ్డి డిమాండ్ చేశారు. 22-ఏ పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సెప్టెంబర్ 5, 6 తేదీల్లో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలంతా కలిసి దీక్ష చేపడతారని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## ఆమనగల్లు అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలో భారీ నిధులు

**కాంగ్రెస్ హామీలపై ప్రజల్లోకి వెళ్లేందుకు 'కథన భేరి'**



**సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు బీఆర్ఎస్ పోరాటం: మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ :** ఆమనగల్లు, సెప్టెంబర్ 1: ఆమనగల్లు పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీగా నిధులు కేటాయించి పట్టణ రూపురేఖలను మార్చామని కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, అప్పటి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఆమనగల్లు ప్రాంతంలోని వివిధ రంగాల అభివృద్ధికి అనేక కీలక ప్రాజెక్టులు మంజూరు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్లు పట్టణంలోని సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల అభివృద్ధికి రూ.10 కోట్లు, సురసముద్రం ట్యాంక్‌బండ్ అభివృద్ధికి రూ.10 కోట్లు, ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్‌కు రూ.4.5 కోట్లు కేటాయించినట్లు జైపాల్ యాదవ్ తెలిపారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ కోసం రూ.3 కోట్లు, వెల్జాల ఎక్స్‌రోడ్డు నుంచి ఆమనగల్లు సందబాయి రోడ్డు విస్తరణ పనులకు రూ.37 కోట్లు, గ్రంథాలయ భవనానికి రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఆమనగల్లు జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.3 కోట్లు, ఇందుకోసం 9.20 ఎకరాల భూమి కేటాయించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేశామని పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయడంతో పాటు నూతన భవనాల కోసం రూ.50 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వైద్య రంగంలో ఆమనగల్లు కు 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయించి, నిర్మాణానికి రూ.30 కోట్లు కేటాయించినట్లు జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు బస్టాండ్ కోసం స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. పేదలకు ఇళ్ల స్థలాలు.. విద్యా సంస్థల ఏర్పాటు గతంలో గుర్రంగుట్టలో 252 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలతో పాటు పట్టాలు అందించామని ఆయన తెలిపారు. కస్తూర్బా పాఠశాలలు, రెసిడెన్షియల్ గురుకులాల ఏర్పాటు, హాస్టల్ భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై 'కథన భేరి' ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని జైపాల్ యాదవ్ విమర్శించారు. ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల పేరుతో ప్రజలను ఆకర్షించి, వాటిని అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనలో వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'కథన భేరి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని జైపాల్ యాదవ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు.

## పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**గండిపేట, సెప్టెంబర్ 01 లోకల్ గైడ్ :** రాజేంద్రనగర్, సర్కిల్ డివిజన్ 121 బండ్లగూడ జాగిర్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ శ్రీ పోచమ్మ తల్లి ఐదు వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ మేయర్ మహేందర్ గౌడ్, రాజు యాదవ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విజ్ఞాన మేళాలో పేట శిశుమందిర్ విద్యార్థుల ప్రతిభ




**నారాయణపేట సెప్టెంబర్ 1:**విద్యా భారతి ఆధ్వర్యం లో విజ్ఞాన గణిత సంస్కృ తి మేళా - 2026 లో శిశు మందిరాల రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ఆగస్టు 30,31, సెప్టెంబర్ 1న ముధోల్ లో జరిగింది. ఈ విజ్ఞాన గణిత సంస్కృతి మేళాలో నారాయణపేట శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు ప్రతిభ చాటారు. ఇందులో ప్రదర్శించఐడియాల్ విత్ క్లే విభాగంలో శివ ప్రకాష్ (మట్టి తో ఏనుగు బొమ్మను తయారు చేశారు). కిశోర వర్గ విభాగంలో నవీన్ (మట్టితో గుర్రం పై ఝాన్సీ లక్ష్మీబాయి బొమ్మను తయారు చేశారు). అందుకు వారి నైపుణ్యం చూసి మొదటి బహుమతి ప్రధానం చేశారు. ఈ ప్రదర్శనలకు గాను రాష్ట్రస్థాయిలో మూడు ప్రథమ బహుమతులు లభించాయి. విజ్ఞాన గణిత సంస్కృతి మేళా లో ప్రదర్శించగా, న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని ఉత్తమ ప్రదర్శనగా నిలిచాయి. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతో పాఠశాలప్రధానాచార్యులు, ఆచార్య బృందం, తల్లిదం డ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా పాఠశాల అధ్యక్షులు రతంగపాండురెడ్డి, ఉపాధ్యక్షులు గుడిపల్లి రాఘ వేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, భారతీయ సంస్కృతి-సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొం దించడానికి ఇలాంటి మేళాలు ఎంతో దోహదపడ తాయని అన్నారు. ఈ విధానాన్ని పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ శ్రీ సరస్వతీ విద్యాపీఠం అందిస్తూ ఉంటుందనితెలియజేశారు. రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రథమ స్థానం సాధించి న విద్యార్థులను అభినం దించారు గెలిచిన విద్యా ర్థులు మరల క్షేత్ర స్థాయి (సౌత్ జోన్ లెవెల్) అక్టోబర్ 2,3,4 తేదీలో గుడిలోవ విశాఖపట్నంలోజరుగోతాయని అందులో పాల్గొని గెలిచి పాఠశాల పేరు నిలబెట్టాలని తెలియ జేశారు.

ఫోటో రైట్ అప్: 7.ప్రథమ బహుమతి పొందిన శిశు మందిరం విద్యార్థి

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు:ఎస్పీ వినీత్



**నారాయణపేట సెప్టెంబర్ 1:**శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ30 పోలీస్ ఆక్ట్ సెప్టెంబర్ 30వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారు ల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమా లు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహా లు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమై న చర్యలు తప్పవని తెలి పారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలి పారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశా లను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబ డతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధ నలు తప్పనిసరిగా అంద రూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించా లన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

ఫోటో రైట్ అప్: 8.ఎస్పీ వినీత్

## వనమహోత్సవం, జలసిరి పనులు 100 శాతం పూర్తి చేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశం**




**సిద్దిపేట, సెప్టెంబర్ 1 (లోకల్ గైడ్):** వనమహోత్సవం, జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాల్లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జూమ్ సమావేశం ద్వారా ఆయా కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనమహోత్సవంలో జిల్లాకు నిర్దేశించిన 17.60 లక్షల మొక్కలకు గాను 14.63 లక్షల మొక్కలు నాటడం ద్వారా 83 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన మొక్కల నాటకం త్వరగా పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు చేపట్టాల్సిన పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఫాంపాండ్ల ఏర్పాటుకు రైతులను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్ల ఏర్పాటుకు గ్రామాల్లోని బోర్లను గుర్తించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ భవనాలను గుర్తించి రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేందుకు ఎస్టిమేట్లు సిద్ధం చేసి పనులు చేపట్టాలని ఏపీవోలను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో మొదటి విడతలో మంజూరైన వాటిలో రూఫ్ లెవల్‌కు చేరిన, చిన్నచిన్న పనులు మాత్రమే మిగిలిన ఇళ్లను ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేసి గృహప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కింగ్, గ్రౌండింగ్ ప్రారంభం కాని ఇళ్ల పనులను వెంటనే ప్రారంభించాలని, నిర్మాణాల్లో జాప్యం చేస్తున్న లబ్ధిదారులతో స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో మాట్లాడి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. రెండో విడతలో మంజూరైన లబ్ధిదారుల వివరాలపై గెజిటెడ్ అధికారి వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వీబీజీ రామ్‌జీ పథకంలో మంజూరైన అంగన్‌వాడీ, గ్రామపంచాయతీ, ఎస్‌హెచ్‌జీ భవనాల పనులు ప్రారంభం కాని చోట్ల గ్రామ సర్పంచ్, పాలకవర్గంతో సమావేశాలు నిర్వహించి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చేయూత పెన్షన్లకు సంబంధించి డెత్ మార్కింగ్, వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి క్లోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీఆర్డీఓ రమేష్, డీపీఓ రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ, హౌసింగ్ పీడీ భగవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల్లో వైరా నియోజకవర్గానికి అభివృద్ధి జోరు!...ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**గ్యారంటీల అమలుతో సంక్షేమం.. అన్ని రంగాల్లో ప్రగతి --- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



వైరా : లోకల్ గైడ్ న్యూస్, సెప్టెంబర్ 1: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల ప్రణాళికలో వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌తో పాటు సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ విమర్శలకు దిగుతోందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విమర్శించారు. బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆందోళనలకు సిద్ధమవుతోందని అన్నారు. వైరా నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ప్రగతిని వివరించాలని సూచించారు. వెయ్యి రోజుల పాలనలో వైరా నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అందించిన సహకారంతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## జవహర్ నవోదయ విద్యాలయాలలో ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

**కలెక్టర్ ప్రియాంక నారాయణపేట సెప్టెంబర్ 1:** 2027-28 విద్యా సంవ త్సరానికి జవహర్ నవోద య విద్యాలయాలలో 9వ, 11వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు లిటరల్ సెలెక్షన్ పరీక్ష -2027 నిర్వహించబడుతుందనీ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ మైందన్నారు. అర్హత కలి గిన విద్యార్థులు ఎటువంటి దరఖాస్తు రుసుము లేకుం డా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. https://cbseitms.nic.in/2026/nvsix_9ఆన్లైన్ దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ ఈ నెల 30 వరకు గడువు ఉందని తెలిపారు. ఎల్ ఈ ఎస్ టి-2027లో ఎంపికైన విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ, వట్టెం గ్రామం, నాగర్కర్నూల్ జిల్లాలోని విద్యాలయంలో చేరి విద్యను అభ్యసించడానికి అర్హులు అవుతారు. అర్హత, వయస్సు, విద్యార్హతలు, పరీక్ష విధానం ఇతర వివరాల కోసం సంబంధిత ప్రాస్పెక్టస్ను అధికారిక రిజిస్ట్రేషన్ పోర్టల్లో పరిశీ లించాలన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత గడువు లోగా ఆన్లైన్ దరఖాస్తును సమర్పించవలసిందిగ కోరారు.

## బీజేపీ కార్యాలయంపై దాడి కాంగ్రెస్ అసహన రాజకీ యాలకు నిదర్శనం

### బిజెపి రాష్ట్ర నాయకు లుబి.కొండయ్య



నారాయణపేట సెప్టెంబర్ 1:హైదరాబాద్ నాంపల్లి లోని బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు బి.కొండ య్య తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై బీజేపీ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పాల్సిన కాంగ్రెస్ ప్రభు త్వం, దాడులు చేయించ డం ద్వారా ప్రశ్నించే గొంతు ను అణిచివేయాలని చూస్తోంది.ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన ధోరణి.అని బి.కొండయ్య మండిపడ్డారు.అధికారంలో ఉన్న పార్టీకి చేతనైతే అభి వృద్ధి పనులు, ప్రజా సంక్షే మం, మెరుగైన పాలనతో ప్రజల ముందుకు రావాల ని.ప్రతిపక్ష పార్టీ కార్యాల యాలపై దాడులు చేయడం ద్వారా ప్రజల ప్రశ్నలకు సమాధానం దొరకదని అన్నారు.బీజేపీని భయపె ట్టాలని చూస్తే అది మీ భ్రమ మాత్రమే. బీజేపీ కార్యకర్త లు ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ఆపరు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వా న్ని ప్రశ్నిస్తూనేఉంటాం"అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చుకో వడానికి బీజేపీపై దాడుల కు పాల్పడటం సరికాదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించడం దాని హక్కు, ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలపై వెంటనే కేసు లు నమోదు చేసి, చట్టపర మైన చర్యలు తీసుకోవాల ని హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.దాడులు, బెదిరింపులు, రాజకీయ కక్ష సాధిం పులతో బీజేపీని అడ్డుకోలే రు. ప్రజల కోసం ప్రశ్నించే ప్రతి గొంతుకకు బీజేపీ అండగా ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలి... ప్రతిపక్షంపై దాడులపై కాదు" అని బి.కొండయ్యహెచ్చరించారు.ఫోటో రైట్ అప్:9.బి.కొండయ్య

## శిరీషపై హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ గొండ్వా వాసులు చేపట్టిన దీక్ష

### సంఘీభావం తెలపిన చర్లలో సీపీఎం, సీఐటీయూ, శ్రీ గణేష్ ఆటో యూనియన్ నాయకులు



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** హైదరాబాద్ తుక్కుగూడలో నర్సు ఊకె శిరీషపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ గొండ్వా వాసులు చేపట్టిన దీక్షకు చర్లలో సీపీఎం, సీఐటీయూ, శ్రీ గణేష్ ఆటో యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. చర్ల బస్టాండ్ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పాల్గొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా సమాజం మొత్తం ఐక్యంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై మహిళల భద్రత కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని, మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. భవిష్యత్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని, మహిళలపై హింసకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, శ్రీ గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు పామరు బాలాజీ, కార్యదర్శి కోడిరెక్కల నాగరాజు, ఉపాధ్యక్షులు బాలరాజుల సత్తిరాజు, చల్ల సతీష్, వేణు, తులసి మణికంత, వెంకటరావు, సీఐటీయూ--శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండల కమిటీ నాయకులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం రోడ్డుపై బైఠాయింపు.

- గత 15 రోజులుగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు
- పలుమార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోనీ వైనం.
- తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్
- సర్పంచ్ డౌన్ డౌన్' అంటూ రోడ్డుపై నిరసన



**లోకల్ గైడ్/తాండూర్:** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి తండాలో గత 15 రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం తండా ప్రజలు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. సుమారు గంటపాటు ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు.. 'సర్పంచ్ డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత 15 రోజులుగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. తాగునీటి కోసం దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. నీటి సమస్యను పలుమార్లు సర్పంచ్ ఆనంద్ నాయక్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని తండావాసులు కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెంటనే స్పందించి తమ తాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న మండల పరిషత్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను సర్దుమనించారు. ఒకటి, రెండు రోజుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆదివాసీ నర్సు శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

### చర్ల మండల బీజేపీ అధ్యక్షులు నూప రమేష్ డిమాండ్



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** తుక్కుగూడలో ఆదివాసీ నర్సు ఊకె శిరీష మృతి ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని చర్ల మండల బీజేపీ అధ్యక్షులు నూప రమేష్ డిమాండ్ చేశారు. నేరం రుజువైతే నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. ఉద్యోగాల కోసం ఇంటికి దూరంగా వెళ్లే మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, సంస్థల్లో పనిచేస్తున్న మహిళల భద్రతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక, న్యాయ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ బాబా పాహీం, జిల్లా కార్యవర్గ సభ్యులు గునురి రమణ, మండల ప్రధాన కార్యదర్శి బి. సందీప్, యువ మోర్చా అధ్యక్షులు పి. వినయ్, మండల కార్యదర్శులు ముత్తవరపు శ్రీనివాస్ చారి, విశ్వనాథ, కుప్పా మాధవరావు, ఇర్ప సుబ్బారావు, సుక్క శివ, సంతపూర్ సతీష్, యూక రాంబాబు, కే. శివ, సుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం.. అభివృద్ధే మా బాట

### 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రగతి పథంలో దూసుకెళ్తోంది: చర్ల కాంగ్రెస్ నేతలు



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్మీట్ నిర్వహించారు. టీపీసీసీ, డీసీసీ మరియు భద్రాచలం ఎమ్మెల్యే శ్రీ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయ్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ చీమలమర్రి మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2023 డిసెంబర్లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్యశ్రీ తదితర పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని నాయకులు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హత కలిగిన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. రైతుల సంక్షేమానికి రైతు భరోసా, పంటలకు బోనస్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తూ రైతు కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అర్హులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నియామక ప్రక్రియలను వేగవంతం చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 1000 రోజుల ప్రజా పాలన కేవలం రోజుల లెక్క కాదని, ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పుకు గుర్తు అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రతి పథకం వెనుక ఒక కుటుంబం, ప్రతి నిర్ణయం వెనుక ఒక భవిష్యత్తు, ప్రతి అడుగు వెనుక తెలంగాణ అభివృద్ధి లక్ష్యం ఉందన్నారు. ప్రజల నమ్మకమే కాంగ్రెస్ ప్రభుత్వానికి బలమని, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంకరాజు, కొసరాజా రాజ, పిలక వెంకటరమణ రెడ్డి, నూపా కృష్ణ, పాలం నవీన్, మేడబట్టిన వాసు, చీమకుర్తి సాయి చరణ్, చీంతురి రజనీకాంత్, గంగ రాజు సీతారాములు, మురళీధర్ నాయుడు, మహిళా కాంగ్రెస్ నాయకులు కట్టా అమ్మాజీ, స్వరూప, గిరిజా, సరోజినీ, వరలక్ష్మి తదితర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందే.

### జేఏసీ చైర్మన్ యశ్వంత్, కన్వీనర్ డా. రామారావు




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఉద్యోగస్తుల పట్ల శాపంగా మారిన సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి టిజీఈజేఏసీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ యశ్వంత్ కోరారు. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కొంగరకలాన్లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీ పి ఎస్ అనేది ఉద్యోగస్తుల పట్ల శాపంగా మారిందని, ఈ సిపిఎస్ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉద్యోగ జేఏసీ కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 10వ తేదీన "చలో హైదరాబాద్ " కార్యక్రమాన్నిచేపడుతున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగస్తులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లాటి జీ ఈ జే ఏ సీ కన్వీనర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ సీ పి ఎస్ అనేది చాలా ప్రమాధకరమైనదన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 మాసాల్లో సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు ఆ హామీని దాటవేయటం సరైంది కాదన్నారు. ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, నాలుగవ తరగతి ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి తమ సంపూర్ణ మద్దతును తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ శ్రీనేష్ కుమార్ నోరి, కో చైర్మన్లు గోపాల్, ప్రవీణ్, శాంతి శ్రీ, సుధాకర్,రాజేష్, బల్వంత్ రెడ్డి,వైస్ చైర్మన్లు నూతనకంటి వెంకట్, సైదమ్మ, రాకేష్, సెక్రెటరీలు , మాధవ్ , ఆనంద్, మహేష్, ప్రమీల,వెంకటప్ప,పాండు రంగారెడ్డి, కల్పన, జగన్నాథ్ శర్మ,అరుణ,గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## మహానేత డా..వైఎస్సార్ విగ్ర హావిష్కరణ మరియు వర్ధంతి కార్యక్రమము...

### రేపు ఉదయం 9:30 గంటలకు షాద్‌నగర్ ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట ఘనంగా నిర్వహణ

### తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి

### పిఎసిఎస్ చైర్మన్ కొందుర్గు - చౌదరి గూడ..



**లోకల్ గైడ్ న్యూస్ 01 కొందుర్గ్:** దివంగత మహా నేత మాజీ ముఖ్యమంత్రి, వర్యులు మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహావిష్కరణ మరియు వర్ధంతి కార్యక్రమాన్ని రేపు ఉదయం 9:30 గంటలకు షాద్‌నగర్ ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ అన్న గారి ఆధ్వర్యంలో ఆ మహానేత వైయస్సార్ గారి సేవలను స్మరిస్తూ వారి విగ్రహావిష్కరణ కార్యక్రమం మరియు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబడునని.

ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,పిఎసిఎస్ చైర్మన్లు,మాజీ జెడ్ పీ టి సి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు,మాజీ సర్పంచులు, పిఎసిఎస్ డైరెక్టర్లు,వార్డ్ మెంబర్లు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు,రైతులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, ఓ బి సి సెల్ సెల్, ఎస్సీ సెల్ సెల్, ఎస్ టి సెల్, మైనార్టీ సెల్, సేవాదళ్,కిసాన్ సెల్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం. చేయగలరని పి ఏ సి ఎస్ చైర్మన్ తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు..

## చేసిన సేవలు గుర్తుంటాయి... నాగురావు నామాజీ



**నారాయణపేట సెప్టెంబర్ 1:** ఉద్యోగులు తాము చేసిన సేవలు గుర్తుంటాయనీ అదే వారికి నిజమైన అభినందనలు అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యు లు నాగురావు నామాజీ అన్నారు.మంగళవారం నారాయణ పేట్ జిల్లా కేంద్రం లో పంచాయతి రాజ్ డిపార్ట్మెంట్ లో డి ఈ గా పని చేసి రిటైర్డ్ అయిన ధర్మరాజు పదవి విరమణ మహోత్సవం కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ విధినిర్వ హణలో ధర్మరాజు నిబద్ధత తో పనిచేసారనీ, పదవి కాలంలో ప్రభుత్వం చేపట్టిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమలని చక్కగా నిర్వహించడం జరిగిందన్నారు, రిటైర్డ్ అయిన తరువాత మంచి ఆరోగ్యం తో మిగిలిన జీవి తం కుటుంబం, సమాజం కోసం కేటాయించి సంతో షం గా ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు,బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్,దామర్ గిద్ద తండా సర్పంచ్ శరణ్య నాయక్ ,జాజాపూర్ మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి,దామర్ గిద్ద టి ఆర్ ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు నర్సింహా రెడ్డి, కాంట్రాకర్ శరణప్ప వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:10.ధర్మరాజు దంపతులను సన్మానించిన నాగురావు నామాజీ

## 63వ రోజు చేరిన లయన్స్ క్లబ్ 'అన్నదానం'



**నారాయణపేట, ఆగస్టు :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 63వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలోకొనసాగింది.శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ అన్నదా నాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్నిప్రారంబించారు.సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లా డుతూ సమా జంలో అవసరమైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు హమ్మేష్ చారి, గోపినాథ్,అనంత రావు, శేషు,మురళీధర్ ,వినోద్ ,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:11.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## కేరళ మోడల్ హైస్కూల్‌లో సోషల్ మీడియా అవగాహన ర్యాలీ






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (లోకల్ గైడ్) :** కేరళ మోడల్ హైస్కూల్ ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులు సోషల్ మీడియాను సాధ్యమైనంత వరకు దూరంగా ఉంచుకుని, చదువు మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సందేశమిస్తూ ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సోషల్ మీడియా వినియోగాన్ని పరిమితం చేసి, విలువైన సమయాన్ని చదువు, క్రీడలు ఇతర సృజనాత్మక కార్యక్రమాలకు వినియోగించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీ సిజు ఎస్. నాయర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి స్మితా ఎస్. నాయర్, ఉపాధ్యాయులు 200 మంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు సోషల్ మీడియా వల్ల కలిగే ప్రయోజనాలు, అనవసర వినియోగం వల్ల ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు.ఈ ర్యాలీ ద్వారా సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## ప్రజాధనానికి లెక్క చెప్పాలి.. పదవికి రాజీనామా చేయాలి

### భద్రాచలంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :** ప్రజలకు దూరంగా ఉంటున్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ప్రజాధనానికి లెక్క చెప్పి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సెంటర్, యూబీ రోడ్, నెహ్రూ మార్కెట్, జీసీసీ రోడ్డు మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. అనంతరం అక్కడ కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విఫలమైతే ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడే ప్రజలకు దూరంగా ఉంటే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఏమిటని ప్రశ్నించారు. సుమారు వెయ్యి రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమై ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నారని ఆరోపించారు. గత మూడు సంవత్సరాల్లో ప్రజల సొమ్ము నుంచి రూ.22.24 కోట్లకు పైగా మొత్తాన్ని తీసుకుంటూ ప్రజలకు ముఖం చూపించడం లేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ప్రజాధనానికి లెక్క చెప్పాలని, బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మండల కేంద్రాల్లో సైకిల్, మోటార్‌సైకిల్ ర్యాలీలు, జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు, అంబేద్కర్ చౌరస్తాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారని నాయకులు తెలిపారు. భద్రాచలంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల

### పెద్దపల్లి, జిల్లా ప్రతినిధి






**సెప్టెంబర్ 01 (లోకల్ గైడ్) :** తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.14,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ , సీ్స , స్ టీ జేఏసి ధర్మ సమాజ్ పార్టీ (డీస్పీ ) సంయుక్త ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారికి, ఎమ్మార్వో కి వినతిపత్రాలు అందజేశారు. పెండింగ్ బకాయిల కారణంగా పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో డీస్పీ జిల్లా అధ్యక్షుడు మాతంగి రేవంత్ మహారాజ్, జేఏసీ జిల్లా కో-కోఆర్డినేటర్ గరిగంటి కుమార్ ముదిరాజ్, కుమార్ పటేల్, అంజి గౌడ్, భాస్కర్ యాదవ్, కె. రమేష్, కె. అవినాష్, ఏ. శంకర్, ఏ. గోపి, రామ్ మూర్తి, ఎలమంద సంజీవ్ గౌడ్, తాళ్ల లక్ష్మణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్ల గోడు వినరా..

**లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలు పరిష్కరిం చాలి**

**రుసుములు, సర్వే పనులపై స్పష్టత ఇవ్వాలి.**

**అధికారులకు సంఘం వినతి**



**నారాయణపేట సెప్టెంబర్ 1:** నారాయణపేట జిల్లాలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఎదు ర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రెవెన్యూ లైసె న్స్‌డ్ సర్వేయర్ల అసోసియే షన్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళ వారం సంబంధిత అధికా రులకు సంఘం ప్రతినిధు లు వినతిపత్రం అందజే శారు.జిల్లాలో సుమారు 116 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఉన్నారని, రెవెన్యూ శాఖకు సంబం ధించిన భూ సర్వే పనుల్లో తాము కీలకంగా సేవలంది స్తున్నామని సంఘం ప్రతి నిధులు తెలిపారు. అయితే తమకు ఎదురవుతున్న పలు సమస్యలపై అధికారు లు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సర్వే పనులకు సంబంధిం చిన రుసుములు, విధి విధానాలపై స్పష్టత ఇవ్వాలని, లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలను ప్రభుత్వం, రెవెన్యూ శాఖ అధికారులు సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని సంఘం నాయకులు కోరా రు. సమస్యలు పరిష్కారం కాకపోతే సంఘం ఆధ్వ ర్యంలో తదుపరి కార్యాచ రణ చేపడతామని స్పష్టం చేశారు.సర్వేయర్ల సమ స్యలపై అధికార యంత్రాం గం స్పందించి తక్షణ పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.

ఫోటో రైట్ అప్:12.వినతి పత్రం ఇస్తున్న సర్వేయర్లు

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట సెప్టెంబర్ 1:** రోడ్డు భద్రతా నిబంధన లు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షితంగాప్రయాణించాలని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచిం చారు.మంగళవారం నారా యణపేట పట్టణంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో పోలీసులు ముమ్మ రంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదా రులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, డ్రైవిం గ్ సమయంలో మొబైల్ ఫోన్‌ఉపయోగించకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించా రు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసు కునే అవకాశం ఉందని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవిం చే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని, కారులో ప్రయాణిం చే వారు సీట్ బెల్ట్ ధరించా లని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, డ్రైవింగ్ సమ యంలో సెల్‌ఫోన్ వినియో గం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామనితెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచు కుని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఆయన కోరారు.

ఫోటో రైట్ అప్:13.వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

# చర్ల పీహెచ్‌సీలో ఆశా డే కార్యక్రమం

**సూచనలు చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్**



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** ప్రజలకు పోషకాహారం, నేత్రదానం, టీబీ, వ్యాధి నిరోధక టీకాలు, సీజనల్ వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆశా ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. మంగళవారం చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమాన్ని ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ.. పోషకాహార లోపం నివారణపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు తదితర సమతుల్య ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్లు అందుతాయని వివరించాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి సెప్టెంబర్ 5 వరకు నిర్వహిస్తున్న నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకు వచ్చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్షలు చేయించుకునేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. టీబీ మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ, డీఐఓ డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ప్రకారం అన్ని టీకాలను నిర్ణీత సమయంలో వేయించాలని సూచించారు. ఒక్క టీకా కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పోలియో వంటి వ్యాధుల నియంత్రణలో టీకాలు కీలకపాత్ర పోషించాయని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు సూచించాలని చెప్పారు. ప్రతి శుక్రవారం నిర్వహించే 'ఫ్రైడే డ్రై డే' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక,శారీరక ఉత్తేజాన్ని ఇస్తాయి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**




**నారాయణపేట సెప్టెంబర్ 1:** క్రీడలు మానసిక శారీరక ఉత్తేజాన్ని ఇస్తాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నారు.మంగళవారం పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నారాయణపేట క్రికెట్ అసోసియేషన్, పిఈటిల ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మాడ్రన్ హైస్కూల్ ,వైదిక పాఠశాల మధ్య బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, జిల్లా క్రీడా అధికారి వెంకటేష్ టాస్ వేసి ప్రారంభించారు. హోరాహోరిగా జరిగిన ఈ మ్యాచ్లో మాడ్రన్ హై స్కూల్ జట్టు విన్నర్ గా ,వైదిక పాఠశాల జట్టు రన్నర్ గా నిలిచింది. ఇరుజట్లకు ముఖ్య అతిథులు జిల్లా జూనియర్ కళాశాల విద్యాశాఖ అధికారి సుదర్శన్ రావు తో పాటు శ్రీ సాయి స్కూల్ వ్యవ స్థాపకులు డాక్టర్ పి నరసింహ రెడ్డి జ్ఞాపకార్థంగా వారి సతీమణి పి లలిత బహుమతులను అందజే శారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల విద్యాధికారి సుదర్శన్ రావు మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొన్నటువంటి క్రీడాకారులందరికీ అభినం దనలు తెలిపారు. క్రికెట్ లో రాష్ట్ర స్థాయిలో రాణించి నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావా లని తెలిపారు. ఆటలలో గెలుపోటములు సమానం గా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించా రు. ఓడిన జట్టు గెలుపు కోసం కృషి చేయాలని అదేవిధంగా గెలిచిన జట్టు ఇంకా పై స్థాయిలో రాణిం చుటకు ప్రయత్నం చేయాల ని అన్నారు. ప్రతి సంవత్స రము జాతీయ క్రీడా దినో త్సవం సందర్భంగా ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న పిడి రమణను, క్రికెట్ కోచ్ ను, ఎంపైర్లను, పోటీలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నహీమ్, ఖాదీర్, రమణ, హెచ్. నర్సింహా, ఖాదర్, అజయ్, తాజ్, ప్రవీణ్ జహీర్ ఆకాష్ ఆనంద్ అక్తర్ పాషా క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:14.విజేతలకు బహుమతి ఇచ్చిన అతిథులు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (లోకల్ గైడ్) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాసాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-09-2026 నుండి 01-10-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే సౌండ్స్, డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు,రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గమనించామని పేర్కొన్నారు. అయితే, కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.మైక్ సెట్ వినియోగానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు కూడా 01-09-2026 నుండి 01-10-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్--2016లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(ఏ) నుండి (ఫ ), సెక్షన్ 22(2)(ఏ), (బి ), సెక్షన్ 22(3), సిటీ పోలీస్ యాక్ట్, 1348 నం. ఐస్ ఫసలీ, సెక్షన్ 30, పోలీస్ యాక్ట్--1861 ప్రకారం 01-09-2026 ఉదయం 6.00 గంటల నుండి 01-10-2026 ఉదయం 6.00 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కాలంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా సంబంధిత పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, ఒత్తిడి చేయడం లేదా బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# రేషన్ బియ్యంలో మట్టిరవ్వలు.

**లబ్ధిదారుల అసంతృప్తి.. చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి**



**లోకల్ గైడ్/తాండూర్:** పెద్దేముల్ మండల కేంద్రంలోని ఓ రేషన్ షాపులో పంపిణీ చేస్తున్న బియ్యంలో మట్టి రవ్వలు కనిపిస్తుండడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం ఒకేసారి పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే లబ్ధిదారులకు అందుతున్న బియ్యంలో మట్టి, రవ్వలు అధికంగా ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బియ్యం నాణ్యత సరిగా లేకపోవడంతో వంటకు ఉపయోగించుకునే పరిస్థితి లేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం నాణ్యమైనదిగా ఉండాల్సి ఉండగా, మట్టి, రవ్వలు కలిసిన బియ్యం పంపిణీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రేషన్ బియ్యం నాణ్యతను పరిశీలించాలని, నాసిరకం బియ్యం పంపిణీపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఘనంగా జల మహోత్సవం

**మిషన్ భగీరథ నీరు శ్రేష్టమైనది**

**మిషన్ భగీరథ ఏఈ అభిషేక్**



**మోమిన్ పేట్, లోకల్ గైడ్ : వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మిషన్ భగీరథ నీరు శ్రేష్టమైనది అని మిషన్ భగీరథ ఏఈ అభిషేక్ అన్నారు. జల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారంమండల పరిధిలోనిదుర్గం చెరువు గ్రామంలో గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జలం మహోత్సవం నిర్వహించారు. మిషన్ భగీరథ త్రాగునీటి ట్యాంకు దగ్గర కొబ్బరికాయ కొట్టి జల మహోత్సవం ప్రారంభించారు ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఏఈ అభిషేక్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు చాలా శ్రేష్టమైనది అని ప్రజలందరూ త్రాగునీరుగా మిషన్ భగీరథ నీరు ఉపయోగించాలని అన్నారు బావి నీరు బోర్ నీరు ఫిల్టర్ నీళ్లకు తేడా ఎలా ఉంటాయ.న్ని ఆడి గి తెలుసుకొని వివరించారు మిషన్ భగీరథ నీరు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు మిషన్ భగీరథ నీళ్లు చాలా శ్రేష్టమైనవి అన్న రు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ ఉపసర్పంచ్ సరియాబి వార్డ్ సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మి మిషన్ భగీరథ సిబ్బంది మోహన్ గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎస్సీ, ఎస్టీ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా







**అదిలాబాద్ లోకల్ గాడ్ సెప్టెంబరు 1 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పర్యవేక్షణ, సమీక్ష కమిటీ సమావేశానికి ఆయన ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు, వారి హక్కులను కాపాడేందుకు చట్టపరంగా తగిన రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన వివిధ కేసులు, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమీక్షించారు. ముఖ్యంగా అత్యాచార కేసులలో బాధితులకు అందాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు పునరావాసం కల్పించడంతోపాటు, వారిలో ధైర్యం నింపేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. చట్టపరంగా ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన దర్యాప్తు చేపట్టి, నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రూ, ఎస్.రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, ఎస్సీ సంక్షేమ అధికారి సునీతకుమారి, ఈడి మనోహర్, ఇతర శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శిరీష హత్యపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి

**నిందితులకు కఠిన శిక్ష.. బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం, ఉద్యోగం, 5 ఎకరాల భూమి ఇవ్వాలి: పొలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్**



**కారేపల్లి ( సింగరేణి ) : లోకల్ గైడ్ న్యూస్, సెప్టెంబర్ 1:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన ఆదివాసి యువతి ఊకే శిరీషపై జరిగిన అత్యాచారం, అనంతరం జరిగిన హత్య ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ విచారణ జరిపించాలని పొలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్ డిమాండ్ చేశారు. ఆదివాసి యువతి దారుణ హత్య రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శిరీష మృతి ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి రాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. అందువల్ల హైకోర్టు సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాతంగా న్యాయ విచారణ జరిపించి, అసలు నిజాలను ప్రజల ముందుంచాలని కోరారు. దళిత, గిరిజన మహిళలపై అత్యాచారాలు, హత్యలు, వేధింపులు పెరుగుతుండటం ఆందోళనకరమన్నారు. రాజ్యాంగం హక్కులు కల్పించినప్పటికీ వారి ప్రాణాలు, గౌరవం, భద్రతకు పూర్తి రక్షణ లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులపై దాడుల అనంతరం కేసులను బలహీనపరిచే ప్రయత్నాలు, రాజకీయ ఒత్తిళ్లు, రాజీలకు తావులేకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. శిరీషపై దారుణానికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి, వేగవంతమైన విచారణ పూర్తి చేసి చట్టప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలని భద్రునాయక్ డిమాండ్ చేశారు. నేరస్థులను కాపాడేందుకు ప్రయత్నించే రాజకీయ నాయకుడు లేదా ఎంతటి ప్రభావశీలుడైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదు ఎకరాల సాగుభూమి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి అండగా నిలవాలని భద్రునాయక్ కోరారు. శిరీష కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# పేట జిల్లా ఆస్పత్రి ఘటనలపై విచారణ



**నారాయణపేట సెప్టెంబర్ 1:**నారాయణపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వరుసగా జరుగుతున్న మృతి ఘట నలపై తక్షణ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాల ను వెలికితీసేందుకు హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రి నుంచి ప్రత్యేక వైద్యుల బృందాన్ని నారా యణపేటకు పంపించింది. విచారణ బృందంలో డాక్టర్ బాబురావు -- పీడియాట్రిక్ సర్జన్, డాక్టర్ కవిత -- పీడియాట్రిక్ ప్రొఫెసర్ ఉన్నారు. వీరిద్దరూ నిలోఫ ర్ ఆసుపత్రి, హైదరాబాద్‌కు చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులు ఉన్నారు. నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కె. సంపత్ కుమార్ సింగ్, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణుల, సమక్షంలో హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి చెందిన ప్రత్యేక వైద్యుల బృందం విచారణ చేపట్టింది.ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సకు సంబంధించిన వివరాలు, మృతి ఘటన లకు దారితీసిన పరిస్థితు లను ప్రత్యేక వైద్యుల బృందం సమగ్రంగా పరిశీ లించింది. అనంతరం విచారణ నివేదికను ప్రభు త్వానికిసమర్పించనున్నారు.ప్రత్యేక వైద్యుల బృందం సమర్పించే నివేదిక ఆధా రంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది.

ఫోటో రైట్ అప్:15.విచారణ జరుపుతున్న నిలోఫర్ వైద్య బృందం

# ఉద్యమకారులకు సీఎం భరోసా.

**సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఉద్యమకారుల పాలాభిషేకం.**



**లోకల్ గైడ్/తాండూర్:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తాండూరు ఉద్యమకారుల ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు జిలాని, సంజయ్ గౌడ్, ప్రకాష్, పలువురు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ భవిష్యత్తు, జీవితాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించేందుకు మాజీ ఎంపీ కేశవరావు అధ్యక్షతన కేకే కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యటించి తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణాలు కోల్పోయినవారు, జైళ్లకు వెళ్లినవారు, ధర్నాలు, సకల జనుల సమ్మెలో పాల్గొన్న ఉద్యమకారుల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.కేకే కమిటీ సమర్పించిన నివేదికపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్‌తో పాటు గుర్తింపు, గౌరవం కల్పించే అంశాలపై సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తాండూరులో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు వారికి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోని బాయి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంజయ్ గౌడ్, ఉద్యమకారుల సంఘం కోఆర్డినేటర్, న్యాయవాది జిలాని, జిల్లా ఉపాధ్యక్షుడు జి. ప్రకాష్ గౌడ్‌తో పాటు ఉద్యమకారులు అశోక్, మోయిస్ బేగ్, వెంకటయ్య, ధనరాజ్, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా భారీ ధర్నా.

**- నేడు తాండూర్ చౌరస్తాలో 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన.**

**- మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్**



**లోకల్ గైడ్/తాండూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమా శంకర్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్‌లో నేడు భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. తాండూర్ చౌరస్తాలో 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు పైలట్ రోహిత్‌రెడ్డి నివాసం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ధర్నాలో తాండూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమా శంకర్ విజ్ఞప్తి చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# ఉద్యమకారులకు సీఎం భరోసా.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఉద్యమకారుల పాలాభిషేకం.



**లోకల్ గైడ్/తాండూర్:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తాండూరు ఉద్యమకారుల ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు జిలాని, సంజయ్ గౌడ్, ప్రకాష్, పలువురు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ భవిష్యత్తు, జీవితాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించేందుకు మాజీ ఎంపీ కేశవరావు అధ్యక్షతన కేకే కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యటించి తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణాలు కోల్పోయినవారు, జైళ్లకు వెళ్లినవారు, ధర్నాలు, సకల జనుల సమ్మెలో పాల్గొన్న ఉద్యమకారుల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. కేకే కమిటీ సమర్పించిన నివేదికపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్‌తో పాటు గుర్తింపు, గౌరవం కల్పించే అంశాలపై సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తాండూరులో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు వారికి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోని బాయి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంజయ్ గౌడ్, ఉద్యమకారుల సంఘం కోఆర్డినేటర్, న్యాయవాది జిలాని, జిల్లా ఉపాధ్యక్షుడు జి. ప్రకాష్ గౌడ్‌తో పాటు ఉద్యమకారులు అశోక్, మోయిస్ బేగ్, వెంకటయ్య, ధనరాజ్, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల నటింట ముంచటానికి సింగరేణి కంకణం కట్టుకుంది...

సింగరేణికి కౌంటర్ దాఖలుకు 3 వారాల గడువు

రైతుల భూముల పరిరక్షణకు హైకోర్టులో న్యాయపోరాటం



**మంథని,సెప్టెంబర్,01(లోకల్ గైడ్ ) :** మంథని: పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన రైతుల భూముల అంశంపై తెలంగాణ హైకోర్టులో దాఖలైన ఔా.చీశీ.3265/2024 ఈరోజు గౌరవనీయ శ్రీ కె శరత్ గారి ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. మాజీ జడ్పీటీసీ బోగె సరోజన రాజనర్సు తదితర ఐదుగురు రైతులు ఈ పిటిషన్‌లో పిటిషనర్లుగా ఉన్నారు.రైతుల భూములను చట్టబద్ధమైన భూసేకరణ ప్రక్రియను పాటించకుండా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలైంది. గుంజపడుగు గ్రామంలోని 651 సర్వే నంబర్లలోని భూమి సంబంధించి రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఇట్టి సర్వే నంబర్లు సింగరేణి సంస్థ వారు మ్యాగ్జిన్ (పేలుడు పదార్థాల తయారీ కేంద్రం) నిర్మించినారు. ఈ కట్టడాన్ని సవాలు చేస్తూ రైతులు కోర్టులో పిటిషన్ వేయడం జరిగింది.ఈరోజు విచారణ సందర్భంగా సింగరేణి సంస్థ తరఫున కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా హైకోర్టు సూచించి, కౌంటర్ దాఖలుకు మూడు వారాల సమయం ఇచ్చింది.రైతుల తరఫున హైకోర్టు న్యాయవాది బుద్దార్తి నవీన్ మాట్లాడుతూ, “రైతుల హక్కులను కాపాడేందుకు భూసేకరణలో చట్టపరమైన విధానాలు పాటిస్తూ రైతులకు న్యాయం జరిగేలా న్యాయపోరాటం కొనసాగిస్తాం” అన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి


ఎస్సై, కానిస్టేబుల్, ఎఫ్‌బీఓ, జీపీవో ఉద్యోగాల కోసం 100 రోజుల ఉచిత కోచింగ్

టీఆర్పీ జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ యాదవ్




**పెద్దపల్లి,, సెప్టెంబర్ 01: (లోకల్ గైడ్ ) :** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎస్సై, కానిస్టేబుల్, ఎఫ్‌బీఓ, జీపీవో తదితర ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మెరుగు చందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో 100 రోజుల ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు వాట్సాప్ గ్రూపులో చేరి తమ పూర్తి వివరాలను పంపించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం 9700577556 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సతీష్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రటరీ కాంపెల్లి స్వామి, జిల్లా సెక్రటరీ కుమ్మరి పరమేష్, పెద్దపల్లి మండల అధ్యక్షులు వెంగల కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల ప్రశాంత్, గోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి సర్కిల్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు




**గండిపేట, సెప్టెంబర్ 01 లోకల్ గైడ్:** నార్సింగి సర్కిల్ పరిధిలోని పుప్పాలగూడ, నెమలి నగర్, నేక్నంపూర్, అల్కాపూర్, కాలనీలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నాలుగు అక్రమ భవనాలను మంగళవారం నాడు నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తున్న ఈ నిర్మాణాలపై ప్రకారం నార్సింగి సర్కిల్ కమిషనర్ జి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీబీ ప్రసిద్ధ, టిపిఓ రమేష్ ,ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో భారీ కూల్చివేతలు చేపట్టారు. కట్టడాలు చేపట్టినా సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ జి.లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.




# కాంగ్రెస్ హామీల వైఫల్యంపై బీఆర్ఎస్ వారం రోజుల పోరుబాట

సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు వివిధ నిరసన కార్యక్రమాలు

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి, సెప్టెంబర్, 01(లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి జిల్లా: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్నప్పటికీ ఆరు గ్యారెంటీలతో పాటు రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శిస్తూ బీఆర్ఎస్ పార్టీ వారం రోజుల పాటు పోరుబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని ఆరోపించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రజల తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి బీఆర్ఎస్ పార్టీ వరుస నిరసన కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సెప్టెంబర్ 2న భారీ ధర్నాలు ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ సెప్టెంబర్ 2న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలను పెద్ద సంఖ్యలో సమీకరించి ప్రభుత్వ తీరును ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతు సమస్యలపై సదస్సులుసెప్టెంబర్ 3న మండల కేంద్రాల్లో రైతు సదస్సులు నిర్వహించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. రైతులకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు తీరుపై ఈ సదస్సుల్లో చర్చించనున్నట్లు వెల్లడించారు. మహిళలు, వికలాంగులతో ప్రత్యేక కార్యక్రమాలుసెప్టెంబర్ 4న మహిళలు, వికలాంగులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా వర్గాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితిపై కార్యక్రమాలు నిర్వహించి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.విద్యార్థులు, యువతతో ర్యాలీలు సెప్టెంబర్ 5న విద్యార్థులు, యువతతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సమస్యలపై యువత గొంతుకను ప్రభుత్వానికి వినిపించనున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ, పట్టణ సమస్యలపై నిరసనలు సెప్టెంబర్ 6న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు చెప్పారు. ప్రజావాణిలో వినతిపత్రాలు సెప్టెంబర్ 7న ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలు సమర్పించి ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ప్రెస్‌మీట్‌సెప్టెంబర్ 8న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్‌మీట్ నిర్వహించి వారం రోజుల పాటు చేపట్టిన పోరుబాట కార్యక్రమాల వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. అదే రోజు అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి సామాజిక న్యాయం కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు సంఘీభావం సెప్టెంబర్ 10న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించే నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ సంఘీభావం ప్రకటించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు, ఎన్నికల సమయంలో ఇచ్చి అమలు చేయని హామీలపై ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడమే ఈ వారం రోజుల పోరుబాట కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆర్అండ్‌బీ పనులను మార్చి నాటికి పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

అన్ని మండలాల్లో జరుగుతున్న

రహదారి పనులను వేగవంతం చేయాలి

పనుల నాణ్యతలో రాజీ లేకుండా

నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

ఆర్అండ్‌బీ పనుల పురోగతిపై ఏఈలు,

డీఈలతో సమీక్షించిన కలెక్టర్




**పెద్దపల్లి, సెప్టెంబర్-01:(లోకల్ గైడ్ ) :** జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వచ్చే మార్చి నెలలోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆర్అండ్‌బీ శాఖ పనులపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో జరుగుతున్న రహదారులు, భవనాలు, ఇతర ఆర్అండ్‌బీ పనుల పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. పనులు ప్రారంభం కానివి, వివిధ దశల్లో ఉన్నవి, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో చేపడుతున్న అన్ని ఆర్అండ్‌బీ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడ వద్దని అధికారులను ఆదేశించారు.నిబంధనల ప్రకారం పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, పనుల పురోగతి, నాణ్యత, బిల్లుల చెల్లింపులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి పనికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలంలో చేపడుతున్న ఆర్అండ్‌బీ పనులకు సంబంధించి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతతో కూడిన రహదారులు, భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఈ ఈ భావ్ సింగ్,ఏఈలు, డీఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధకులకు శిక్షణ అందించడమే కాకుండా నాయకులను తీర్చిదిద్దే సంస్థగా నార్మ్ అభివృద్ధి చెందాలి

-పద్మభూషణ్, మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్ ఎస్. పరోడా.

ఘనంగా నార్మ్ 51వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు






రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): జాతీయ వ్యవసాయ పరిశోధనా నిర్వహణ పరిస్థితుల్లో సంస్థాగత భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, పరిశోధకుల నుంచి నాయకత్వ స్థాయికి మార్పును ప్రోత్సహించడం అత్యవసరమని అని పద్మభూషణ్, మాజీ డైరెక్టర్ జనరల్ ఆర్ ఎస్. పరోడా అన్నారు. ఐ సీ ఏ ఆర్ నార్మ్ 51వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డా. కె. వి. రామన్ స్మారక ఉపన్యాసాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిశోధకులకు శిక్షణ అందించే సంస్థగా మాత్రమే పరిమితం కాకుండా నాయకులను తీర్చిదిద్దే సంస్థగా నార్మ్ పరివర్తనం చెందాల్సిన అవసరముందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, వ్యవస్థల సమగ్ర ఆలోచనా విధానం అలాగే సంస్థలో నిరంతర అంతర్గత పరివర్తనకు బలమైన సంస్కృతిని పెంపొందించడం అత్యంత కీలకమన్నారు. సుస్థిరమైన, అర్థవంతమైన మార్పు సంస్థ నుండే ప్రారంభం కావాలని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో నార్మ్ అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికలో ఐదు కీలక అంశాలను ఆయన సూచించారు:1. వ్యవసాయ నాయకత్వ అభివృద్ధి -- కేడర్ సమీక్షతో పాటు నిర్వహణ నిపుణులను నియమించడం; 2. ఐ సీ ఏ ఆర్ ఫోర్‌సైట్ సెంటర్ ఏర్పాటు -- అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని భవిష్యత్ దృక్పథ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం. 3. ఆవిష్కరణలను విస్తరించడం -- ఆలోచనల నుంచి ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ , మేధో సంపత్తి హక్కుల దిశగా ఆవిష్కరణలను తీసుకెళ్లడం; 4. బాధ్యతాయుత డిజిటల్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం; 5. వ్యవసాయ శాస్త్రం ప్రభావ అంచనాను బలోపేతం చేయడం. ఈ ప్రాధాన్యతా అంశాలు సమాజానికి నార్మ్ అందించే సేవలను మరింత విస్తరించడంతో పాటు వ్యవసాయ నాయకత్వం, సామర్థ్య అభివృద్ధిలో ప్రముఖ సంస్థగా దాని పాత్రను మరింత బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. డా. మాంగి లాల్ జాట్, కార్యదర్శి, ఐ సీ ఏ ఆర్ డైరెక్టర్ జనరల్ సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ పరిజ్ఞానం, నిర్వహణ సామర్థ్యాలతో కూడిన మానవ వనరులను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఇందుకోసం మానవ వనరుల అభివృద్ధిలో వ్యూహాత్మక పెట్టుబడులు అవసరమని ఆయన అన్నారు. అకాడమీ 50 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ ఇప్పటివరకు సాధించిన ప్రభావాన్ని సమగ్రంగా అంచనా వేయాలన్నారు. పాఠ్యాంశాలను క్రమం తప్పకుండా సమీక్షించి అవసరాలకు అనుగుణంగా సవరించడం ద్వారా పరిశ్రమ అవసరాలకు సిద్ధంగా ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులను అభివృద్ధి చేయాలని డా. జాట్ అన్నారు. విస్తృత సంస్థాగత వినియోగం కోసం సమగ్ర శిక్షణ నిపుణుల డేటాబేస్‌లను రూపొందించాలని ఆయన సూచించారు. ఐ సీ ఏ ఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (విద్య) డా. యశ్‌పాల్ సింగ్ మాలిక్ ఆన్‌లైన్‌లో పాల్గొని ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు డిజిటల్ ఆధారిత అభ్యాస వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న, సమకాలీన అంశాలపై అకాడమీ చేస్తున్న కృషిని అభినందించారు. వ్యవసాయ పారిశ్రామికవేత్తల అభివృద్ధి” అనే ఇతివృత్తానికి అనుగుణంగా అకాడమీ 50 ఏళ్ల ప్రస్థానం, ప్రధాన విజయాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను నార్మ్ డైరెక్టర్ డా. ఆర్. ఎం. సుందరం వివరించారు. నార్మ్ జాయింట్ డైరెక్టర్ డా. గోపాల్ లాల్ సభకు స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో నిర్వాహక కార్యదర్శి ఆర్ ఎస్ ఎం విభాగాధిపతి డా. వి. రామసుబ్రమణియన్,మాజీ డైరెక్టర్లు మరియు జాయింట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** సాంప్రదాయ పంటలకు భిన్నంగా వాణిజ్య ఉద్యాన పంటల సాగువైపు రైతులు మొగ్గు చూపాలని, ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి గుడిమల్ల సందీప్ కుమార్ సూచించారు. మంగళవారం బేల మండలం మంగ్రూల్ గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమగ్ర ఉద్యాన మిషన్‌లో భాగంగా మామిడి, జామ, నిమ్మ, సీతాఫలం, అంజీర్, పసుపు తదితర పంటల సాగుకు, అలాగే బిందు సేద్య పరికరాలకు ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొనే రైతులు ప్లాస్టిక్ మల్చింగ్, కూరగాయలు, పూల తోటల సాగు ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. అనంతరం మంగ్రూల్‌లోని పామాయిల్ తోటను పరిశీలించి రైతులకు సాగుపై సూచనలు చేశారు. సుమారు 40 సంవత్సరాల పాటు ఆదాయం అందించే పామాయిల్ సాగు వైపు రైతులు ముందుకు రావాలని కోరారు.చాంద్‌పల్లి గ్రామంలో జాతీయ వెదురు పథకం కింద ఎంపికైన రైతులకు నాణ్యమైన హైబ్రిడ్ వెదురు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం పసుపు, మునగ, వంగ, టమాటా, మిర్చి పంటలను పరిశీలించి సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి అలేఖ్య, ఉద్యాన శాస్త్రవేత్త మల్లేష్, మండల వ్యవసాయ అధికారి సాయి తేజ, సీపీఎఫ్ స్వచ్ఛంద సంస్థ అధికారి సత్యనారాయణ, సిబ్బంది మంగేష్, పూజ, రైతులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ఎస్సీ, ఎస్టీ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పర్యవేక్షణ, సమీక్ష కమిటీ సమావేశానికి ఆయన ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు, వారి హక్కులను కాపాడేందుకు చట్టపరంగా తగిన రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన వివిధ కేసులు, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమీక్షించారు. ముఖ్యంగా అత్యాచార కేసులలో బాధితులకు అందాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు పునరావాసం కల్పించడంతోపాటు, వారిలో ధైర్యం నింపేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. చట్టపరంగా ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన దర్యాప్తు చేపట్టి, నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రా, ఎస్.రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, ఎస్సీ సంక్షేమ అధికారి సునీతకుమారి, ఈడి మనోహర్, ఇతర శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల ఎల్ఓసీ చెక్కు అందజేసిన శ్రీహరి రావు



**నిర్మల్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** మామడ మండలం పొన్కల్ గ్రామానికి చెందిన నర్సయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అవసరమవడంతో ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరిరావును సంప్రదించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఆ చెక్కును మంగళవారం నర్సయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగన్న, అనంతపేట్ సర్పంచ్ తిరుమల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి: శ్రీహరి రావు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 1 :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా తొలగిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు కోరారు. మంగళవారం సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలకు ఆయన హాజరై మాట్లాడారు. ముసాయిదా జాబితాలో పేర్లు, వివరాల్లో తప్పులు ఉన్నా, ఇతర సమస్యలు ఉన్నా సంబంధిత ఆధారాలతో అధికారులను సంప్రదించి సరిచేసుకోవచ్చని తెలిపారు. ఓటర్లెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజలకు అందుబాటులో ఉండి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్వోల ద్వారా నోటీసులు అందుకుంటున్న ఓటర్లకు అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సరైన సమాచారం లేకపోతే అర్హులైన వారి ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డు లను లబ్ధిదారులకు అందించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద



పెనుబల్లి: లోకల్ గైడ్:బంజర్ ప్రభుత్వ పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డు లను లబ్ధిదారులకు అందించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ... ఈ కార్యక్రమం లో , రెవిన్యూ అధికారులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వర రావు, బుక్కా కృష్ణవేణి, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, ఖఎఎ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతా రామారావు, చీకటి రామారావు, చిన్న స్వామి,కరీముల్లా మరియు పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, అంబఱ నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు...

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి




ఖమ్మం: లోకల్ గైడ్: సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, గరిష్ఠ సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ డా. జి.వి. మహేష్ నాథ్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో ఖమ్మం యూనిట్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షిదారులను లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మనస, ఖమ్మం యూనిట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# రోగుల సహాయకులకు అండగా 'చేయూత'..

బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో భారీ అన్నదాన కార్యక్రమం

పేద రోగులు, సహాయకుల ఆకలి తీర్చడమే లక్ష్యం.. వారానికి ఒకసారి అన్నదానం నిర్వహించేందుకు కృషి: సుధారాణి





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న నిరుపేద రోగులకు, వారిని ఆస్పత్రులకు తీసుకొచ్చే కుటుంబ సభ్యులు, సహాయకులకు అండగా నిలుస్తూ 'చేయూత వెల్ఫేర్ సొసైటీ' మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. వైద్యం కోసం సుదూర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే పేద రోగులు, వారి సహాయకులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఉచిత భోజనం అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు, జాతీయ యువజన అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్ట్ కె. సుధారాణి, ఉపాధ్యక్షురాలు మిద్దెల శాంతి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన పేద రోగులు, వారి సహాయకులకు సొసైటీ సభ్యులు స్వయంగా భోజనాలను వడ్డించి ఆప్యాయతను చాటుకున్నారు. మూడు నెలలుగా నిరంతర సేవచేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. క్యాన్సర్ చికిత్స కోసం తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే అనేకమంది పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు వైద్య ఖర్చులతో పాటు భోజనం, వసతి వంటి అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఆస్పత్రి వద్ద రోగుల వెంట ఉండే సహాయకులు గంటల తరబడి భోజనం కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను గమనించిన అనంతరం ఉచిత భోజన వితరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సొసైటీ అధ్యక్షురాలు సుధారాణి తెలిపారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా వారికి కొంతైనా ఊరట కల్పించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. చేయూతనిస్తే.. వారానికి ఒకసారి అన్నదానంఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ, గత మూడు నెలలుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. పేద రోగులు, వారి సహాయకుల నుంచి వస్తున్న ఆదరణ తమకు మరింతస్ఫూర్తినిస్తోందన్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలనే సంకల్పంతో ఉన్నామని, దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి 'చేయూత'తో చేతులు కలిపితే వారానికి ఒకసారి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమాజంలో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆకలి తీర్చడమే మహా సేవచేయూత వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. వైద్య చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చే పేదలకు వైద్యం అందించడంతో పాటు వారి సహాయకులకు కనీస అవసరమైన ఆహారం అందించడం ద్వారా మానవతా విలువలను చాటుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని నిర్ణయించుకున్నామని, ముఖ్యంగా గాంధీ, నిలోఫర్ ఆస్పత్రుల ప్రాంగణాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారికి ఆహారం, సహాయం అందిస్తూ చేయూత వెల్ఫేర్ సొసైటీ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపిన రోగుల సహాయకులుబసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల రోగుల సహాయకులు హర్షం వ్యక్తం చేశారు. వైద్య చికిత్స కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమకు ఉచితంగా భోజనం అందించడం ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని తెలిపారు. ఆప్యాయంగా భోజనం వడ్డించిన చేయూత వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు పలువురు రోగుల సహాయకులు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఆకలి తీర్చే అన్నదానం.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే మానవత్వం.. 'చేయూత' వెల్ఫేర్ సొసైటీ సేవా కార్యక్రమాలకు ఇదే స్ఫూర్తిగా నిలుస్తోంది.

# పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

సంఘటితంగా ముందుకు సాగితేనే హక్కులు, అవకాశాలు సాధ్యం:

ప్రభుత్వ విప్ డా. రామచంద్రు నాయక్



**లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 1 :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో పద్మశాలి సమాజం సామాజిక, ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగినప్పుడే హక్కులు, అవకాశాలను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న, మండల అధ్యక్షుడు బత్తుల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల యాకయ్య ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డా. రామచంద్రు నాయక్‌కు పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న పద్మశాలి కుటుంబాల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని సమస్యలను సంఘటితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలి యువత విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పద్మశాలి సంఘం మరింత బలోపేతం కావడానికి నాయకులు, సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.

భావోద్వేగానికి గురైన జిల్లా అధ్యక్షుడు

సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న గతంలో వివిధ రాష్ట్రాల్లో సంఘం కోసం పనిచేసిన రోజులను గుర్తుచేసుకుంటూ మాట్లాడిన సమయంలో ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. సమాజం కోసం తాను చేసిన సేవలు, ఎదుర్కొన్న అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆయన భావోద్వేగానికి లోనవడం సమావేశంలో ప్రత్యేకంగా నిలిచింది. జిల్లా పద్మశాలి సంఘం జనరల్ బాడీ సమావేశంలో సంఘం నాయకులు, ప్రతినిధులు, పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం భవిష్యత్ కార్యాచరణ, సామాజిక అభివృద్ధి, సభ్యుల సమస్యలు, చేనేత రంగానికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంతు పురుషోత్తం జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు కొండబత్తిని జగదీశ్వర్ ప్రముఖ సైకియాట్రిస్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ పరికిపండ్ల అశోక్ కుమార్ కోప జిల్లా అధ్యక్షులు ప్రముఖ వైద్యులు కూరపాటి రమేష్ పట్టాభి లక్ష్మణ్ చలిమల్ల నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కాముని.కుమారస్వామి డోర్నకల్ మండలం అధ్యక్షులు నాద శ్రీనివాస్ మరిపెడ మండల అధ్యక్షులు దిగజార్ల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండబత్తుల వెంకన్న కోప జిల్లా అధ్యక్షులు బుధరపు. శ్రీనివాస్ పాత్రికేయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండబత్తుల రవికుమార్ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు బాల్య శ్రీనివాస్ కూరపాటి శ్రీనివాస్ కస్తూరి వెంకన్న కొండబత్తిని రమేష్ రమేష్

## కలెక్టర్ దివాకర టి.ఎస్.ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు అందజేసిన ఎమ్మెల్యే

వైరా నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చలు



**ఖమ్మం, సెప్టెంబర్ - 01: లోకల్ గైడ్:** సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను కోరారు. ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ ను దివాకర టి.ఎస్ ను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అభివృద్ధి పనులు, రైతుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి.



**లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం. :** అర్హులైన ప్రతి ఒక్కరు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి అన్నారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడెం మండలంలో మంగళవారం పర్యటించారు. ఇంద్రనగర్ గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వీబిజి రామ్ పథకం, వనమహోత్సవం, తదితర పథకాల పై ఎంపిడిఓ,అధికారులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ వీబిజి రామ్ పథకం నందు పండ్ల తోటల పెంపకం, పశువుల పాక నిర్మాణంలు, ఉపాధి హామీ ద్వారా అమలు అవుతున్న వివిధ రకాల పనులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు కోరారు. భూగర్భ జలాలు అడుగంటుతున్న సందర్బంగా ప్రతి ఒక్కరు వర్షం నీరు వడిసి పట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాడుపడిన బోర్ రీఛార్జి చేసి వాటిని వినియోగంలోకి తెచ్చు కోవాలని తెలిపారు. వీబిజి రామ్ పథకంలో అమలు అవుతున్న ప్రతి పథకాన్ని చార్ట్ రూపంలో ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు తెలుసేలా పెట్టాలని అధికారులను అదనపు కలెక్టర్ కిరణ్మయి కోరటం జరిగింది.గ్రామ సభ అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. ఆశ వర్కర్ లు చేస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్య భద్రత పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగిశ్వర్, ఎంపిడిఓ సుమలత, ఎంపీ హెచ్ ఓహనుమంత్ రెడ్డి, టెక్నీకల్ అధికారి వినోద్,సర్పంచ్ మహబ్ బీ, అక్రమ్, డిప్యుటీ సర్పంచ్ శేఖర్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం బెల్లంపల్లి పట్టణంలోని15వ వార్డులో మంగళవారం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణంలోని15వ వార్డులో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తు బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు చీరలు అందజేశారు. మహిళల సంక్షేమం,అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు పలు కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవసాని ఆనంద్,డి రమేష్,కంకటి శ్రీనివాస్,ఖదీర్,ఖలీల్,హరీష్, బొల్లి వంశీ,మహిళలు,స్థానికులు పాల్గొన్నారు.

## జున్నేటి నరసింహారావు పేరున అల్పాహారం పంపిణీ




**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** జున్నేటి నర్సింగరావు పుట్టినరోజు సందర్భంగా తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సుమారు 250మందికి అల్పాహారం అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్,కజ్జం రమేష్,గెల్లీ జయరాం యాదవ్,గంట శ్రీనివాస్, భోగ శ్రీనివాస్,రత్నం రాజన్న,లింగాల రాజేశం,నాగుల లింగయ్య,భీముని కనకయ్యగౌడ్,కందుల సత్తయ్య,ఏనుగు నరేష్,పాంచాలపు శ్రీనివాస్,కారంపుడి శ్రీనివాస రాజు,ముత్తె వెంకట్ రాజం,నరసింహులు,మహమ్మద్ సర్వర్,గోమాత సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# బిఆర్ఎస్ పోరుబాట విజయవంతం చేయాలి...

**మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.**



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అలవికాని 6గ్యారెంటీలు,420హామీలను 100రోజులలోనే అమలుచేస్తామని నమ్మించి మోసపూరితంగా గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం1000రోజులు గడిచినప్పటికీ నేటివరకు వాటిని పూర్తిస్థాయిలో అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 2నుండి 8వరకు నియోజకవర్గంలో చేయాల్సిన నిరసన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.ఈ నిరసన కార్యక్రమాల్లో భాగంగా 2న బుధవారం ఉదయం10గంటలకు బెల్లంపల్లి నియోజకవర్గకేంద్రంలో ధర్నా,బాకీ కార్డులు పంచడం,420అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన కార్యక్రమానికి నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ఇల్లు కోల్పోయిన భీమయ్య

## కుటుంబానికి సహాయం అందించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.



**లోకల్ గైడ్ జడ్చర్ల సెప్టెంబర్1. :** జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన భీమయ్య కుటుంబానికి పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్. సి. లక్ష్మారెడ్డి. అలాగే వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే కాలు విరిగి ఇంట్లో ఉన్న దోనూరు ఆంజనేయులు పరామర్శించి పదివేల రూపాయలు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ మహేశ్వరి మహిపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మేకల శ్రీశైలం యాదవ్, గ్రామ అధ్యక్షులు పుల్లారెడ్డి, మండల నాయకులు చుక్క మల్లయ్య, ఆనంద్ గౌడ్, విష్ణు, శ్రీను, గుడ్ల శ్రీశైలం, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని అరెస్టు అప్రాజస్వామికం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ను ఆయన స్వగృహంలో హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి గాంధీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం అమానుషం అని మంచిర్యాల జిల్లా బిజెపి సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావు అన్నారు.రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలను ఓర్వలేక అనిచివేతలో భాగంగానే కాంగ్రెస్ బిజెపి కార్యాలయంపై దాడులు,నాయకుల అరెస్టులు,నిర్బంధాలు చేస్తుందని,ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికీ భవిష్యత్తులో తెలంగాణ ప్రజలకు అండగ నిలబడే పార్టీ,భవిష్యత్తులో అధికారంలోకి రాబోయే పార్టీ బిజెపి అని అన్నారు.బిజెపి నాయకులు అక్రమ అరెస్టులకు భయపడరని,ప్రజల కోసం పోరాడుతున్న పార్టీనీ నిర్బంధిస్తే భవిష్యత్తులో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఇచ్చిన అధికారంతో ప్రజల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిన కాంగ్రెస్ సర్కార్,వ్యక్తిగత స్వార్థాలకు పోయి తెలంగాణ సొమ్మును లూటీ చేస్తుందని,ప్రజల సమస్యలన్నీ గాలికి వదిలేసి పక్కా రాజకీయాలతో పబ్బం గడుపుతోందని విమర్శించారు.కాంగ్రెస్ ఢిల్లీలో పార్లమెంట్లో ఒక విధంగా రాష్ట్రంలో ఒక విధంగా ద్వంద ప్రమాణాలు పాటిస్తుందని నీతి,చిత్తశుద్ధి లేని పార్టీ అని అన్నారు.

# అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి...

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** జిల్లాలో జాతీయ రహదారి 63రహదారి నిర్మాణంలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి డిఎఓ రమేష్ తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63విస్తరణలో అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.ధరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలి

**5న ఖమ్మంలో నేషనల్ కాన్ఫరెన్స్**

**విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ ఛైర్మన్ గోపాల్‌రావు**




**ఖమ్మం, సెప్టెంబర్ 1: లోకల్ గైడ్: :** దివ్యాంగులకు ఆరు వేల రూపాయల ఫించన్ ఇవ్వాలని, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ ఛైర్మన్ ఎల్.గోపాల్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న ఖమ్మంలో నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకు స్థానిక సంస్థలలో దివ్యాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో నాలుగు శాతం ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. వికలాంగుల రోస్టర్లు పది లోపు సవరించాలన్నారు. ఎస్ఆర్‌డి జిఓను తక్షణమే ఇవ్వాలన్నారు. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ల కల్పించాలన్నారు. దివ్యాంగుల శాఖ స్వతంత్రత జిఓ అమలు చేస్తూ అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలన్నారు. సహకార సంస్థను బలోపేతం చేస్తూ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంస్థకు ఉన్న ఆస్తులను దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 50 లక్షల విల్లువైన ఆరోగ్య భద్రత బీమా కార్డు ఇవ్వాలన్నారు. దివ్యాంగుల డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని, లేకుంటే విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. 5న జరిగే కాన్ఫరెన్స్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ వైస్ ఛైర్మన్ అందె రాంబాబు, విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు సుజాత సూర్యవంశీ, రాష్ట్ర అధ్యక్షులుకాళ్ల జంగయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవానీ చౌదరి, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జా జీవరత్నం, ఎంఎస్‌పి మాజీ అధ్యక్షులు అంజి మాదిగ, ఎంఆర్ పిస్ జిల్లా ఇన్‌ఛార్జి విజయ్ మాదిగ, విహెచ్‌పిఎస్ నాయుకులు భారతి, పుల్లమ్మ, సీతా రాములు, సాయి, ఎంఆర్‌పిస్ నాయుకులు రాము మాదిగ, భాకీ శ్రీను మాదిగ, గాజుల నర్సింగరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అండ్ హెల్త్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ పర్మినెంట్ చేయాలి

**కార్మికులకు కనీస వేతనాలు**

**నెలకు జీతం 30 వేలు చెల్లించాలి**

**,బి ఆర్. టి. యు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ .కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్**




**వికారాబాద్ లోకల్ గైడ్ :** వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ముందు మంగళవారం బి ఆర్ టి యు ,రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేటి నుండి పదో తారీకు వరకు, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన, హామీలను అమలు చేయాలని కోరుతూ, బి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కార్మికుల, ఉద్యోగుల, హక్కుల పైన ఆందోళన పోరాటం చేస్తుందని ,అందులో భాగంగానే మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల ధర్నాని స్థానిక వికారాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ ముందు, నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ టి యు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, వారందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, ఈఎస్ఐ, పీఎఫ్, పకడ్బందీగా అమలు చేస్తామని, నెలలో మొదటి తారీకు నాడే జీతాలు చెల్లిస్తామని, వీటి అన్నిటిని 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, నేటితో 1000 రోజులు గడుస్తున్న, కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు, కార్మికులకు ఇచ్చిన మాట, నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి అసమర్థ ముఖ్యమంత్రి, అని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకపోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో, మేనిఫెస్టో తయారుచేసిన కాంగ్రెస్ పార్టీ, అందులో ఏ ఒక్క హామీని కూడా నేటి వరకు, అమలు చేయకపోవడం, ప్రజలను మోసం చేయడమే నని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని కార్మికులు, ఉద్యోగులు, ప్రజల, నిరుద్యోగుల, మహిళలు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని గుర్తు చేశారు . రోజురోజుకు బహిరంగ మార్కెట్లో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఇండ్ల కిరాయిలు, పిల్లల స్కూలు ఫీజులు, విపరీతంగా పెరిగాయని, బయట సమాజంలో ఏమి కొనేటట్టు లేదు ఏమి తినేటట్లు లేదు అన్న చందంగా ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ,బి ఆర్ టి యు ,జిల్లాలో ఎప్పుడు ముందుంటుందని కార్మికులకు హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరేష్, కృష్ణ, రాములు ,పోచయ్య, నరేందర్, సురేష్, విజయ్, యాదమ్మ ,లక్ష్మి ,లలిత, అనంత, సురేష్, సురేష్, లలిత మమత మరియు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ క్రీడలకు ఉద్యోగులు పేర్లు నమోదు చేసుకోవాలి..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయడానికి జిల్లా స్థాయిలో వివిధ క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన,క్రీడల అధికారి మంగళవారం ఒక ప్రకటనలోతెలిపారు.అథ్లెటిక్స్,బాస్కెట్‌బాల్,షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, క్యారమ్స్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, లాన్ టెన్నిస్,పవర్ లిఫ్టింగ్,స్విమ్మింగ్,టేబుల్ టెన్నిస్,వాలీబాల్,వెయిట్ లిఫ్టింగ్,రెజ్లింగ్,బెస్ట్ ఫిజిక్,యోగా,ఖో ఖో తదితర 19క్రీడాంశాల్లో ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రమే ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు.ఆసక్తి ఉన్న సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు తాము పాల్గొనదలచిన క్రీడాంశంలో 2026 సెప్టెంబర్ 3లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఎంపిక ప్రక్రియకు సంబంధించిన తదుపరి సమాచారం,తేదీలను నమోదు చేసుకున్న ఉద్యోగులకు తెలియజేయబడుతుందని,మంచిర్యాల జిల్లాలోని అర్హత కలిగిన అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,నిర్ణీత గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి విజ్ఞప్తి చేశారు.

నమోదు కోసం రాజేష్ o919963539234 లో సంప్రదించాలని కోరారు.

# సుల్తానాబాద్ పట్టణంలో మరో రెండు రోడ్ల విస్తరణ నిర్మాణం

**సుల్తానాబాద్ అభివృద్ధికి నిరంతరం కృషి**

**ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ పట్టణంలోని శివాలయం నుండి హనుమాన్ ఆలయం వరకు నిర్మించిన సిసి రోడ్డు పనులను హనుమాన్ టెంపుల్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డును, రజక నగర్ లోని ఇంటర్నల్ రోడ్లను మంగళవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ హనుమాన్ టెంపుల్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డును 40 ఫీట్లగా విస్తరించి బీటీ రోడ్డును నిర్మించినట్టు తెలిపారు. రజక నగర్ లోని ఇంటర్నల్ రోడ్లను ఈ ప్రాంతంలో నివాసం ఉన్న వారి కోరిక మేరకు 14 ఫీట్లు విస్తరించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. మజీద్ నుండి గట్టపల్లి రోడ్డు వరకు నిర్మాణ దశలో ఉన్న రోడ్డు పనులు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో అమృత్ పథకం కింద చేపట్టిన మంచినీటి పథకం పనులు వేగవంతంగా నడుస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్, కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ కదనభేరి!

**సెప్టెంబర్ 2న ఆమనగల్లులో రైతులతో భారీ బహిరంగ ర్యాలీ**

**420 హామీలు.. 6 గ్యారెంటీలు.. 13 డిక్లరేషన్లపై ప్రజల్లోకి బీఆర్ఎస్**



**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 1:** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ కదనభేరికి సిద్ధమైంది. బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు నిర్వహించనున్న "కాంగ్రెస్ మోసాలపై కదనభేరి" కార్యక్రమంలో భాగంగా ఆమనగల్లులో భారీ నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు సన్నద్ధమయ్యాయి. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో ఆమనగల్లు, తలకొండపల్లి, మాడుగుల, కడ్తాల్ మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్ గుప్తా, ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎడమ సత్యం, ఆమనగల్లు సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు, ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్ల అమలులో విఫలమైందని నాయకులు ఆరోపించారు. వెయ్యి రోజుల పాలనలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగులు సహా వివిధ వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఆమనగల్లు కేంద్రంగా రైతులతో భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచుతామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కదనభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొందుర్గ్ మండల యం ఆర్ పి ఎస్ నూతన అధ్యక్షులుగా గూడెం చెన్నయ్య ఎన్నిక..

**సమాజ్యంలోని సామాజిక ఉద్యమాలకు పెట్టింది పేరు మాదిగ దండోరా...**

**మండలములోని దళితుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి....**



**లోకల్ గైడ్ న్యూస్ 01 కొందుర్గ్ :** రంగారెడి జిల్లా కొందుర్గ్ మండల కేంద్రంలోని స్థానిక జి యం.ఆర్ కన్వెన్షన్ హాల్లో మాజీ యం.ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు అనేగాళ్ల ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశ్యమలో రంగారెడ్డి జిలా పరిశీలకుకు రావు గల్లా బాబు మాదిగ. మాజీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నర్సింలు మాదిగ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఈసమావేశ్యమలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.. కొందుర్గ్ మండలంలోని ఆగిర్యాల. గ్రామానికి చెందిన గూడెం చెన్నయ్య ను మండల అధ్యక్షులుగా. ఏకగ్రీవంగాఎన్నుకున్నారు..ఈసందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ తనపై అనంతమైన నమ్మకం తో పెద్ద బాధ్యతను అప్పగించారని మండలంలోని దళితుల శ్రీయస్సు కోసం వారి బాధల సాధక లకు నిరంతరం ఆపదలోఅండగా ఉంటామని మాదిగ.దండోరా. ఉద్యమ.పంథాను ప్రజలలోకి తీసుకెళ్తానని ఆయన తెలిపారు..

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, సెప్టెంబర్ 1 (లోకల్ గైడ్) :** తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోరెడ్డి మహిపాల్ రెడ్డి దంపతులను పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎలగల రాజయ్య, దేవరుప్పల ఐలయ్య, భాస్కర్ నాయక్ ,ఎరుకల వెంకటేష్ గౌడ్, సర్పంచులు సోమల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్, బాబు నాయక్, మాజీ ఎంపీపీ లు బోరెడ్డి రాంరెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెండెం రవి, నాయకులు బోరెడ్డి రాంరెడ్డి, రామగోని వెంకటేష్ గౌడ్, బోరెడ్డి లక్ష్మి నర్సింహారెడ్డి, బానోతు వీరన్న నాయక్ ,శివరాత్రి జహంగీర్, దొమ్మాట బాబు, ఉప సర్పంచులు పల్లె నరేష్ గౌడ్, నాగాయపల్లి శివరాములు,, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జహంగీర్ ,సీనియర్ గ్రామీణ వైద్యుడు ఆకుల దేవయ్య, నాయకులు చాడ కరుణాకర్ రెడ్డి, ఏసబోయిన రాజయ్య ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌కు న్యాయ విముక్తి

**అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన సాయం అందించాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 1:** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించి సింగిల్ బెంచ్ విధించిన స్టేను గౌరవ న్యాయస్థానం ఎత్తివేస్తూ ఇచ్చిన తీర్పుపై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే ఈ రెండు సంక్షేమ పథకాలకు న్యాయపరమైన అవరోధం తొలగడం సంతోషకరమైన విషయమన్నారు.వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అర్హులైన కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఈ పథకాలు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని తెలిపారు. స్టే కారణంగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హత ఉన్న ఏ ఒక్క లబ్ధిదారుడికి కూడా అన్యాయం జరగకుండా, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

RNI NO. APBIL/2013/50710 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
బుధవారం - 02 - ఆగష్టు - 2026

# ఒక కొత్త రక్కసి.. ఇదొక మహా ప్రళయం!





మానవ మేధస్సుకు మరణశాసనం రాయడానికి ఒక కొత్త రక్కసి పుట్టుకొచ్చింది. దాని పేరు 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'... క్లుప్తంగా 'ఏఐ'...కంప్యూటర్లు వచ్చాయి, ఇంటర్నెట్ వచ్చింది, స్మార్ట్‌ఫోన్లు వచ్చాయి... ప్రపంచం మారింది. కానీ ఇప్పుడు వస్తున్న ఏఐ ఆ మార్పు లాంటిది కాదు. ఇది మానవ జాతి ఉనికినే, శ్రమనే, ఉపాధినే నిలువునా మింగేసే ఒక మహా ప్రళయం. టెక్నాలజీ పెరుగుతోంది... కానీ మనుషులు తరిగిపోతున్నారు. లాభాలు కురుస్తున్నాయి... కానీ ఉపాధి మాయమవుతుంది. విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ఒక సందర్భంలో చాలా స్పష్టంగా హెచ్చరించారు: "పూర్తి స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందితే... అది మానవ జాతి అంతానికే నాంది కాగలదు. అది మనుషులను అధిగమించి, తనను తాను రీ-డిజైన్ చేసుకుంటూ వెళ్తుంది. మితమైన జీవ పరిణామం ఉన్న మనుషులు దానితో పోటీ పడలేరని" ఇవాళ హాకింగ్ అన్న మాటలు అక్షరసత్యం అవుతున్నాయి. యంత్రం మనిషికి సాయం చేయాలి... కానీ మనుషులనే నామరూపాలు లేకుండా తుడిచేస్తుంటే, ప్రపంచ దేశాల పాలకులు ఎందుకు గుడ్డివాళ్లుగా మిగిలిపోయారు? కోట్లాది మంది ఉద్యోగాలకు ముప్పు వాటిల్లుతుంటే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటి? అసలు కొనుగోలు శక్తి లేని సమాజంలో ఏఐ కంపెనీలు లాభాలు ఎలా ఆర్జిస్తాయి? ఈ ప్రాథమిక ఆర్థిక సూత్రం కార్పొరేట్ శక్తులకు, పాలకులకు ఎందుకు అర్థం కావడం లేదు? ఏఐతో మానవ వనరులకు పెను ముప్పు వాటిల్లుతుందనేది ఇవాళ ఊహ కాదు... కళ్ల ముందు కనిపిస్తున్న పచ్చి నిజం. మరి ఈ నిజం మన కంటికి కనిపిస్తున్నప్పుడు, ప్రపంచ దేశాలను ఏలుతున్న పాలకుల కళ్లకు ఎందుకు కనిపించడం లేదు? అమెరికా అధ్యక్షుడి నుంచి భారత ప్రధాని వరకు, యూరప్ దేశాల నేతల నుంచి ఆసియా పాలకుల వరకు... అందరూ ఏఐ సదస్సుల్లో పాల్గొంటూ, టెక్నాలజీని పొగుడుతూ కాలం గడుపుతున్నారు తప్ప, దాని వల్ల రాబోయే సామాజిక వినాశనాన్ని ఎందుకు అడ్డుకోవడం లేదు? విఖ్యాత ఫ్రెంచ్ తత్వవేత్త జీన్-జాక్వెస్ రూసో ఒక మాట అన్నారు: "ప్రజలు శాసనాలు చేసే పాలకులను ఎన్నుకుంటారు... కానీ ఆ పాలకులు ప్రజలను కాక, ధనవంతుల ప్రయోజనాలను రక్షించడానికి చట్టాలు చేస్తారు. " ఇవాళ ప్రపంచ పాలకుల పరిస్థితి సరిగ్గా అలాగే ఉంది. ఏఐ వల్ల సమాజంలో నిరుద్యోగం పెరిగి, నేరాలు ఎక్కువై, అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని తెలిసి కూడా పాలకులు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఎందుకంటే, పాలకులకు ఎన్నికల వెనుక, వారి అధికార పీఠాల వెనుక ఈ భారీ టెక్ కార్పొరేట్ కంపెనీల లాబీయింగ్ ఉంది. మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, ఓపెన్ ఏఐ వంటి సంస్థల లాభాల కోసం ప్రపంచ జనాభాలో సగానికి పైగా ఉన్న శ్రమజీవుల జీవితాలను బలిపీఠం ఎక్కిస్తున్నారు. అంతర్జాతీయ నివేదికల ప్రకారం... ప్రపంచవ్యాప్తంగా దాదాపు 60 శాతం ఉద్యోగాలు ఏఐ వల్ల ప్రభావితం కానున్నాయి. అంటే సగానికి పైగా మానవ వనరులు పనికిరాకుండా పోతాయి. ఈ మానవ వనరులను తుడిచిపెట్టడానికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన టెక్ కంపెనీలు ఎంతెంత మొత్తాన్ని పెట్టుబడులుగా తగలేస్తున్నాయో తెలిస్తే మనం విస్తుపోవాల్సిందే. మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, అమెజాన్ వంటి సంస్థలు కేవలం ఏఐ డేటా సెంటర్లు, చిప్‌ల కోసమే ఏడాదికి వందల బిలియన్ డాలర్లను... అంటే భారతీయ కరెన్సీలో లక్షల కోట్ల రూపాయలను నీళ్లప్రాయంగా ఖర్చు చేస్తున్నాయి. ఒక్క మైక్రోసాఫ్ట్ సంస్థే ఓపెన్ ఏఐ భాగస్వామ్యంతో వంద బిలియన్ డాలర్ల వ్యయంతో 'స్టార్‌గేట్' అనే భారీ ఏఐ సూపర్ కంప్యూటర్ ప్రాజెక్ట్‌కు తెరలేపింది. గూగుల్, మెటా సంస్థలు తమ సంప్రదాయ వ్యాపారాలను పక్కనబెట్టి, కేవలం ఏఐ మౌలిక సదుపాయాల కోసమే తమ వార్షిక మూలధన వ్యయాన్ని 40 బిలియన్ డాలర్లకు పైగా పెంచేసాయి. మానవాళి ఆకలిని తీర్చడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి పైసా విదల్చని ఈ కార్పొరేట్ శక్తులు... మనుషుల ఉద్యోగాలను ఊడబీకడానికి మాత్రం అక్షరాలా లక్షల కోట్లను తగలేస్తున్నాయి. మరి ఒక దేశానికి అత్యంత కీలకమైన మానవ వనరులను ఈ విధంగా విచ్ఛిన్నం చేస్తుంటే, సమాజంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయి. ఆకలి కేకలు ఎక్కువైతే తిరుగుబాట్లు వస్తాయి. ఇంతటి భయానక దుష్పరిణామాలు పొంచి ఉన్నా, పాలకులు కేవలం టెక్నాలజీ భ్రమల్లో బతుకుతుండటం ఈ శతాబ్దపు అతిపెద్ద విషాదం. ఏఐ పేరుతో, ఆటోమేషన్ పేరుతో కంపెనీలు సింపుల్‌గా ఒక ప్రెస్ నోట్ వదులుతున్నాయి... "మేము ఖర్చులు తగ్గించుకుంటున్నాం... ఉద్యోగులను తొలగిస్తున్నాం" అని. కానీ, ఆ లే ఆఫ్ లేఖ వెనుక ఉన్న ఒక కుటుంబం ఏమైపోవాలి? ఆ ఉద్యోగి నమ్ముకున్న తల్లిదండ్రులు, చదువుకుంటున్న పిల్లలు, కట్టాల్సిన ఇళ్ల లోన్లు, కార్ లోన్లు, రేపటి పూట అహారం... వీటన్నిటికీ సమాధానం ఎవరు చెబుతారు? ఈ నేపథ్యంలోనే వాంచన నగరమైన వాటికన్ నుండి పోప్ లూథర్ ౧౪ తన చారిత్రాత్మక పత్రం "మాగ్నిఫికా హ్యూమానిటాస్" ద్వారా ప్రపంచాన్ని తీవ్రంగా హెచ్చరించారు. సాంకేతికత వేగాన్ని, సమర్థతను మాత్రమే కొలమానంగా తీసుకోకూడదని, కార్మికుడి గౌరవాన్ని, సమాజంలో పాల్గొనే హక్కును గౌరవించాలని స్పష్టం చేశారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పేరుతో జరుగుతున్న "నూతన బానిసత్వాన్ని" పోప్ తీవ్రంగా ఖండించారు. కేవలం టెక్నాలజీ ప్రవాహం నిరంతరాయంగా సాగడం కోసం దారుణమైన పరిస్థితుల్లో ఖనిజాలను వెలికితీస్తూ, డేటా లేబిలింగ్ చేస్తూ శ్రమిస్తున్న అట్టడుగు వర్గాల శారీరక శ్రమను, వారి గాయాలను ప్రపంచ కార్పొరేట్ శక్తులు విస్మరిస్తున్నాయని నిలదీశారు. ప్రముఖ సామాజిక తత్వవేత్త, రచయిత యువల్ నోవా హరారి తన హెచ్చరికలో ఒక భయంకరమైన పదాన్ని వాడారు. ఏఐ వల్ల భవిష్యత్తులో సమాజంలో "యూస్‌లెస్ క్లాస్" అంటే 'అనవసరమైన శ్రమ జీవుల వర్గం' ఒకటి తయారవుతుందని అన్నారు. అంటే మనుషులకు ఉద్యోగాలే లేకపోవడమే కాదు, అసలు వారు ఆర్థిక వ్యవస్థకు 'అనవసరమైన వారిగా' మారిపోయే ప్రమాదం ఉంది. కానీ ఇవాళ కార్పొరేట్ శక్తులకు సమాజం అంటే మనుషులు కాదు... వారి లాభాల బ్యాలెన్స్ షీట్లు మాత్రమే! సొంత లాభం కోసం పొరుగువాని పొట్ట కొట్టడమే ఏఐ కంపెనీల ఏకైక లక్ష్యంగా మారింది. ఒక్కో ఉద్యోగం పోయినప్పుడు కేవలం ఒక వ్యక్తి మాత్రమే రోడ్డున పడటం లేదు, ఆ వ్యక్తిని నమ్ముకున్న ఒక కుటుంబం నిలువునా కూలిపోతోంది. విద్యావంతులైన యువత, రాత్రి పగలు కష్టపడి చదివి నైపుణ్యాలు సంపాదించుకున్న టెక్ నిపుణులు... ఇవాళ ఏఐ టూల్స్ కారణంగా క్షణాల్లో ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఆ కుటుంబాల ఆక్రందనలు, ఆ తల్లిదండ్రుల కన్నీళ్లు పాలకులకు వినిపించడం లేదా? ఏఐ తీసుకొచ్చిన ఈ కృత్రిమ మేధస్సు వల్ల మనుషుల జీవితాల్లో సహజమైన ఆనందం కరువైపోతోంది. నిరాశ, నిస్పృహలతో యువత ప్రాణాలు తీసుకుంటుంటే, ఈ టెక్నాలజీ ప్రగతి సాధించినట్లు ఎలా అనుకుంటాం? ఇప్పుడు ఒక ప్రాథమిక ఆర్థిక శాస్త్ర ప్రశ్నను మనం పాలకుల ముందు, ఏఐ కంపెనీల ముందు ఉంచాలి. మానవ వనరులే సర్వస్వం అనుకుంటే... ఏఐ కారణంగా ఆ మానవ వనరుల ఉపాధి దెబ్బతిని, వారి ఆదాయాలు పడిపోతే, సమాజంలో కొనుగోలు శక్తి ఏమైపోవాలి? ఆర్థిక శాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ తన 'వెల్త్ ఆఫ్ నేషన్స్'లో స్పష్టంగా చెప్పారు. "ఏ సమాజంలోనైనా మెజారిటీ ప్రజలు పేదరికంలో, బాధల్లో ఉంటే ఆ సమాజం ఎప్పటికీ వర్ధిల్లదు. వినియోగదారుడి డిమాండ్ మాత్రమే మార్కెట్‌ను నడిపిస్తుంది అని" పెట్టుబడిదారీ విధానంలో ఒక పెద్ద లోపం ఉంది... దాన్ని ఈ ఏఐ కంపెనీలు పూర్తిగా మర్చిపోయాయి. మనుషులకు ఉద్యోగాలు లేకపోతే వారికి జీతాలు రావు. జీతాలు రాకపోతే వారి ఆదాయం సున్నా అవుతుంది. ఆదాయం లేనప్పుడు మనుషులు కేవలం తినడానికి తిండి మాత్రమే కొనుక్కుంటారు తప్ప... కార్లు, బైకులు, బట్టలు, ఫోన్లు, విలాసవంతమైన వస్తువులు ఏవీ కొనలేరు. అంటే అన్ని రంగాలు తిరోగమనంలో పడతాయి. రియల్ ఎస్టేట్ కూలిపోతుంది, ఆటోమొబైల్ రంగం దెబ్బతింటుంది, మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ పడిపోతుంది. మరి సమాజంలో వినియోగమే లేనప్పుడు, మార్కెట్ మొత్తం తిరోగమనంలో పడినప్పుడు... ఈ ఏఐ కంపెనీలకి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది? వందల బిలియన్ డాలర్లు తగలేసి వారు తయారు చేసిన సాఫ్ట్‌వేర్లను, టూల్స్‌ను కొనే నాథుడు ఎవరు ఉంటారు? మనుషుల పొట్ట కొట్టి, వారి ఆదాయాన్ని లాగేసుకుని... కార్పొరేట్ సంస్థలు ఎవరికి తమ ఉత్పత్తులను అమ్ముకుంటాయి? రోబోలు రోబోలకి అమ్ముకుంటాయా? సాఫ్ట్‌వేర్లు సాఫ్ట్‌వేర్లతో వ్యాపారం చేస్తాయా? ఎంతటి మూర్ఖత్వం! మానవ వనరుల వినాశనం అంటే అది చివరకు ఏఐ కంపెనీల వినాశనానికే దారితీస్తుందనే కనీస లాజిక్‌ను ఇటు కంపెనీలు, అటు పాలకులు ఎలా మర్చిపోయారు? సరే... అంతా ఏఐ అనుకుందాం. పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతి పనికీ ఏఐ టూల్స్ వాడదాం. కానీ ఉచితంగా ఏదీ రాదు కదా! ప్రతి ఏఐ సాఫ్ట్‌వేర్‌కు, ప్రతి యాప్‌కు సబ్‌స్క్రిప్షన్ ఫీజు కట్టాలి, డబ్బు చెల్లించాలి. మరి సాధారణ ప్రజల దగ్గర వ్యాపారాలు లేనప్పుడు, ఉద్యోగాలు లేనప్పుడు... వినియోగదారులు ఆ ఏఐ కంపెనీలకి డబ్బు ఎలా చెల్లిస్తారు? ప్రముఖ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ ఆర్థిక మాంద్యం సమయంలో ఒక అద్భుతమైన సూత్రాన్ని ప్రతిపాదించారు. ప్రభుత్వాలు ప్రజల చేతుల్లో డబ్బు పెట్టాలి, అప్పుడే మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది, ఆర్థిక వ్యవస్థ బతుకుతుంది. కానీ ఇవాళ ఏఐ చేస్తున్నది దీనికి రివర్స్. ప్రజల చేతుల్లో ఉన్న డబ్బును లాగేసుకుంటోంది. చిన్న చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి రంగాలు ఏఐ చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. ఒక చిన్న డిజైనర్, ఒక చిన్న అకౌంటెంట్, ఒక చిన్న లీగల్ అడ్వైజర్... వీరంతా ఇవాళ ఉపాధి కోల్పోతున్నారు. మరి సమాజంలో చలామణీ అయ్యే డబ్బు మొత్తం నలుగురైదుగురు టెక్ బిలియనీర్ల అకౌంట్లలోకి వెళ్ళిపోతే... మార్కెట్లో లిక్విడిటీ ఏమైపోవాలి? వ్యాపారాలు లేని సమాజంలో వినియోగదారుడు ఏఐ సేవలను వాడుకోవడానికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తాడు? ఇది కేవలం ఆర్థిక సంక్షోభం కాదు... సమాజాన్ని ఆత్మహత్యల వైపు నడిపించే ఒక దుర్మార్గపు వ్యూహం. ఇప్పటికే ఏఐ పేరుతో ప్రపంచవ్యాప్తంగా వేలాది మందిని, భారతదేశంలో కూడా లక్షలాది మంది టెక్ నిపుణులను కంపెనీలు లే ఆఫ్స్ పేరుతో నిక్కృష్టంగా రోడ్డున పడేశారు. ఏ తప్పు చేయని టెక్ నిపుణులు ఇవాళ నిరాశలో మునిగిపోయారు. మరి ఈ విద్యావంతులు, బుద్ధిజీవులు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువత... ఉద్యోగాలు లేక, వేరే వ్యాపకాలకు దిగితే సమాజానికి ఎంత పెద్ద నష్టం జరుగుతుందో పాలకులు ఎందుకు గ్రహించడం లేదు? మహాత్మా గాంధీ ఒక అద్భుతమైన మాట చెప్పారు. "పని లేని మేధస్సు... సాతాను కర్మాగారం. నైతికత లేని విజ్ఞానం సమాజానికి తీవ్రమైన హాని చేస్తుందని" ఒక మేధావికి, ఒక సాంకేతిక నిపుణుడికి సరైన పని కల్పించకపోతే... ఆ మేధస్సు వినాశనానికి దారితీసే అవకాశం ఉంది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, సమాజంలో అశాంతి పెరగడానికి ఈ నిరుద్యోగమే కారణం కాదా? చదువుకున్న యువత సమాజంపై కక్ష పెంచుకునేలా పాలకులు ఎందుకు ప్రవర్తిస్తున్నారు? వారు వేరే అసాంఘిక వ్యాపకాలకు దిగితే, సమాజంలో శాంతిభద్రతలు క్షీణిస్తే... ఆ నష్టాన్ని ప్రభుత్వాలు భరించగలవా? లే ఆఫ్స్ అనేవి కేవలం కంపెనీల అంతర్గత విషయం కాదు... అవి సమాజ పునాదులను కదిలించే సామాజిక విపత్తులు. దీనిని పాలకులు గుర్తించకపోవడం వారి మేధో దివాలాకోరుతనానికి నిదర్శనం. ఇక అన్నిటికంటే భయంకరమైన అంశం... భవిష్యత్తు తరాల పరిస్థితి ఏంటి? ప్రతి చిన్న విషయానికి, హోంవర్క్ దగ్గర నుంచి రీసెర్చ్ వరకు అన్నిటికీ ఏఐ టూల్స్ వాడేస్తుంటే... భవిష్యత్తు తరాలు పూర్తిగా తమ సొంత ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను కోల్పోయి, టెక్నాలజీకి బానిసలయ్యే ప్రమాదం ఉంది కదా! ఆ విషయం ఈ పాలకులకు ఎందుకు పట్టడం లేదు? సిలికాన్ వ్యాలీ సృష్టించిన ఈ సాంకేతిక ఏకరూపత వెనుక బైబిల్ లోని "టవర్ ఆఫ్ బాబెల్" నాటి అహంకారం దాగి ఉందని పోప్ లూథర్ హెచ్చరించారు. మానవాళి ఒకే సాంకేతిక భాషతో దైవత్వాన్ని సవాలు చేయాలని చూస్తే అది తీవ్రమైన విచ్ఛిన్నానికే దారితీస్తుంది. పైగా, బాల్య దశలో సాంకేతిక పరిజ్ఞానానికి మితిమీరి గురికావడం వల్ల నిద్రలేమి, ఏకాగ్రత లోపించడం, మానసిక బంధాలు తెగిపోవడం వంటి భయంకరమైన మానసిక రుగ్మతలు ఉత్పన్నమవుతున్నాయని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒకచోట హెచ్చరించారు. సాంకేతికత మన మానవ సంబంధాలను, మానవ మేధస్సును దాటి వెళ్ళిపోయిన రోజు... ప్రపంచం కేవలం మూర్ఖుల తరంతో నిండిపోతుందని. ఇవాళ ఐన్‌స్టీన్ అన్న ఆ మూర్ఖుల తరం కళ్లముందే తయారవుతోంది. మనుషులు ఆలోచించడం మానేస్తున్నారు. మెదడుకు పని పెట్టడం లేదు. కంపెనీలు కేవలం ప్రస్తుత లాభాలను చూసుకుని మురిసిపోతున్నాయి... కానీ రేపు పొద్దున, భవిష్యత్ తరాల నుంచి సరికొత్త మానవ మేధస్సు, సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలు రాకపోతే... టెక్నాలజీ అక్కడితో ఆగిపోదా? ఏఐ అనేది మనిషి సృష్టించిన డేటా ఆధారంగానే పనిచేస్తుంది. మరి మనుషులే కొత్తగా ఆలోచించడం మానేస్తే... ఏఐకి కొత్త డేటా ఎక్కడి నుంచి వస్తుంది? టెక్నాలజీ అక్కడితో స్తంభించిపోదా? మానవ మేధస్సు లేని రోజున ఏ సాంకేతికత అయినా ఒక జడపదార్థం మాత్రమే అవుతుంది. అసలు సమాజ శ్రేయస్సును కాంక్షించని ఈ ఏఐ కార్పొరేట్ కంపెనీల కూటమికి ప్రభుత్వాలు ఎందుకు అంతగా ప్రాధాన్యత ఇస్తున్నాయి? దేశంలో పేదరికం ఉంది, తాగునీటి కొరత ఉంది, వైద్య సదుపాయాలు లేవు... వీటన్నిటినీ వదిలేసి, ఏఐ రీసెర్చ్ సెంటర్ల కోసం, గ్లోబల్ టెక్ సదస్సుల కోసం వందల కోట్ల ప్రజా ధనాన్ని ప్రభుత్వాలు ఎందుకు తగలేస్తున్నాయి? ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ ఒక అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. "అభివృద్ధి అంటే కేవలం సాంకేతికత లేదా మార్కెట్ విస్తరణ కాదు... మానవ సామర్థ్యాలను, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడమే అసలైన అభివృద్ధి అని" కానీ ఇవాళ ప్రభుత్వాలు అమర్త్యసేన్ మాటలను తుంగలో తొక్కాయి. సామాన్య ప్రజల శ్రేయస్సును కాదని, కేవలం కొద్దిమంది టెక్ దిగ్గజాల ప్రయోజనాల కోసమే పాలసీలు మారుస్తున్నాయి. నైపుణ్యం ఉన్న టెక్ నిపుణుల అభిప్రాయాలను, వారి ఆందోళనలను కనీసం పట్టించుకోవడం లేదు.

ప్రభుత్వాల ఈ కార్పొరేట్ అనుకూల విధానాలు మారకపోతే... చరిత్ర పాలకులను క్షమించదు. టెక్నాలజీ అనేది మనిషి జీవితాన్ని సుఖమయం చేయడానికి రావాలి కానీ... మనిషి జీవితాన్నే శూన్యం చేయడానికి కాదు. పోప్ లూథర్ తన సందేశం ముగింపులో అన్నట్లు, మనుషులు ఎంత బలహీనులైనా, పరిమితులు ఉన్నవారైనా... మనిషి స్థానాన్ని, వారి సామర్థ్యాన్ని, ముఖ్యంగా ప్రేమానురాగాలను ఏ యంత్రమూ భర్తీ చేయలేదు, భర్తీ చేయకూడదు. నైపుణ్యం ఉన్న మానవ వనరులే ఏ దేశానికైనా అసలైన బలం. ఆ బలాన్ని బలహీనతగా మార్చే ఏ సాంకేతికత అయినా సమాజానికి ప్రమాదకరమే. ఇప్పటికైనా ప్రపంచ పాలకులు, మన దేశ పాలకులు కళ్ళు తెరవాలి. ఏఐ పేరుతో జరుగుతున్న ఈ మానవ వనరుల వినాశనాన్ని, కార్పొరేట్ అత్యాశను అడ్డుకోవడానికి కఠినమైన నియంత్రణ చట్టాలు తీసుకురావాలి. లేకపోతే... రేపు పొద్దున రోబోలు రాజ్యమేలుతుంటాయి, మనుషులు ఆకలితో అలమటిస్తుంటారు. ఆ రోజున పాలకులారా... చరిత్ర మిమ్మల్ని క్షమించదు!

ఇప్పటికే ఏఐ పేరుతో ప్రపంచవ్యాప్తంగా వేలాది మందిని, భారతదేశంలో కూడా లక్షలాది మంది టెక్ నిపుణులను కంపెనీలు లే ఆఫ్స్ పేరుతో నిక్కృష్టంగా రోడ్డున పడేశారు. ఏ తప్పు చేయని టెక్ నిపుణులు ఇవాళ నిరాశలో మునిగిపోయారు. మరి ఈ విద్యావంతులు, బుద్ధిజీవులు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువత... ఉద్యోగాలు లేక, వేరే వ్యాపకాలకు దిగితే సమాజానికి ఎంత పెద్ద నష్టం జరుగుతుందో పాలకులు ఎందుకు గ్రహించడం లేదు? మహాత్మా గాంధీ ఒక అద్భుతమైన మాట చెప్పారు. "పని లేని మేధస్సు... సాతాను కర్మాగారం. నైతికత లేని విజ్ఞానం సమాజానికి తీవ్రమైన హాని చేస్తుందని" ఒక మేధావికి, ఒక సాంకేతిక నిపుణుడికి సరైన పని కల్పించకపోతే... ఆ మేధస్సు వినాశనానికి దారితీసే అవకాశం ఉంది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, సమాజంలో అశాంతి పెరగడానికి ఈ నిరుద్యోగమే కారణం కాదా? చదువుకున్న యువత సమాజంపై కక్ష పెంచుకునేలా పాలకులు ఎందుకు ప్రవర్తిస్తున్నారు? వారు వేరే అసాంఘిక వ్యాపకాలకు దిగితే, సమాజంలో శాంతిభద్రతలు క్షీణిస్తే... ఆ నష్టాన్ని ప్రభుత్వాలు భరించగలవా? లే ఆఫ్స్ అనేవి కేవలం కంపెనీల అంతర్గత విషయం కాదు... అవి సమాజ పునాదులను కదిలించే సామాజిక విపత్తులు. దీనిని పాలకులు గుర్తించకపోవడం వారి మేధో దివాలాకోరుతనానికి నిదర్శనం. ఇక అన్నిటికంటే భయంకరమైన అంశం... భవిష్యత్తు తరాల పరిస్థితి ఏంటి? ప్రతి చిన్న విషయానికి, హోంవర్క్ దగ్గర నుంచి రీసెర్చ్ వరకు అన్నిటికీ ఏఐ టూల్స్ వాడేస్తుంటే... భవిష్యత్తు తరాలు పూర్తిగా తమ సొంత ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను కోల్పోయి, టెక్నాలజీకి బానిసలయ్యే ప్రమాదం ఉంది కదా! ఆ విషయం ఈ పాలకులకు ఎందుకు పట్టడం లేదు? సిలికాన్ వ్యాలీ సృష్టించిన ఈ సాంకేతిక ఏకరూపత వెనుక బైబిల్ లోని "టవర్ ఆఫ్ బాబెల్" నాటి అహంకారం దాగి ఉందని పోప్ లూథర్ హెచ్చరించారు. మానవాళి ఒకే సాంకేతిక భాషతో దైవత్వాన్ని సవాలు చేయాలని చూస్తే అది తీవ్రమైన విచ్ఛిన్నానికే దారితీస్తుంది. పైగా, బాల్య దశలో సాంకేతిక పరిజ్ఞానానికి మితిమీరి గురికావడం వల్ల నిద్రలేమి, ఏకాగ్రత లోపించడం, మానసిక బంధాలు తెగిపోవడం వంటి భయంకరమైన మానసిక రుగ్మతలు ఉత్పన్నమవుతున్నాయని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒకచోట హెచ్చరించారు. సాంకేతికత మన మానవ సంబంధాలను, మానవ మేధస్సును దాటి వెళ్ళిపోయిన రోజు... ప్రపంచం కేవలం మూర్ఖుల తరంతో నిండిపోతుందని. ఇవాళ ఐన్‌స్టీన్ అన్న ఆ మూర్ఖుల తరం కళ్లముందే తయారవుతోంది. మనుషులు ఆలోచించడం మానేస్తున్నారు. మెదడుకు పని పెట్టడం లేదు. కంపెనీలు కేవలం ప్రస్తుత లాభాలను చూసుకుని మురిసిపోతున్నాయి. కానీ రేపు పొద్దున, భవిష్యత్ తరాల నుంచి సరికొత్త మానవ మేధస్సు, సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలు రాకపోతే... టెక్నాలజీ అక్కడితో ఆగిపోదా? ఏఐ అనేది మనిషి సృష్టించిన డేటా ఆధారంగానే పనిచేస్తుంది. మరి మనుషులే కొత్తగా ఆలోచించడం మానేస్తే... ఏఐకి కొత్త డేటా ఎక్కడి నుంచి వస్తుంది? టెక్నాలజీ అక్కడితో స్తంభించిపోదా? మానవ మేధస్సు లేని రోజున ఏ సాంకేతికత అయినా ఒక జడపదార్థం మాత్రమే అవుతుంది. అసలు సమాజ శ్రేయస్సును కాంక్షించని ఈ ఏఐ కార్పొరేట్ కంపెనీల కూటమికి ప్రభుత్వాలు ఎందుకు అంతగా ప్రాధాన్యత ఇస్తున్నాయి? దేశంలో పేదరికం ఉంది, తాగునీటి కొరత ఉంది, వైద్య సదుపాయాలు లేవు... వీటన్నిటినీ వదిలేసి, ఏఐ రీసెర్చ్ సెంటర్ల కోసం, గ్లోబల్ టెక్ సదస్సుల కోసం వందల కోట్ల ప్రజా ధనాన్ని ప్రభుత్వాలు ఎందుకు తగలేస్తున్నాయి? ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ ఒక అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. "అభివృద్ధి అంటే కేవలం సాంకేతికత లేదా మార్కెట్ విస్తరణ కాదు... మానవ సామర్థ్యాలను, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడమే అసలైన అభివృద్ధి అని" కానీ ఇవాళ ప్రభుత్వాలు అమర్త్యసేన్ మాటలను తుంగలో తొక్కాయి. సామాన్య ప్రజల శ్రేయస్సును కాదని, కేవలం కొద్దిమంది టెక్ దిగ్గజాల ప్రయోజనాల కోసమే పాలసీలు మారుస్తున్నాయి. నైపుణ్యం ఉన్న టెక్ నిపుణుల అభిప్రాయాలను, వారి ఆందోళనలను కనీసం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాల ఈ కార్పొరేట్ అనుకూల విధానాలు మారకపోతే... చరిత్ర పాలకులను క్షమించదు.

# సెమీకండక్టర్ దిగ్గజంగా భారత్!

- పదేళ్లలోరూ.14.25 లక్షల కోట్ల విలువే లక్ష్యం
- రూ.17.5 లక్షల కోట్ల పెట్టుబడులు కావాలి
- మూడో వంతు ప్రభుత్వమే సమకూర్చాలి
- నీతి ఆయోగ్ నివేదిక సూచన



న్యూఢిల్లీ: సెమీకండక్టర్ రంగంలో భారత్ కేవలం భాగస్వామ్యానికే పరిమితం కాకుండా దిగ్గజంగా ఎదగాలని, 2035 నాటికి 120--150 బిలియన్ డాలర్ల (రూ.14.25 లక్షల కోట్లు సుమారు) విలువైన సెమీకండక్టర్ వ్యాల్యూచైన్ నిర్మించుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని నీతి ఆయోగ్ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకు అవసరమైన పెట్టుబడుల్లో మూడింట ఒక వంతును ప్రభుత్వమే సమకూర్చడం ద్వారా యాంకర్ పాత్రను పోషించాలంటూ, తద్వారా ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని కల్పించొచ్చని పేర్కొంది. 'భారత్ దేశ సెమీకండక్టర్ పరిశ్రమ భవిష్యత్' పేరుతో ఒక నివేదికను నీతి ఆయోగ్ రూపొందించింది. అంతర్జాతీయంగా పోటీనివ్వగలిగిన సెమీకండక్టర్ వ్యవస్థను దేశీయంగా నిర్మించుకునేందుకు 135--180 బిలియన్ డాలర్ల (రూ.17.10 లక్షల కోట్లు) పెట్టుబడులు వచ్చే దశాబ్ద కాలంలో అవసరమవుతాయని తెలిపింది. ముఖ్యంగా డిజైన్, ఫ్యాబ్రికేషన్, అత్యాధునిక ప్యాకేజింగ్, మేటీరియల్స్, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఈ మేరకు పెట్టుబడులు కావాల్సి ఉంటుందని పేర్కొంది.


## దిగుమతులను తగ్గించుకోవాలి..

ప్రస్తుతం భారత్‌లో సెమీకండక్టర్ల డిమాండ్ వేగంగా పెరుగుతుండగా, ఇందులో 90 నుంచి 95 శాతం వరకు దిగుమతుల ద్వారానే తీర్చుకుంటున్నట్టు నీతి ఆయోగ్ నివేదిక తెలిపింది. దీనివల్ల భారీగా విదేశీ మారకద్రవ్యం తరలిపోవడమే కాకుండా, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో అడ్డంకులు ఏర్పడినప్పుడు దేశ రక్షణ, డిజిటల్ రంగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని హెచ్చరించింది. 2035 నాటికి దేశీయ సెమీకండక్టర్ మార్కెట్ 200 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న అంచనా వ్యక్తం చేస్తూ.. ఈ డిమాండ్‌ను దేశీయంగానే తీర్చుకునే విధంగా పరిశ్రమను నిర్మించుకోవాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. దేశీయంగా డిమాండ్ స్థాయిలో ఉత్పాదకత లేకపోవడాన్ని గొప్ప అవకాశంగా మలుచుకోవాలని సూచించింది.

## టెక్నాలజీలో స్వావలంబనతోనే వికసిత్ భారత్

బ్లాక్‌బాక్స్ సాంకేతికతల దిగుమతులపై ఆధారపడడం వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పెద్ద అవరోధమని నీతి ఆయోగ్ వైస్‌చ ఐర్మన్ అశోక లాహిరి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించేందుకు సాంకేతిక సౌర్వభౌమత్వం పునాది కావాలన్నారు. అది మౌలిక వసతుల నుంచే ఆరంభం కావాలన్నారు. సరికొత్త పరిశోధనలు, సొంత డిజైన్ల సృష్టి, దీర్ఘకాలిక పెట్టుబడులను ఆకర్షించే స్థిరమైన విధానాలు, అధునాతన ప్యాకేజింగ్ మరియు కాంపౌండ్ సెమీకండక్టర్ల ఉత్పత్తి, నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధి అవసరమని ఈ నివేదిక సూచించింది. భారతదేశం కేవలం చిప్స్ వినియోగించే దేశంగా కాకుండా, ప్రపంచ సెమీకండక్టర్ సరఫరా వ్యవస్థలో ఒక తప్పనిసరి భాగస్వామిగా మారాలనే తమ సంకల్పాన్ని ఈ నివేదిక చాటిచెబుతున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నివేదిక విడుదల సందర్భంగా పేర్కొన్నారు. సెమీ కండక్టర్లకు సంబంధించి పూర్తి స్థాయి ఎకోసిస్టమ్‌ను (డిజైన్, నైపుణ్య వనరులు, మెటీరియల్స్, ఎక్విప్‌మెంట్, ఫ్యాబ్, ప్యాకేజింగ్) నిర్మించడంపై తాము దృష్టి పెట్టినట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# స్మార్ట్ గార్డెన్.. మట్టిలేకుండానే మినీ తోట!








మొక్కలకు నీళ్లు పోయడం నుంచి, పక్షులకు ఆహారం పెట్టడం వరకు... ఇప్పుడు ప్రకృతి పరిరక్షణ కూడా హైటెక్ అయిపోయింది! ఇంట్లోనే ఉంటూ తక్కువ కష్టంతో ఎక్కువ గ్రీనరీని ఎంజాయ్ చేయాలనుకునేవారి కోసం వచ్చేసిన సూపర్ నేచర్ గ్యాడ్జెట్సే ఇవీ! రోబోటిక్ తోటమాలిఈ వేసవి ఎండల్లో మీరు మాత్రం హాయిగా రూమ్‌లోనో కూర్చుంటే, ఎవరైనా పైపు పట్టుకుని తోటలో నిలబడితే బాగుండు! అని అనుకుంటున్నారా! అందుకే మీ మొక్కలకు నీళ్లు పోసే బాధ్యతను మోయడానికి వచ్చేసింది ఈ సోలార్ స్మార్ట్ వైఫై స్ప్రింక్లర్ టైమర్! ఇది మీ గార్డెన్‌కు ఒక చిన్న డిజిటల్ తోటమాలి లాంటిది. దీనికి జీతం అక్కర్లేదు, కరెంట్ బిల్లుల తలనొప్పి లేదు, ఇందులోని సోలార్ ప్యానెల్‌తో ఎండలోనే ఆటోమేటిక్‌గా రీచార్జ్ అవుతుంది. పైగా మొబైల్ యాప్‌తో కనెక్ట్ చేసి ఎక్కడి నుంచైనా నీళ్లు ఎప్పుడు పట్టాలో కంట్రోల్ చేయొచ్చు. లేదంటే వాయిస్ కంట్రోల్‌తో సోఫాలో కూర్చునే 'అలెక్సా.. మొక్కలకు నీళ్లు పోయ్!' అని చెప్పేస్తే సరిపోతుంది. 'రెయిన్ డిలే' ఫీచర్‌తో 'వర్షం పడుతోంది కదా.. ఎందుకు మళ్లీ నీళ్లు!' అన్నట్టుగా ఆగిపోతుంది. ఐపీ65 వాటర్‌ప్రూఫ్ బాడీ, బలమైన బ్రాస్ ఇన్లెట్‌తో ఎండా వానలకు తట్టుకునే ఈ రోబోటిక్ తోటమాలి ధర రూ. 10,180 మాత్రమే!

## పక్షుల కోసం స్మార్ట్ హోటల్!

ఉదయం కిటికీ దగ్గరకు వచ్చే పిచ్చుకలు, చిన్న చిన్న పక్షులను దగ్గరగా చూడాలని అనిపిస్తుందా? అయితే మీ ఇంటికే చిన్న బర్డ్ థియేటర్‌లా మారిపోయే ఈ సోలార్ ఏఐ బర్డ్ ఫీడర్ మీ కోసం! ఇది కేవలం గింజలు పెట్టే పాత్ర మాత్రమే కాదు, పక్షుల ప్రపంచాన్ని మీ కళ్ల ముందుకు తీసుకొచ్చే స్మార్ట్ గాడ్జెట్. దీనిలో ఉన్న కెమెరా పక్షులు వచ్చి గింజలు తింటున్న ప్రతి క్యూట్ మూమెంట్‌ను క్యాప్చర్ చేస్తుంది. పైగా ఇందులో ఉన్న ఏఐ టెక్నాలజీ ఏ పక్షి వచ్చిందో కూడా గుర్తించగలదు. సోలార్ పవర్‌తో పనిచేయడం వల్ల బ్యాటరీల తలనొప్పి ఉండదు. వర్షం, ఎండలకు తట్టుకునే వెదర్‌ప్రూఫ్ మెటల్ బాడీతో తయారైన ఈ స్మార్ట్ ఫీడర్ ధర రూ. 7,000 మాత్రమే!

## మట్టిలేకుండానే మినీ తోట!

ఇంట్లోనే తాజా పుదీనా, తులసి లేదా చిన్న చిన్న కూరగాయలు పెంచుకోవాలని ఉందా? కానీ మట్టి, కుండీలు, రోజూ నీళ్లు పోసే టెన్షన్ వద్దనుకుంటున్నారా? అయితే ఈ హైడ్రోపోనిక్ గ్రోయింగ్ సిస్టమ్ మీ కోసం! ఇది మీ ఇంట్లోనే ఒక చిన్న స్మార్ట్ ఫార్మ్‌లా పనిచేస్తుంది. ఇందులో మొత్తం 12 ప్లాంటింగ్ స్టేషన్స్ ఉంటాయి. మట్టికి బదులుగా నీరు, పోషకాలు, ఎల్ఈడీ కాంతితో మొక్కలు వేగంగా పెరిగేలా చేస్తుంది. ఇందులో ఉన్న స్మార్ట్ ఎల్ఈడీ లైట్లు సూర్యరశ్మిలా పనిచేసి మొక్కలకు అవసరమైన కాంతిని ఇస్తాయి. 4.2 లీటర్ల పెద్ద వాటర్ ట్యాంక్, ఆటోమేటిక్ వాటర్ సర్క్యులేషన్ సిస్టమ్‌తో మొక్కలకు కావాల్సిన నీరు, ఆక్సిజన్ నిరంతరం అందుతాయి. లైట్ స్టాండ్ ఎత్తును కూడా మొక్కల పెరుగుదలకు తగ్గట్టు మార్చుకోవచ్చు. ధర రూ. 14,000 మాత్రమే!

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


# రూటు మార్చిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా....




తమన్నా భాటియా. ముందు చిన్న హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మిల్కీ బ్యూటీ చాలా తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోలందరి సరసన జత కట్టి స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. అయితే గత కొన్నాళ్లుగా తమన్నా బాలీవుడ్ లో బాగా బిజీ అయిపోయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ బిగ్ బడ్జెట్ సినిమాల్లో ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ అలరిస్తున్నారు తమన్నా. బాలీవుడ్ బయోపిక్ లో తమన్నా గత కొన్నాళ్లుగా తమన్నాను ఎక్కువగా ఐటెం సాంగ్స్ లోనే ఆడియన్స్ చూస్తూ వచ్చారు. అలాంటి తమన్నా ఇప్పుడు తన రూట్ ను మార్చి ఓ బాలీవుడ్ బయోపిక్ లో కీలక పాత్ర చేస్తున్నారు. లెజండరీ డైరెక్టర్ వి. శాంతారామ్ జీవిత చరిత్ర ఆధారంగా బాలీవుడ్ లో ఓ సినిమా తెరకెక్కుతుండగా అందులో శాంతారామ్ రెండో భార్య, ఒకప్పటి నటి అయిన జయశ్రీ గద్కర్ పాత్రలో తమన్నా కనిపించనున్నారు. వింటేజ్ వైబ్ ను తీసుకొచ్చిన మిల్కీ బ్యూటీ రీసెంట్ గా మేకర్స్ ఆ సినిమా నుంచి తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేయగా, అందులో తమన్నా వింటేజ్ సెటప్ లో చీర కట్టులో ఎంతో అందంగా మెరిశారు. ఇంకా చెప్పాలంటే తమన్నా ఆ పోస్టర్ లో ఒక వింటేజ్ నటి యొక్క వైబ్ ను తీసుకొచ్చారు. కెరీర్లో ఇప్పటివరకు ఎక్కువగా గ్లామరస్ రోల్స్ చేసిన తమన్నా రీసెంట్ గా ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ వచ్చి, ఇప్పుడు సడెన్ గా ఓ బయోపిక్ లో కీలక పాత్ర కు ఎంపికవడం విశేషమనే చెప్పాలి. మరి రెగ్యులర్ గా తమన్నాను గ్లామరస్ లుక్స్ లో చూడటం అలవాటు చేసుకున్న ఆడియన్స్ ను తమన్నా ఈ సినిమాతో ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. అయితే నటిగా తమన్నా ఇప్పటివరకు ఎప్పుడూ ఫెయిలైంది లేదు. తన వద్దకు వచ్చిన పాత్రకు 100% న్యాయం చేసే తమన్నా మరి ఈ బయోపిక్ తో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. అభిజీత్ శిరీష్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

# దేశీ నైట్స్.. లుక్స్ తో చంపేస్తున్న బాలయ్య బ్యూటీ!



సమయం దొరికితే చాలు వెకేషన్స్ అంటూ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్స్ అటు డే టైం లోనే కాకుండా ఇటు నైట్ టైమ్స్ లో కూడా నగర అందాలను చూస్తూ.. ఆస్వాదిస్తూ గ్లామర్ తో అభిమానులను కూడా అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే బాల్కనీలో పౌర్ణమి వెన్నెలలో చల్లని గాలులకు మరింత హీట్ పుట్టించేలా అందంగా ముస్తాబయి అందరి మనసులు దోచుకుంటోంది ప్రముఖ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. మెరూన్ రెడ్ కలర్ చీర కట్టి అందాలు ఆరబోస్తూ.. బాల్కనీలో నగర అందాలను ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పైగా ఈ ఫోటోలకు దేశీ లుక్స్ అంటూ జోడించిన క్యాప్షన్ విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ మధ్యకాలంలో ఎక్కువగా గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రగ్యా జైస్వాల్ మరొకసారి మేడ మీద నుంచి అందాలు ఆరబోయడంతో అభిమానులు ఈమె అందానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రగ్యా జైస్వాల్ అందం చూసి అభిమానులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను పంచుకుంటున్నారు. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రగ్యా జైస్వాల్ మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్ లో చదివింది. అలాగే సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజుల్లోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయవంతమైన మోడల్గా ఎదిగింది. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి గానూ 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం కూడా లభించింది. 2008లో సెమినా మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ టైటిల్స్ ను సొంతం చేసుకుంది . అంతేకాదు డాబర్ వాటిక , మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, రిలయన్స్ డిజిటల్ ఎక్స్పిబి వంటి ఎన్నో పాపులర్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా కూడా చేసింది. అలా పాపులారిటీ సొంతం చేసుకున్న ప్రగ్యా జైస్వాల్ తొలిసారి 2014లో తెలుగు, తమిళ్ ద్విభాష చిత్రమైన డేగాలో అవకాశం అందుకుంది. ఆ తర్వాత టిట్టు ఎంబీఏ అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈమె 2015లో తెలుగులో వచ్చిన మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి పేరు కూడా సొంతం చేసుకుంది. నిజానికి క్రిష్ గతంలో తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలో పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చింది. కానీ ఆ పాత్ర ఆమెకు లభించలేదు. అందుకే క్రిష్ తన తదుపరి చిత్రంలో ఈమెకు అవకాశం కల్పించారు. ఇక అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఇప్పుడు మళ్లీ స్టార్ హోదాను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు.

## అంతర్జాతీయ వేదికపై రెండవసారి..

పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక.


## ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక..

పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న “ క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026”లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ “ఇండియా స్వీట్ హార్ట్” గా అభివర్ణించింది.

## పుష్ప మూవీ తోనే సాధ్యం..

ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వాహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా భారతీయ నటీమణులు ఇలా గ్లోబల్ స్టార్లుగా ఎదుగుతున్నారు అనడానికి రష్మిక మరో ఉదాహరణగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆస్కార్ వేదికపై ప్రియాంక చోప్రా రెండవసారి కనిపించి సంచలనం సృష్టించింది.

# సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. జీక్యూ పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు “ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది” అంటూ కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే... తాజాగా ఆమె ‘బంగారం’ అనే సినిమాలో నటిస్తోంది. ఇది ఆమె కామ్‌బ్యాక్ మూవీగా ట్రీట్ అవుతోంది. అంతేకాదు, ఓ ఇంటర్నేషనల్ వెబ్ సిరీస్ అయిన ‘రక్త బ్రహ్మాండ’లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడిన సామ్ కొంతకాలం విరామం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టింది. తన ఫిట్‌నెస్ ప్రయాణంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, వైద్య చికిత్సలను పక్కాగా అనుసరిస్తూ, ఇప్పుడు మళ్లీ షూటింగ్‌కి సిద్ధమవుతోంది. “ఆరోగ్యం కోల్పోయినప్పుడే మన అసలు బలాన్ని గుర్తించగలం” అంటూ గతంలో చెప్పిన సామ్ ఇప్పుడు మళ్లీ తన పని పట్ల కమిట్‌మెంట్ చూపిస్తూ, అన్ని ఫ్రంట్‌లలో ముందుకు వెళ్తోంది. ఈ తాజా లుక్‌ద్వారా ఆమె ఇప్పటికీ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్టు మరోసారి ప్రూవ్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలు ఇప్పటికే లక్షల్లో లైక్స్ సంపాదించాయి. కామెంట్లలో అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్, గ్రేస్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# నభా నటేష్ అందాల తుఫాన్.. ఈసారి హాట్‌నెస్ పీక్‌లో!



తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన అందాల భామ నభా నటేష్, తాజాగా సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. బ్లాక్ కలర్ శారీలో తన హాట్ అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. కొన్ని రోజుల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన ఈ ‘ఇస్మార్ట్’ పిల్లా, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే కాకుండా.. గ్లామర్ డోస్ పెంచి అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అసలు ఆ ఫోటోల విశేషాలేంటో చూద్దాం.

## బ్లాక్ శారీలో నభా మెరుపులు.. వైరల్ అవుతున్న ఫోటోలు:

నభా నటేష్ అంటేనే ఒక ఎనర్జీ. సినిమాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ శారీలో అదిరిపోయే ఫోటోషూట్ చేసింది. తన నడుము ఒంపులు, ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఆమె ఇచ్చిన బోల్డ్ స్టిల్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. “బ్లాక్ బ్యూటీ అంటే నీవే నభా” అంటూ కామెంట్స్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

## నన్ను దోచుకుందువటే నుండి ఇస్మార్ట్ శంకర్ వరకు:

కన్నడ సోయగం అయిన నభా, 2018లో ‘నన్ను దోచుకుందువటే’ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ‘ఇస్మార్ట్ శంకర్’ ఆమె దశను మార్చేసింది. ఆ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, మాస్ లుక్‌లో నభా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇక ఆ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఈ బ్యూటీ, వరుసగా క్రేజీ ఆఫర్లను దక్కించుకుని తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.

## ప్రమాదం నుంచి కోలుకుని.. అదిరిపోయే రీ-ఎంట్రీ:

కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలోనే నభాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దీనివల్ల ఆమె కొంతకాలం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత మళ్ళీ ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇటీవల ప్రియదర్శి సరసన ‘డార్లింగ్’ చిత్రంతో పలకరించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. అయినప్పటికీ నభా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు భారీ ప్రాజెక్టులు ఉండటం విశేషం.

## స్వయంభు, నాగబంధంతో మళ్ళీ ఫామ్‌లోకి:



ప్రస్తుతం నభా నటేష్ ‘స్వయంభు’, ‘నాగబంధం’ మరియు ‘ట్రైసన్ నాయుడు’ వంటి విభిన్నమైన చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలు ఆమె కెరీర్‌కు చాలా కీలకం కానున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్ డ్రామాగా వస్తున్న స్వయంభుపై భారీ అంచనాలు ఉన్నాయి.ఇక ఈ సినిమాల్లో కనీసం రెండు హిట్టయినా నభా రేంజ్ మళ్ళీ టాప్ ప్లేస్‌కు వెళ్లడం ఖాయం. అటు గ్లామర్ పరంగా, ఇటు నటన పరంగా తనను తాను నిరూపించుకోవడానికి నభా గట్టిగానే ప్రయత్నిస్తోంది.

## ముగింపు: ఇస్మార్ట్ పిల్లా ఈజ్ బ్యాక్:



యాక్సిడెంట్ వంటి కష్టాలను దాటుకుని మళ్ళీ వెండితెరపై మెరవడానికి నభా చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తన గ్లామర్‌తో కుర్రాళ్ల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడానికి సిద్ధమవుతోంది. మరి రాబోయే సినిమాలతో ఈ అందాల భామ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి. ఏది ఏమైనా, తన హాట్ ఫోటోలతో నభా మరోసారి సోషల్ మీడియా క్వీన్ అని నిరూపించుకుంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\